

# సూర్య ఉత్తరాంధ్ర

నేటి దినపత్రిక

www.suryaa.com

19వ వసంతంలోకి ...

విశాఖపట్నం, శ్రీకాకుళం విజయనగరం

మంగళవారం 09-12-2025 పేజీలు : 18


## శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారికి వేదపారాయణం



3వ పేజీలో



# కదం తొక్కిన కార్మికులు

- హక్కుల సాధన కోసం పోరాటం
- న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని నిరసనలు
- స్పందించకపోతే ఉద్యమాలు ఉధృతం అవుతాయని హెచ్చరికలు
- ఆదానీ గంగవరం పోర్ట్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు
- కదం తొక్కిన కార్మికులు
- ఇటు ఉధృతమైన స్టీల్ ప్లాంట్ నిర్వాసితుల పోరాటం



2 లో

## వీజే పాలెంలో మళ్లీ అక్రమ మైనింగ్

- అనుమతులు లేకుండా తవ్వకాలు
- 84లో కొండలు తవ్వేస్తున్న కేటుగాళ్లు



అనకాపల్లి, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్: మండలంలోని వేట జంగాలపాలెం గ్రామ రెవెన్యూ పరిధిలోని 84 సర్వే నంబర్ లోగల కొండ ప్రాంతంలో అనుమతులు లేకుండా అనకాపల్లి మైన్స్ అధికారుల చొరవతో అక్రమ మైనింగ్ యధేచ్చగా చేస్తున్నారు.పట్టపగలు తవ్వేస్తున్నా ఫిర్యాదులు లేవంటూ వ్రాతపూర్వక ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని అనకాపల్లి మైన్స్ అధికారులు చెప్పడం ఇక్కడ విశేషం. అసలు లీజులే లేని క్వారీల్లో తవ్వేస్తున్న కనీసం అధికారులు పట్టించుకోకపోవడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటో అనకాపల్లి మైన్స్ అధికారులకే ఎరుక.

(తరువాయి 2వ పేజీలో)

# కనులపండువగా మరియమ్మ ఉత్సవం

2వ పేజీలో

● భారీగా పోటెత్తిన భక్త జన సందోహం
● కోలాహలంగా కొండ గుడి పండుగ ● లక్షలాదిగా తరలివచ్చిన ప్రజలు ●ఎటువంటి సమస్యలు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసిన ఉత్సవ కమిటీ ● కొనసాగిన ట్రాఫిక్ ఆంక్షలు ● అమలోద్భవి పండుగ కు ప్రత్యేక బస్సు సర్వీసులు ● దూర ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్త జన సందోహం ● ముందస్తు సీపీ,డిసిపి ప్రణాళికల తో బందోబస్తు విజయవంతం



## ఆరుగురు సైబర్ నేరగాళ్ల కు అరదండలు..

6వ పేజీలో

# కదం తొక్కిన కార్మికులు..!

(ప్రత్యేక ప్రతినిధి : మేజర్ న్యూస్)

తమ న్యాయమైన హక్కుల సాధన కోసం అటు గంగవరం పోర్ట్ కార్మికులు ఇటు స్టీల్ ప్లాంట్ నిర్వాసితులు తమ ఉద్యమాన్ని ఉధృతం చేశారు.తక్షణమే తమ డిమాండ్లు నెరవేర్చాలంటూ ఆందోళన చేపట్టారు.నిరసన ప్రదర్శనలు నిర్వహించారు.యాజమాన్యాలు ఏకపక్షంగా వ్యవహరిస్తూ కార్మికులను మోసం చేసే విధంగా నిర్ణయాలు తీసుకుంటూ తమ కుటుంబాల రోడ్డును పడే విధంగా చేస్తున్న తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.తమ డిమాండ్లు నెరవేర్చకపోతే తమ ఉద్యమాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు.స్థానిక రాజకీయ నాయకులు అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా యజమాన్యాలకు వంత పాడుతూ కార్మికుల పొట్ట కొడుతున్నారని ఆరోపించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకుండా యాజమాన్యాలతో కలిసిపోయి మోసానికి తెగబడ్డాయంటూ విమర్శించారు.ఇదేనా యాజమాన్యాలు అటు ప్రభుత్వాలు ఇచ్చే గౌరవం అంటూ నిలదీశారు.పోలీసులను అడ్డుపెట్టుకొని తమ పోరాటాలను ఆపాలనుకోవడం పొరపాటున హెచ్చరించారు.తమ న్యాయమైన హక్కుల సాధన కోసం ఎంతవరకైనా వెళ్తామని,దేనికైనా తెగిస్తామని,ఈ విషయంలో వెనుకడుగు వేసేది లేదని,తాడోపేడో తెలుసుకుంటామని స్పష్టం చేశారు.

### అదానీ గంగవరం పోర్టు గేటు ముట్టడి ..

అదానీ గంగవరం పోర్టు యాజమాన్యం వైఖరి పై కార్మిక సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశారు.నిర్లక్ష్యంగా తమ పట్ల వ్యవహరిస్తూ ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటూ తమకు అన్యాయం చేస్తుందంటూ ఆందోళన వెలబుచ్చారు.అదానీ గంగవరం పోర్టు యాజమాన్యం వైఖరికి నిరసనగా సోమవారం పోర్టు ముట్టడికి గంగవరం పోర్టుకార్మికులు పిలుపు ఇచ్చారు.నిర్వాసితుల ఉద్యోగులకు వన్ టైం సెటిల్మెంట్ రూ. 27 లక్షలతో ఒప్పందం జరిగిందని, 60 రోజుల్లో చెల్లిస్తామని మేనేజ్మెంట్తో ఒప్పందం కుదిరించుకున్నదని కార్మికుల తెలిపారు. ఉద్యోగులకు రూ.24 లక్షలు 80 వేల రూపాయలు చెల్లించి,సుమారు రెండు లక్షల 30 వేల వరకు కార్మికులకు చెల్లించకుండా ఇన్కమ్ టాక్స్ పేరుతో కాలయాపన చేయటం పై ఆగ్రహం వ్యక్తం చేశారు.తక్షణమే తమకు రావలసిన రెండు లక్షల 30 వేల బ్యాలెన్స్ డబ్బులని విడుదల చేయాలని, కార్మికుల పైన కమిటీ పైన ఉన్న పోలీస్ కేసుల్ని తక్షణమే ఎత్తివేయించాలని డిమాండ్ చేశారు.కార్మికులకు రావలసిన పిఎఫ్ డబ్బులని విడుదల చేయించాలని, కార్మికులకు ఎక్స్పైస్ లెటర్లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ డిమాండ్ లతో కార్మికులు అదానీ గంగవరం పోర్టు గేటు ముట్టడి చేశారు.ఇప్పటికే గంగవరం పోర్టు కాలుష్యం తో సతమతం అవుతుంటే ఇప్పుడు కార్మికులను ఇలా వేధించటం వల్ల పట్ల కార్మి సంఘాలు ఆగ్రహం చేస్తున్నాయి.

### స్టీల్ ప్లాంట్ మెయిన్ గేట్ వద్ద కార్మికులు, ఆర్ కార్డ్ నిర్వాసితుల భారీ ధర్నా..

విశాఖ స్టీల్ ప్లాంట్ యాజమాన్యం అటు కార్మికులకు అలాగే ఆర్ కార్డు ఉన్న నిర్వాసితులకు అన్యాయం చేస్తుందని కార్మిక సంఘాలు ఆరోపించాయి.నష్టాల పేరు చెప్పి ఇప్పటికే చాలామంది కార్మికులపై వేటు వేయడం జరిగిందని,స్టీల్ ప్లాంట్ ను ప్రైవేట్ చెప్పడానికి కేంద్ర ప్రభుత్వ సిద్ధమైనదని అరపించడం జరిగింది.స్టీల్ ప్లాంట్ నిర్ణయం వల్ల అటు కార్మికులకు, ఆర్ కార్డు నిర్వహితులకు అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.విశాఖ ఉక్కు నిర్వాసితుల ఐక్య సంఘం, విశాఖ కాంటాక్ట్ లేబర్ యూనియన్ ల ఆధ్వర్యంలో సోమవారం స్టీల్ ప్లాంట్ మెయిన్ గేట్ వద్ద కార్మికులు, ఆర్ కార్డ్ నిర్వాసితులు భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ ఒక్కొక్క ఆర్ కార్డు కుటుంబానికి స్టీల్ ప్లాంట్లో మిగిలిన భూమిని ఒక్కొక్క ఎకరం చొప్పున నిర్వాసితులకు వన్టైమ్ సెటిల్మెంట్ చేయాలని డిమాండ్ చేశారు.వన్ టైమ్ సెటిల్మెంట్ చేసేవరకు జీవన భృతి చట్టాన్ని అనుసరిస్తూ నెలకు రూ. 25,000ల చొప్పున ప్రతీ ఆర్ కార్డు కుటుంబానికి చెల్లించాలని నినదించారు.తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ ఆర్ కార్డు నిర్వాసితుల కుటుంబ సభ్యులతో కొవ్వొత్తులతో ధర్నా చేపట్టారు.తమ డిమాండ్లను నెరవేర్చకపోతే తమ ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.కేంద్ర ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ కు తాము ఇచ్చిన భూములను ప్రైవేటు వాళ్లకు అప్పగించేందుకు సిద్ధమవుతుందని ఆరోపించారు.దీనిని తాము వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు.

## వీజే పాలెంలో మళ్లీ అక్రమ మైనింగ్

- అనుమతులు లేకుండా తవ్వకాలు
- 84లో కొండలు తవ్వేస్తున్న కేటుగాళ్లు



**అనకాపల్లి, డిసెంబర్ 8, మేజర్న్యూస్:** మండలంలోని వేట జంగాలపాలెం గ్రామ రెవెన్యూ పరిధిలోని 84 సర్వే నంబర్ లోగల కొండ ప్రాంతంలో అనుమతులు లేకుండా అనకాపల్లి మైన్స్ అధికారుల చొరవతో అక్రమ మైనింగ్ యధేచ్ఛగా చేస్తున్నారు. పట్టపగలు తవ్వేస్తున్నా ఫిర్యాదులు లేవంటూ వ్రాతపూర్వక ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని అనకాపల్లి మైన్స్ అధికారులు చెప్పడం ఇక్కడ విశేషం. అసలు లీజులే లేని క్వారీల్లో తవ్వేస్తున్న కనీసం అధికారులు పట్టించుకోకపోవడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటో అనకాపల్లి మైన్స్ అధికారులకే ఎరుక. ఆ మధ్య ఇదే సర్వే నంబరులో అనధికార పేలుళ్లకు సంబంధించి క్వారీ మందులు నిల్వ చేసి సరఫరా చేస్తున్నారంటూ ఒక ఇంటి మీద పోలీసులు సైతం దాడులు చేసి పట్టుకుని, కేసు కట్టి ఇకమీదట ఎవ్వరూ సరఫరా చేయవద్దంటూ ఆదేశాలు కూడా జారీచేశారు. మరి ఇష్టానుసారం క్వారీలో తవ్వకానికి పేలుడు పదార్థాల సరఫరా ఇప్పుడు ఎవరు చేస్తున్నట్లు? ఒకపక్క అనకాపల్లి మైన్స్ అధికారులు, మరోపక్క విజిలెన్స్ అధికారులు దాడులు చేస్తున్నా అంత ధైర్యంగా కొండలను పిండి చేసి తరలిస్తున్న ఆగంతకులపై చర్యలు ఎందుకు తీసుకోలేదు? అక్రమ క్వారీలు చాలా అరికట్టేస్తున్నామంటున్న రీజనల్ విజిలెన్స్ అధికారి కన్ను ఈ క్వారీపై ఎందుకు పడలేదు. అనకాపల్లి జిల్లా మైన్స్ ను గుప్పిట్లో పెట్టుకుని కొండలు తరలించేస్తున్న రాజకీయ చానిక్యుడు ప్రమేయం ఇక్కడ కూడా ఉందా? ఆగిపోయిన వేటజంగాలపాలెం అక్రమ మైనింగ్ మళ్లీ మొదలైనా అరికట్టడం అనకాపల్లి మైన్స్ అధికారులు దాడులు చేసి కేసులు నమోదు చేయరా? ఏఎంఆర్ కాంట్రాక్టర్ ఉదాసీనతతో జిల్లాలో అక్రమ మైనింగ్ ఆజ్యం పోసుకుందా? జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# కన్నుల పండుగగా మారియమ్మ ఉత్సవం..

(విశాఖపట్నం : మేజర్ న్యూస్)



విశాఖ పాత నగరంలో మేరీమాత కొండ గుడి పండుగకు లక్షలాదిగా ప్రజలు తరలివచ్చారు.సోమవారం తెల్లవారుజామున నుంచే దూర ప్రాంతాల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చారు.భక్తుల రద్దీ దృష్ట్యా పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు కూడా అమలు చేశారు. ఆర్టీసీ ప్రత్యేక బస్సు సర్వీసులు కూడా నడిపింది. ఆదివారం అర్ధరాత్రి నుంచే ప్రజలు రావడం మొదలైంది.కొండ గుడి తో పాటు సమీప రహదారులన్నీ జనాలతో కిక్కిరిసిపోయాయి.పిల్లలనుంచి వృద్ధుల వరకు ఇలా అందరూ కుటుంబాలతో సహా దూర ప్రాంతాల నుంచి వచ్చి ఈ పండగలో పాల్గొన్నారు.కులమతాలకు అతీతంగా భక్తిభావం వెల్లివిరిసే అపురూప వేడుకకు కొండ గుడి పూర్తిగా ముస్తాబయింది.సుమారు 175 ఏళ్ల ఘన చరిత్ర కలిగిన విశాఖపురి మేరీమాత ( అమలోద్భవి ) వార్షిక మహోత్సవం వైభవంగా జరిగింది.ఉత్తరాంధ్ర జిల్లాల నుంచే కాకుండా గోదావరి,కృష్ణా జిల్లాల నుంచి వేలాదిగా తరలివచ్చే భక్తుల కోసం ఉత్సవ కమిటీ భారీ ఏర్పాట్లు చేసింది. సర్వమత సమ్మేళనం గా నిలిచే ఈ పండగలో భాగంగా పూర్తిస్థాయిలో ఉత్సవ కమిటీ ఏర్పాట్లు చేసింది.విశాఖ మేరీ మాత పండగ అంటే విశాఖపట్నంలోని రోస్హిల్స్పై (కొండగుడి) ఉన్న అమలోద్భవి పుణ్యక్షేత్రంలో ప్రతి సంవత్సరం డిసెంబర్ 8న జరుపుకునే ప్రసిద్ధ ఉత్సవం, ఇది కులమతాలకతీతంగా వేలాది మంది భక్తులను ఆకర్షిస్తూ మత సామరస్యాన్ని చాటుతుంది. ఈ పండుగకు చాలా చరిత్ర ఉంది, ఒకప్పుడు ఆంగ్లేయ దొర విడిదిగా ఉన్న చోటు ఇప్పుడు భక్తుల పుణ్యక్షేత్రంగా మారింది. ఏళ్ల చరిత్ర కలిగిన రోస్హిల్స్పై అమలోద్భవి మాత దర్శనానికి సుదూర ప్రాంతాల నుంచి విశ్వాసకులు కట్టారు. కులమతలాలకు అతీతంగా క్రైస్తవులు, హిందువులు, ముస్లింలు, ఇతర వర్గాలు మేరీమాత దర్శనం చేసుకుని ఆశీర్వాదం పొందారు. రాష్ట్ర, రాష్ట్రేతర ప్రాంతాల నుంచి వచ్చిన కొందరు తలనీలాలు, మొక్కుబడులు సమర్పించుకున్నారు.దాదాపు తొమ్మిది రోజుల పాటు సాగే ఈ ఉత్సవాల్లో చివరి రోజైన 8న మాతను దర్శించుకునేందుకు వేల సంఖ్యలో జనం పోటెత్తారు. గత నెల 29వ తేదీన ప్రారంభమైన ఈ ఉత్సవాలు ఈ నెల 8వ తేదీ సోమవారం వరకు జపమాల, వ్యపూజ, స్వస్థత ప్రార్థనలతో కొనసాగాయి. పండుగ సందర్భంగా మేరీ మాత గుహనువిద్యుత్ దీపాల అలంకరణ చేశారు.ఉన్న భక్తులు ఇక్కడ తలనీలాలు సమర్పించుకొని, అమ్మ ముందు మోకరిల్లారు. కేవలం ఉత్తరాంధ్ర జిల్లాల నుంచే గాక ఉభయగోదావరి, కృష్ణా జిల్లాల ముంచి కూడా భక్తులు వచ్చి తమ మొక్కులు తీర్చుకున్నారు.1850లో జిల్లా కోర్టులో జడ్జిగా పనిచేసిన ఆంగ్లేయుడు రాస్ ఉద్యోగ విరమణ అనంతరం విశాఖలో నివసిం చేందుకు ఈ కొండను ఎంచుకున్నారు. ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి కొండపై ఒక చక్కని బంగ్లాను నిర్మించుకున్నారు. భవంతి ఎదుట ఉన్న మర్రి చెట్టు కింద అల్పాహారం కోసం బల్లను ఏర్పాటు చేసుకుని, పనివాళ్ల ను నియమించుకున్నారు. అయితే అనతికాలం లోనే ఆరోగ్యం క్షీణించడంతో ఆయన ఇంగ్లాండ్ కు తిరిగి పయనమయ్యారు. వెళ్తూ తన భవంతిని కెప్టెన్ మాప్పెన్ కు విక్రయించారు. మాప్సెన్ తరువాత ఈ భవంతి పలువురి చేతులు మారింది. చివరకు 1887లో బిషప్ జాన్ మేరీ టిస్సో కొండపై కొంత భాగాన్ని కొనుగోలు చేసి పాడుబడుతున్న భవనాన్ని బాగుచేయించి రంగులు వేయించారు.ఆ సమయంలో వచ్చిన పెను తుపానులను తట్టుకుని కొండగుడి సురక్షితంగా నిలవడంతో ప్రజలకు దీనిపై విశ్వాసం ఏర్పడింది. 1876లో ఇక్కడ ఒక చిన్న ప్రార్థనామందిరం ఏర్పాటయింది. 20వ శతాబ్దం ప్రారంభమయ్యే సరికి కొండగుడి గొప్ప పుణ్యక్షేత్రంగా వెలుగొందడం మొదలైంది. ఆ తర్వాత బూర్జుమాత గుహ, యోసేపు ప్రార్థనామందిరం వంటివి నిర్మించారు. 1904లో పాత నిర్మాణాన్ని తొలగించి 60 అడుగుల పొడవు 40 అడుగుల వెడల్పు 32 అడుగుల ఎత్తులో నూతన ఆలయ నిర్మాణం చేవట్టారు. రెండో ప్రపంచ యుద్ధం ముగిసిన సందర్భంగా కొండగుడికి ప్రత్యేక ప్రదక్షిణ నిర్వహించారు. 1978 నాటికి వాహనాలు కొండ మీదకు వెళ్లడానికి మట్టిదారిని వేశారు. 2004లో ఆలయ శతవార్షిక వేడుకలు నిర్వహించారు. ఇదిలా ఉండగా మేరీ మాత ఉత్సవాల సందర్భంగా శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉత్సవ కమిటీ పటిష్ట ఏర్పాట్లు చేసింది. భక్తులు సమర్పించే బంగారు, వెండి ఆభరణాలను ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాల్లో ప్రదర్శనకు ఉంచారు. పండగ రోజుల్లో భక్తులు వీటిని



సందర్శించేందుకు అనుమతి ఉంటుంది. జిల్లాలోని వివిధ చర్చల నుంచి వచ్చిన యువకులు వాలంటీర్లుగా భక్తులకు సేవలందించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి స్థానిక సెయింట్ అలోసియస్ పాఠశాలలో వసతి సౌకర్యం కల్పించారు.

### ముందస్తు సీపీ,డిసిపి ప్రణాళికల తో బందోబస్తు విజయవంతం..

మేరీ మాత పండగ అత్యంత వైభవంగా నిర్వహించారు.ఇతర జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి లక్షలాదిగా భక్తులు ఈ పండగకు తరలివచ్చారు.ఆదివారం అర్ధరాత్రి నుంచే భక్తుల రాక ప్రారంభమైంది.గత ఏడాది కంటే ఈ ఏడాది భక్తుల సంఖ్య అధికంగా వచ్చినట్లు నిఘా వర్గాల నివేదిక లో తేలాయి.దీనితో మారియమ్మ చూసేందుకు భక్తులు భారీగా వచ్చారు.ఈ దృష్ట్యా విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ముందస్తు చర్యలు తీసుకున్నారు.సుమారు 600 మంది పోలీసు సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు.భారీగా భక్తజనం వస్తున్న సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్న అవకాశం ఉన్న దృష్ట్యా వెంటనే స్పందించే విధంగా పోలీసులు సన్నద్ధంగా ఉన్నారు. ఇప్పటికే సంబంధిత పోలీసు అధికారులకు సిపి తగు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. విశాఖ వన్ టౌన్ ఏరియా నుంచి జన సందడి పకోలాహలంగా మారింది.విశాఖ నగరంలో ప్రతి ఏడాది నిర్వహించే మేరీ మాత పండగ దృష్ట్యా పోలీసులు పటిష్ట భద్రత ఏర్పాట్లతో పాటు పలు ట్రాఫిక్ నిబంధనలు కూడా అమలు చేశారు.దీనితో ముందస్తు ప్రణాళిక వ్యూహం అధికారుల సహాయం తో విజయవంతం చేశారు.

# 21న ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించండి

## - కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్

**విశాఖ సిటీ, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** ఈ నెల 21న జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో 5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని జిల్లా కలెక్టర్ కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ కోరారు. విశాఖపట్నం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం పల్స్ పోలియో పై కలెక్టర్ సమీక్ష జరిపారు. పల్స్ పోలియో ప్రతీ చిన్నారికి వేయాలని అధికారులను ఆదేశించారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ 100 శాతం పోలియో చుక్కలు వేయించాలని భావితరాన్ని పోలియో బారిన పడకుండా చూడాలన్నారు. జిల్లాలో 2,09,652 మంది ఐదు సంవత్సరాలలోపు పిల్లలు ఉన్నారని, వారిలో అర్బన్ లో 1,93,090 మంది గ్రామీణ ప్రాంతాల్లో 16,562 మంది ఉన్నారని లెక్కలు వివరించారు. వారికి పోలియో చుక్కలు వేయడం కోసం 1062 పల్స్ పోలియో బూత్ లను ఏర్పాటు చేశామన్నారు. 50 ట్రాన్సిట్ బూత్ లను, 85 మొబైల్ బూత్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మిగిలి పోయిన వారందరికీ 22, 23వ తేదీలలో ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేస్తారని, దీనికోసం 2004 టీం లు ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో 85 హైరిస్క్ ప్రాంతాలలో 6,497 మంది చిన్నారులు ఉన్నారని అలాంటి వారిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పోలియో చుక్కలు వేయాలన్నారు. సంబంధిత జిల్లా అధికారులు ఎంపీడీవోలు, సిడిపివోలు అంగన్వాడీలు స్వయం సంఘాలు, సిబ్బంది పల్స్ పోలియో విజయవంతం చేయడానికి కృషి చేయాలని కలెక్టర్ కోరారు. పల్స్




పోలియోపై సినిమా థియేటర్లలో స్లైడ్స్, బస్ స్టేషన్, రైల్వే స్టేషన్ లో సీసీటీవీ ల ద్వారా ప్రచారం చేయాలని జీవీఎంసీ అధికారులను, విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని ఎపిడిసిఎల్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఇంచార్జ్ డి ఆర్ ఓ సత్తిబాబు, జీవీఎంసీ అడిషనల్ కమిషనర్ వర్మ, డిసిహెచ్ఎస్ డా. శంకర ప్రసాద్,ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డా.అప్పారావు ,పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జివిఎంసి పీజీఆర్ఎస్ కు 86 వినతులు

## - అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి

**విశాఖపట్నం, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జీవీఎంసీ లో అన్ని విభాగాలకు కలిపి 86 వినతులు వచ్చాయని జివిఎంసి అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి పేర్కొన్నారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని పాత సమావేశ మందిరం లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జీవీఎంసీ విభాగాధిపతులతో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న"ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 86 అర్జీలు / ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 1వ జోన్ కు 01, 2వ జోన్ కు 08, 3వ జోన్ కు 21, 4వ జోన్ కు 06, 5వ జోన్ కు 11, 6వ జోనుకు 22, 8వ జోన్ కు 06, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 11 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్.. అకౌంట్సు విభాగమునకు 13, రెవెన్యూ విభాగమునకు 12, ప్రజారోగ్య విభాగమునకు 04, పట్టణ ప్రణాళిక విభాగమునకు 33, ఇంజినీరింగు విభాగమునకు 18, మొక్కల



విభాగమునకు 03, యుసిడి విభాగమునకు 03 కలిపి మొత్తంగా 86 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఈ సమావేశంలో జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు పి.వి.వి సత్యనారాయణ రాజు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ ఎన్ వి నరేష్ కుమార్, చీఫ్ సిటీ ప్లానర్ ఎ. ప్రభాకర రావు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి.వాసుదేవరెడ్డి, డిసిఆర్ ఎస్ శ్రీనివాసరావు, కార్యదర్శి బి.వి. రమణ,డిడిహెచ్ ఎం. దామోదరరావు, పర్యవేక్షక ఇంజనీర్లు, డిసిపిలు, ఎసిపిలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారికి వేదపారాయణం



**విశాఖ సిటీ, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** మార్గశిరమాసోత్సవములు సందర్భంగా శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారికి సోమవారం శ్రీ చక్రనవర్నార్చన, లక్ష్మీహోమం, వేదపారాయణ, సప్తశతీ పారాయణ. మహావిద్యాపారాయణ, పూర్ణాహుతి వేదమంత్రోచ్ఛరణ మధ్య నిర్వహించారు. శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం నందు మార్గశిరమాసోత్సవము సేవలు మార్గశిర పంచామృతాభిషేకం లక్ష్మీవారం రూ.10,000/-, మార్గశిర లక్ష్మీవారం మినహా మిగతా రోజులలో పంచామృతాభిషేకం రూ. 3,000/-, మార్గశిర లక్ష్మీవారం మినహా మిగతా రోజులలో క్షీరాభిషేకం రూ. 1,116/- మరియు మార్గశిర విశిష్ట దర్శనము టిక్కెటు రూ.500/- ముందుగా ఆన్ లైన్ వెబ్ సైట్ తీసుకోవాలని యాజమాన్యం తెలియజేసింది.

**సాంస్కృతిక కార్యక్రమం:-** సాంస్కృతిక కార్యక్రమములలో భాగంగా సోమవారం సాయంత్రం 7.00 గంటల నుండి 8.00 గంటల వరకు బి. నూక రాజు వారిచే భజన మరియు కె. రామ కళ్యాణి వారిచే కూచిపూడి నృత్యం జరిగింది. **హుండీల లెక్కింపు:-** శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో 40 రోజుల హుండీలలో వచ్చిన నగదు, బంగారం, వెండి మొదలగు కానుకలు సోమవారం లెక్కించారు.హుండీల లెక్కింపు కార్యక్రమంలో ఉపకమీషనరు, కార్యనిర్వాహణాధికారిణి కె. శోభారాణి, టి. అన్నపూర్ణ, జిల్లా దేవదాయశాఖ అధికారి, ఎం. శ్రీదర్, ఉత్సవ కమిటీ సభ్యులు ఆలయ సహాయ కార్యనిర్వాహణాధికార్లు ఎన్. ఆనంద్ కుమార్, కె. రాజేంద్ర కుమార్, ఎస్.కనక రాజు, కె. పద్మజ, డి. రాజు దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

# వినియోగదారుల హక్కులపై సదస్సు




**విశాఖఎడ్యుకేషన్, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** గాయత్రి విద్యా పరిషత్ డిగ్రీ, పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం వినియోగదారులకు హక్కులపై సదస్సు జరిగింది. ముఖ్యఅతిథిగా విశాఖ యూత్ కస్టమర్ డిసిప్లెయిన్ అసోసియేషన్ చైర్మన్ మంత్రి సత్యనారాయణ మాట్లాడుతూ వస్తువులు కొనేటప్పుడు వినియోగదారులు కు నష్టం వాటిల్లకుండా ఉండాలంటే వాటి నాణ్యతను పరిగణలోకి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. వినియోగదారులు ఏ వస్తువులు కొన్నప్పటికీ బిల్ కంపల సరీగా తీసుకోవాలన్నారు. అప్పుడే ప్రయోజనం ఉంటుందన్నారు. కార్యక్రమంలో కె. సుదర్శన్, శతృఘ్నుడు, గాయత్రి విద్యా పరిషత్ డిగ్రీ పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ లక్ష్మీనారాయణ, ఎన్ ఎస్ఎస్ కార్యకర్తలు బుషికొండ గ్రామం వద్ద వినియోగదారుల హక్కులపై ర్యాలీ నిర్వహించారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో

# నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు



**విశాఖ సిటీ, డిసెంబర్ 08, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను హెచ్చరించారు. విశాఖపట్నం కలెక్టరేట్ మీటింగు హాలులో పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై సోమవారం సమీక్షించిన ఆయన వివిధ అంశాల్లో అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలని, సమస్యల శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఒకే సమస్యపై పదేపదే ఫిర్యాదులు వస్తే ఇక నుంచి ఉపేక్షించేది లేదని కలెక్టర్ తేల్చిచెప్పారు. నిర్ణీత సమయంలో ఫిర్యాదుపై చర్య తీసుకోవాలన్నారు. సమస్య పరిష్కారం కాకపోతే అర్జీదారునికి ఎందుకు పరిష్కారం కాలేదో సహేతుక కారణాలతో వివరించాలని చెప్పారు. సీఎంవో గ్రీవెన్స్ పై ప్రత్యేక దృష్టి సారించి చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఆడిట్ బృందాలు కీలకంగా వ్యవహరించాలని సూచించారు.

# కేకే రాజు కు జన్మదిన శుభాకాంక్షలు

## తెలిపిన భీమిలి శ్రేణులు



**ఆనందపురం, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** విశాఖ జిల్లా వైసిపి పార్టీ అధ్యక్షులు కె కె రాజు జన్మదిన సందర్భంగా ఆయన పార్టీ కార్యాలయం లో భీమిలి నియోజకవర్గం వైసిపి పార్టీ శ్రేణులు మర్యాద పూర్వకంగా కలసి గజమాల తో సన్మానించి, కేకు కటింగ్ చేయించి, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన రాజకీయ పయనం కేకు కంటే మధురంగా ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో విశాఖ జిల్లా వైసిపి పార్టీ అదికార ప్రతినిధి బింగి హరి కిరణ్ రెడ్డి,విశాఖ జిల్లా యస్సి సెల్ ప్రధాన కార్యదర్శి భాగం స్వాతి సుధాకర్, భీమిలి నియోజకవర్గం మహిళా విభాగం అధ్యక్షురాలు డబ్బీరు ప్రశాంతి పట్నాయక్, మాజీ సింహాచలం దేవస్థానం డైరెక్టర్ రాజేశ్వరి,ఇంజా వరలక్ష్మి పాల్గొన్నారు.




# పూసపాటిరేగ జాతీయ రహదారికి మోక్షం

## రూ.8 కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే మాధవి వెల్లడి

**పూసపాటిరేగ, డిసెంబరు 08, మేజర్‌న్యూస్:** అస్తవ్యస్తంగా ఉన్న పూసపాటిరేగ జాతీయ రహదారికి మోక్షం లభించింది. ఇందుకుగాను రూ.8 కోట్లు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే లోకం నాగ మాధవి తెలిపారు. పూసపాటిరేగ తాసిల్దార్ కార్యాలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే మాధవి పూసపాటి రాగా జాతీయ రహదారి సమస్యను ప్రశ్నించగా జాతీయ రహదారుల సాధికార సంస్థ (ఎన్ హెచ్ ఎ ఐ) నుంచి'నిధులు మంజూరు అయిన విషయాన్ని



ఎమ్మెల్యే మాధవి స్పష్టం చేశారు. గతంలో జాతీయ రహదారుల విస్తరణ పనుల్లో సాంకేతిక కారణాల ఫలితంగా పూసపాటిరేగ జాతీయ రహదారి కి ఇరువైపులా ఉన్న సర్వీసు రహదారులు, కాలువలు అసంపూర్తిగా నిలిచిపోయాయి. దీనితో పూసపాటిరేగ జాతీయ రహదారి విస్తరణ పనులు ఆక్రమణలతో పాటు సర్వీస్ రహదారులు కూడా పూర్తిగా శిథిలావస్థకు చేరాయి. దీనిపై సూర్య పత్రికలో పలు కథనాలు కూడా రావడంతో పాటు ఎమ్మెల్యే మాధవి దృష్టికి కూడా పలువురు సమస్యను తీసుకువెళ్లడంతో ఎమ్మెల్యే మాధవి ప్రత్యేక దృష్టి సారించి చర్యలు చేపట్టారు. ఇప్పటికే ఎమ్మెల్యే కృషితో పూసపాటిరేగ వంతెన కింద భాగంలో పక్కా రహదారిని నిర్మించడంతో పాటు లైటింగ్ సౌకర్యం కూడా కల్పించారు. తాజాగా ఎన్ హెచ్ ఎ ఐ ప్రాజెక్టు ద్వారా రూ.9 కోట్లు మంజూరు కావడంతో సర్వీస్ రహదారుల ఆక్రమణలను తొలగించడం ద్వారా హైవే కాలువలు నిర్మాణాలు చేపట్టడం ద్వారా పూసపాటి రాగులో అసంపూర్తిగా ఉన్న పనులు పూర్తయ్యాక హైవే గ్రూప్ రేఖలే మారిపోతాయి అన్న ఆశాభావాన్ని ఎమ్మెల్యే లోకము నాగ మాధవి వ్యక్తం చేశారు. అంతకుముందు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సమస్యలపై తాసిల్దార్ ఎన్వి రమణ సమక్షంలో వీఆర్వోలు, రెవిన్యూ సిబ్బందితో సమావేశమయ్యారు ప్రభుత్వం చేపట్టబోయే గృహ నిర్మాణాలకు భూ సేకరణ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు. అదేవిధంగా గుంపాం పంచాయతీ తోత్తడంలో అనధికారిక గ్రావెల్ తవ్వకాలు చేపడుతున్నారని, ఫలితంగా ప్రభుత్వానికి ఎటువంటి ఆదాయం రావడం లేదని దీనిపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ను ఎమ్మెల్యే మాధవి ఆదేశించారు. చిన బత్తివలస పంచాయితీకి గ్రామ సచివాలయం మంజూరు కాగా భూసేకరణపై చర్చించారు. ఐదు ఎకరాల ప్రభుత్వ సేకరించేలా వెంటనే చర్యలు తీసుకోవాలని తాసిల్దారు కు ఎమ్మెల్యే దిశా నిర్దేశం చేశారు. అదేవిధంగా పూసపాటిరేగ లో రైతు బజార్ ఏర్పాటుకు భూ సేకరణ అవసరమని, ఇందుకుగాను కనీసం 50 సెంట్లు భూమిని సేకరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మార్కెట్ కమిటీ నిధులు పుష్కలంగా ఉన్నందున స్థల సేకరణ చేసినట్లయితే రైతు బజారు ఏర్పాటు చేసేందుకు వీలు కలుగుతుందన్న విషయాన్ని ఎమ్మెల్యే మాధవి రెవిన్యూ సమావేశంలో వివరించారు. అదేవిధంగా మార్కెట్ కమిటీ కార్యాలయం సమీపంలో ఉన్న ప్రభుత్వ స్థలంలో కోల్డ్ స్టోరేజ్ గోదామును కూడా నిర్మించేందుకు చర్యలు చేపడుతున్న విషయాన్ని ఎమ్మెల్యే మాధవి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఒక తాసిల్దార్ సంజీవ్ కుమార్, రెవిన్యూ అధికారి సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## పారాది "కాజ్ వే" పునఃప్రారంభించిన బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు

**బొబ్బిలి, డిసెంబర్ 08, మేజర్‌న్యూస్:** బొబ్బిలి శాసనసభ్యులు ఆర్.వీ.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన) గౌరవ జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్.రామ్ సుందర్ రెడ్డి కి పారాది వంతెన సమస్యను గురించి వివరించి, తాత్కాలిక మరమ్మత్తుల కోసం రూ15,00,000/- లను మంజూరు చేయించడం జరిగింది.. ఆర్..బీ అధికారులు యుద్ధ ప్రాతిపదికన ఈ తాత్కాలిక "కాజ్ వే" (సీసీ వర్క్) నిర్మాణాన్ని చేపట్టి పూర్తి చేశారు. ఈ మేరకు బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు పారాది కాజ్ వే" ను సోమవారం పునః ప్రారంభించారు. ఈకార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పనులు నత్తనడకన సాగితే ఎలా?

## ఎయిర్పోర్ట్ విద్యుత్ ఉపకేంద్ర పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**భోగాపురం, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** భోగాపురంలో శరవేగంగా నిర్మాణమవుతున్న అంతర్జాతీయ విమానాశ్రయానికి సంబంధించి విద్యుత్ ఉపకేంద్రాన్ని నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం నాగమాధవి పరిశీలించారు. జరుగుతున్న పనులపై ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. అక్కడ సిబ్బంది చెబుతున్న సమాధానంపై జూన్ నాటికి విమానాశ్రయం ప్రారంభం అవుతుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెప్పుకొస్తుంటే మీరు ఇంకా భూమి చదును చేయడంలోనే ఉంటే పనులు ఎప్పటికీ పూర్తి చేస్తారంటూ వారిపై మండిపడ్డారు. పనులు చేస్తున్న సమయంలో గ్రామస్తులు నుంచి కొన్ని అభ్యంతరాలు వస్తున్నాయని వాటిని సరి చేయాలంటూ ఎమ్మెల్యేకు అక్కడ సిబ్బంది వివరించారు. ఈ క్రమంలో అక్కడ నుంచే జిల్లా రెవిన్యూ అధికారులకు ఫోన్ చేసి స్థల సమస్య లేకుండా వచ్చి సరి చేయాలని భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా పనులు త్వరితన చేయాలంటూ సూచించారు. ఎమ్మెల్యే తో పాటు ఆమె భర్త లోకం ప్రసాద్, జనసేన మండల పార్టీ అధ్యక్షులు వందల రమణ, మట్ట అయ్యప్పరెడ్డి, పల్లంట్ల జగదీష్, నొడగల రాము తదితర నాయకులు పాల్గొన్నారు.

# దేశ నాయకుల విగ్రహాలు తో ముస్తాబు అయిన కార్యాలయం

### - ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న జిల్లా కలెక్టర్



**లక్కవరపు కోట, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం లో గల తహసీల్దార్ కార్యాలయం కి కొన్ని నెలలు క్రితం తహసీల్దార్ గా బదిలీ పై వచ్చిన కోరాడ శ్రీనివాస్ రావు కృషి తో సిబ్బంది అలాగే దాతలు అందించిన ఆర్థిక సహాయం తో కార్యాలయం ఆవరణలో దేశ నాయకుల విగ్రహాలు ఏర్పాటు చేయడం తో పాటు కార్యాలయం ను నూతనంగా తీర్చి దిద్దడం జరిగింది ఈ దేశ నాయకులు విగ్రహాల ఆవిష్కరణ కి మంగళవారం జిల్లా కలెక్టర్ రాం సుందరరెడ్డి ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి తదితరులు విచ్చేయ నున్నారు తహసీల్దార్ కె శ్రీనివాస్ రావడానికి ముందు అనేక మంది ఇక్కడ పని చేసినా కార్యాలయంలో సిబ్బంది విధులు నిర్వహించడం లో అలక్ష్యం లచం అనే ప్రస్తావన రాకుండా పా రదర్శకంగా వుండేలా చేయడం అలాగే కార్యాలయం రూపును మార్చి ఒక గౌరవ ప్రద మైన వాతావరణం నెలకొల్పాలి అనే ఆలోచన అంతగా ఎవరు చేయలేదు కాని కోరాడ శ్రీనివాస్ మాత్రము సిబ్బంది పనితీరు లో మార్పు తీసుకొని వచ్చారు కార్యాలయం రూపు రేకలు మార్చేశారు అయన ఇక్కడ నే కాదు ఎక్కడ పని చేసినా ఇదే తీరులో ప్రజలకు మేలు చేయాలి లంచం అనే మాట ఎక్కడ వినిపించకూడదు అనే తపన తో పని చేశారు గతం లో తాను పని చేసిన బోగాపురం కొత్త వలన కార్యాలయం రూపురేకలు కూడా అందంగా తీర్చి దిద్దడం తో పాటు విధి నిర్వహనలో ఎటువంటి చెడ్డ పేరు రాకుండా ఒక మంచి అధికారిగా గుర్తింపు పొందారు

# కోటి సంతకాల ఉద్యమాన్ని విజయవంతం చేయాలి

## వైసిపి నెల్లిమర్ల నియోజకవర్గ సమన్వయకర్త బడ్డుకొండ



**నెల్లిమర్ల, డిసెంబరు 8, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ వైద్యకళాశాలల ప్రయివేటీకరణను నిరసిస్తూ చేపడుతున్న కోటి సంతకాల ఉద్యమాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త బడ్డుకొండ అప్పలనాయుడు కోరారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలో చేపట్టిన కోటి సంతకాల ప్రతులను ఈనెల 10న రామతీర్థం రామస్వామి పాదాల చెంతన పెట్టి పూజలు నిర్వహించనున్నట్లు చెప్పారు. అనంతరం భారీ ర్యాలీతో రామతీర్థం నుంచి విజయనగరం చేరుకుని జిల్లాపరిషత్ చైర్మన్, వైసిపి జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు కోటి సంతకాల ప్రతులను అందించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో తనతో పాటు, నియోజకవర్గ పరిశీలకులు నెక్కలనాయుడు బాబు పాల్గొంటారని చెప్పారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాల అధ్యక్షులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, వైస్ ఎంపీపీలు, వైస్ చైర్మన్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఇల్లు మంజూరులో హౌసింగ్ ఏ. ఈ నే రారాజు.!

## సొంత ఏజెండా అమలు చేస్తున్న గృహ నిర్మాణ శాఖ ఏ ఈ మురళి.!

**మెరకముడిదాం, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద పేదోడి సొంతటికలకు మండల గృహ నిర్మాణశాఖ అధికారి మురళి మోకాలడ్డుతున్నారు. గ్రామాల్లో ఇల్లు సర్వే చేసి తద్వారా ఇళ్ల మంజూరుకు మొదట్లో నవంబర్ 30 వరకు ప్రభుత్వం గడువు విధించింది. అయితే ఇంజనీరింగ్ అధికారి మురళి ఆదేశాలతో అర్హత గల వారిని పక్కన పెట్టారు. అనర్హులను అందరం ఎక్కించారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ సర్వేలో పేదవారికి మొండి చేయి చూపించారు. పేదవారి కి సర్వే చేయకుండా, ధనవంతులకు, అర్హత లేని వారికి పెద్ద ఎత్తున ఇల్లు సర్వే చేయడంతో అర్హులైన పేదవారు ఉండిపోయారు. అయితే ఆ గడువును డిసెంబర్ 15 వరకు పొడిగించినట్లు ప్రసార మాధ్యమాలలో వార్తల రావడంతో పేదవారికి ఇప్పుడైనా సొంత ఇంటి కల నెరవేరుతుందని ఆశపడ్డారు. అయితే ఆ ఆశలు నిరాశగానే మిగిలి పోయాయి. ఉన్న పలంగా ఆ గడువును డిసెంబర్ 3 చివరి తేదీగా మార్చినట్లు తమకు ఆదేశాలు వచ్చాయని మండల ఇంజనీరింగ్ అధికారి మురళి హఠాత్తుగా పేపర్ ప్రకటన ఇవ్వడంతో ఇల్లు పొందవలసిన లబ్ధిదారులు గందరగోళంలో పడ్డారు. సదరు ఏ ఈ కి కావలసిన వారికైతే ఇల్లు మంజూరు చేయుటకు టైమ్ ,రూల్స్ జాంతా నహి! ఇల్లు పొందుటకు రాజకీయ నాయకుల నుంచి రికమండేషన్ ఉంటే చాలు చటుక్కున ఫోటో కొట్టించేస్తారు. చిటిక్కిన ఇల్లు మంజూరు అయిపోతుంది. అర్హతలతో మండల గృహ నిర్మాణ శాఖ



ఇంజనీరింగ్ అధికారికి అసల సంబంధమే లేదు. తాను సూచించిన విధంగా గ్రామ సచివాలయాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తప్పైనా, ఒప్పైనా ఫోటో కొట్టాల్సిందే. ఒకవేళ వారు అలా ఫోటో కొట్టనట్టు అయితే అలాంటి వారిపై నాయకులకు పిర్యాదు చేస్తారట సదరు గృహ నిర్మాణ శాఖ ఇంజనీరింగ్ అధికారి. ఇదిలా ఉండగా విశ్వసనీయ సమాచారం ప్రకారం మండలంలో తాను అధినాయకత్వం చెప్పిన విధంగానే సదరు ఎ ఈ ఇల్లు మంజూరుకు సిఫార్సు చేసినట్లు విశ్వసనీయ సమాచారం ద్వారా తెలిసింది. ఏ.ఈ కి ఇష్టం లేకుండా సర్వేలో పొరపాటున ఇళ్ల మంజూరు కొరకు ఫోటోలు కొడితే అలాంటి వాటిని సదరు ఎ ఈ అప్లోడ్ చేయకుండా ఆపేస్తారని విమర్శలు గుప్పు మంటున్నాయి. గృహ నిర్మాణ శాఖ అధికారులు చేతివాటంపై విశ్లేషణాత్మక వార్తా కథనం రేపటి వార్తలో చూడవచ్చు.

# రామ్మోహన్ నాయుడు రాజీనామా చెయ్యాలి...

**- కేంద్ర పౌర విమానయానా మంత్రిగా ఆయన విఫలం**

**- ఇండిగో వ్యవహారానికి పరిష్కారం ఎప్పుడు**

**- మండిపడ్డ వైకాపా యువనాయకుడు డాక్టర్ కృష్ణచైతన్య**

**నరసన్నపేట, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** ఇండిగో విమాన సర్వీసుల రద్దుతో లక్షలాది మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, దీనికి బాధ్యత వహిస్తూ కేంద్ర పౌర విమానయాన మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు వెంటనే రాజీనామా చేయాలని వైకాపా యువ నాయకుడు, పోలాకి జడ్పిటిసి డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్య డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఇండిగో విమాన సర్వీసులు ఆకస్మికంగా రద్దు కావడంతో లక్షలాది మంది ప్రయాణికులు ఎయిర్ పోర్ట్ లలో పడిగాపులు కాస్తున్నారన్నారు. దీనిపై సంబంధిత శాఖా మంత్రి రామ్మోహన్ నాయుడు నోరు మెదపకపోవడం దారుణమన్నారు. ఆయనకు ఎప్పటికప్పుడు ఇండిగో స్పెషల్ ఫ్లైట్లను కల్పిస్తోందని, అందుకే ఇంత జరుగుతున్నా రామ్మోహన్ చీమకుట్టనట్టు వ్యవహరిస్తున్నారన్నారు. ఏకంగా సుప్రీంకోర్టు ఈ అంశాన్ని సుమోటోగా విచారణకు స్వీకరించిన విషయాన్ని కృష్ణచైతన్య గుర్తుచేశారు. మాజీ ముఖ్యమంత్రి, వైకాపా అధినేత జగన్ ప్రత్యేక విమానాల్లో ప్రయాణించకుండా డీజీసీఏ నుంచి అనుమతులు రాకుండా అడ్డుకోవడంలో పెట్టిన శ్రద్ధ ఇండిగో అంశంపై రామ్మోహన్ కు లేదని అర్థమవుతుందన్నారు. ఇందుకు కారణం ఇండిగోతో ఆయనకు ఉన్న లోపాయికారి ఒప్పందమేనని ఆరోపించారు. రామ్మోహన్ నాయుడు మాటలకు, చేతలకు అస్సలు పొంతనలేదని ఇండిగో ఉదంతంతో మరోసారి



రుజువైందన్నారు. ఇండిగో అంశాన్ని రాష్ట్ర మంత్రి నారా లోకేష్ డీల్ చేస్తున్నారని టిడిపి అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్సీ దీపక్ రెడ్డి జాతీయ మీడియాలో మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. దీనివల్ల జాతీయస్థాయిలో ఇటు ఏపీ పరువు, అటు శ్రీకాకుళం పరువు గంగలో కలిసిపోయాయి అన్నారు దీనిని బట్టి చూస్తుంటే రామ్మోహన్ నాయుడు కేవలం లోకేష్, చంద్రబాబుల చేతిలో కీలుబొమ్మ అని అర్థమవుతుందన్నారు. దేశవ్యాప్తంగా ఇండిగో ఫ్లైట్ల రద్దుపై ప్రయాణికుల నుంచి ఆందోళన వ్యక్తమవుతున్న రామ్మోహన్ నాయుడు కనీసం ఒక్క ఎయిర్ పోర్ట్ ను సందర్శించి, ప్రయాణికులతో మాట్లాడిన దాఖలాలు లేవన్నారు. ఇటువంటి ఎంపీ మన ప్రాంతం నుంచి ప్రాతినిధ్యం వహిస్తూ ఉండడం ఇక్కడి ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యం అన్నారు. రామ్మోహన్ నాయుడు పనితీరు ప్రధాని మోడీకి కూడా అర్థమైందన్నారు. అందుకే ఇండిగో వ్యవహారాన్ని పిఎంఓ నేరుగా పర్యవేక్షిస్తోందన్నారు. త్వరితగతిన ఇండిగో సమస్యను పరిష్కరించాలని కృష్ణచైతన్య డిమాండ్ చేశారు.

# విమానాల రద్దుతో దేశవ్యాప్తంగా గందరగోళం

**- వైమానిక రంగం పతనం కేంద్ర మంత్రి నిర్లక్ష్యమే**

**- మీడియా సమావేశంలో మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం**



ఆమదాలవలస, డిసెంబర్ 8, మేజర్ న్యూస్: దేశ విమానయాన రంగంలో నెలకొన్న సంక్షోభంపై కేంద్ర మంత్రి అసమర్థతే కారణమని మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం ఆరోపించారు. ఆముదాలవలస పట్టణంలో తన స్వగృహంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వందలాది విమానాలు రద్దై దేశ వ్యాప్తంగా ప్రయాణికులు ఎయిర్‌పోర్టుల్లో నిలిచిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. సంబందిత మంత్రిత్వ శాఖ పరిస్థితిని ముందే అంచనా వేయలేకపోవడం ఘోర నిర్లక్ష్యమని మండిపడ్డారు. ఇది యాదృచ్ఛిక సమస్య కాదని, పూర్తిగా నిర్వాహక వైఫల్యం అన్నారు. విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకు నిర్వహిస్తున్న శాఖపై పట్టు లేకపోవడం, అవగాహన లేకపోవడం వంటివి ఈ సంక్షోభానికి కారణాలుగా చెప్పవచ్చున్నారు. దేశీయ విమానాల రవాణాలో 60 శాతం వాటా కలిగిన ఇండిగో ఒక్కసారిగా 2,100 పైగా విమానాలు రద్దు చేయడంతో దేశవ్యాప్తంగా భారీ గందరగోళం ఏర్పడిందన్నారు. కొన్ని రోజులు వరుసగా రోజుకు వెయ్యికి పైగా విమానాలు రద్దవ్వడంతో వేలాది ప్రయాణికులు ఎయిర్‌పోర్టుల్లో చిక్కుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివలన అత్యవసర ప్రయాణాలు నిలిచిపోయాయన్నారు. గంటల తరబడి క్యూలు, రీఫండ్‌లలో ఆలస్యం, టికెట్ ధరలు 3%-%5 రెట్లు పెరిగి భారం పెరగటం బాధాకరమన్నారు. పైలట్ కొరత, కొత్త ఎఫ్ డి పి ఎల్ నియమాలు, డీజీసీఏ అమలు చేసిన కొత్త విశ్రాంతి సమయ నిబంధనలకు అనుగుణంగా వ్యవస్థను మార్చడంలో ఇండిగో సంస్థ సరైన ప్రణాళిక, ముందుచూపు లేకపోవడంతోనే పైలట్ల కొరత తీవ్రతరం అయిందన్నారు. డీజీసీఏ లో 53 శాతం వరకు పోస్టులు ఖాళీ ఏర్పడ్డాయన్నారు. బిసిఏఎస్, ఏఏఐ లో కూడా సిబ్బంది కొరత ఏర్పడటం విమానయాన సంస్థ యొక్క పనితీరుకు నిదర్శనం అని ఎద్దేవా చేశారు. భద్రతా తనిఖీలు, ఇంజిన్ పరిశీలన, పైలట్ లైసెన్సింగ్ వంటి కీలక వ్యవస్థలు బలహీనపడటానికి ఇది ప్రధాన కారణంగా విశ్లేషకులు చెబుతున్నారు. పి అండ్ డబ్ల్యు ఇంజిన్ సమస్యలతో దేశ ఫ్లీట్‌లోని 15-20 శాతం విమానాలు నేలకొరిగాయని గుర్తు చేశారు. ఫ్లైట్స్ సామర్థ్యం బలహీనపడిందనటానికి ఇది నిదర్శనం అన్నారు. ప్రభుత్వం వైమానిక రంగాన్ని నడపలేకపోతోందని, ఇటువంటి చర్యలు అంతర్జాతీయ స్థాయిలో భారతదేశం యొక్క విమానయాన రంగం అపహాస్యం పాలవుతుందన్నారు. టికెట్ ధరలు అమాంతం పెరిగినా, ఫేర్ కంట్రోల్ విధించడంలో వైఫల్యం కొట్టుకొచ్చినట్లు కనిపిస్తుందన్నారు. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నాకే సమావేశాలు పెట్టడం అంటే ఇది రియాక్టివ్ అడ్మినిస్ట్రేషన్ అని మండిపడ్డారు. దేశ ప్రతిష్ట అంతర్జాతీయ స్థాయిలో దెబ్బతిన్నా, కేంద్రమంత్రి స్పందన లేకపోవడం బాధాకరం అన్నారు. విమానయాన రంగం పెరుగుతున్నా, దానికి అనుగుణంగా భద్రతా, పర్యవేక్షణ వ్యవస్థలు బలోపేతం కాకపోవడం పెద్ద ప్రమాద సంకేతమని హెచ్చరించారు. కనీస పర్యవేక్షణా చేయలేని మంత్రిత్వ శాఖ వల్లే విమానయాన రంగం ఈ స్థాయిలో అవమానానికి గురైందని అన్నారు.




# అర్జీదారులు సంతృప్తి చెందాలి

**- 169 అర్జీలు స్వీకరణ - జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**



**శ్రీకాకుళం, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** అర్జీదారులు అధికారులు ఇచ్చే సమాధానం పై సంతృప్తి చెందేలా ఉండాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదికలో ఆయన అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలకు సంబంధించి వివిధ శాఖల169 అర్జీలు స్వీకరించారు. అర్జీల స్వీకరణలో డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్, ఇన్ చార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మణమూర్తి, పలాస ఎయిర్ పోర్ట్ ప్రత్యేక అధికారి ఎం. వెంకటేశ్వరరావు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పాల్గొని ప్రతిజ్ఞ చేశారు. బాల్య వివాహాలు ఒక సాంఘిక దురాచారం నేరం. బాల్య వివాహాలు బాలికల విద్య, రక్షణ, ఆరోగ్యం, అభివృద్ధికి ఆటంకమే కాకుండా వారి కలలను సాకారం చేసుకునే అవకాశాలను దూరం చేస్తుంది. అందువల్ల, నేను ప్రతిజ్ఞ చేస్తున్నాను... బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సాధ్యమైన ప్రతి ప్రయత్నం చేస్తాను. నా కుటుంబం, నా పరిసరాలు, నా గ్రామం, సమాజంలో బాల్య వివాహాలు జరగకుండా చూస్తాను. బాల్య వివాహం జరగడానికి చేసిన ఏ ప్రయత్నాన్నైనా పంచాయతీ, ప్రభుత్వ అధికారులకు తెలియపరుస్తాను. బాలల విద్య, భద్రత కోసం నా గళాన్ని వినిపిస్తాను, బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ సాకారానికి మద్దతు ఇస్తాననే ప్రతిజ్ఞ చేశారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోస్టర్ ఆవిష్కరించారు.

## వందరోజుల ప్రణాళికతో మెరుగైన ఫలితాలు

**: ఎంఈఓ శాంతారావు**



**నరసన్నపేట, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం బాడం ఉన్నత పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి ఉప్పాడ శాంతారావు సోమవారం పరిశీలించారు. పాఠశాల రికార్డులను పరిశీలించిన అనంతరము 10వ తరగతి విద్యార్థులతో ముచ్చటించారు. ప్రభుత్వం 10వ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన 100 రోజుల ప్రణాళిక అమలవుతున్న విధానంపై ఉపాధ్యాయులతో చర్చించారు. మెరుగైన ఫలితాలకు ఉపాధ్యాయులు అందరూ కృషి చేయాలని, వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎంఈఓ ఉపాధ్యాయులకు సూచించారు.

# ఆక్రమణకు కాదేది అనర్హం...!

**- చెరువులు, కాలువలుతో పాటు బరియల గ్రౌండ్**

**- నరసన్నపేటలో వినూత్న ఆక్రమణలు - అధికారులు స్పందించాలని విజ్ఞప్తులు**

**నరసన్నపేట, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయితీలో మరో ఆక్రమణ మొదలైంది. పట్టణంలోని అన్ని చెరువులను, ప్రభుత్వ కాలువలను, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకోవడం ఇంతవరకు మనం చూసిన నిజం. ప్రస్తుతం స్మశానం లో కూడా ఆక్రమణలకు తెర లేపారు. నరసన్నపేట మేజర్ పంచాయతీ పరిధిలోని సంత తోట ఎదురుగా ఉన్న రుద్ర భూమిలో కొందరు స్థలాన్ని చదును చేసి ఆక్రమణకు ప్రయత్నిస్తున్నారని తెలియజేశారు. కొద్ది రోజుల క్రితం ఆక్రమణలకు ప్రయత్నించినప్పుడు అప్పటి రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. దాంతో కొన్నాళ్లపాటు ఆగిన ఆక్రమణ మళ్లీ మొదలైందని పట్టణ ప్రజలు, స్థానిక నాయకులు అంటున్నారు. స్మశాన స్థలంలో కూడా ఆక్రమణలకు తెర లేపడంతో పట్టణ ప్రజలు ఆశ్చర్య వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ, పంచాయితీ అధికారుల పనితీరుపై బహిరంగ విమర్శలు చేస్తున్నారు. పట్టణంలో అక్రమ కట్టడాలు, అక్రమ నిర్మాణాలు శరవేగముగా జరుగుతున్నాయని వాటిని అడ్డుకునేందుకు, గ్రామపంచాయతీ రెవెన్యూ అధికారులు సాహసించడం లేదు. దీనికి ప్రధానంగా వినిపిస్తున్న వాదన రాజకీయ ఒత్తిడి వల్లే అధికారులు చర్యలకు వెనుకడుగు వేస్తున్నారని ప్రజలు అనుకుంటున్నారు. దీనిపై అధికారులకు వివరణ అడిగేందుకు ప్రయత్నించగా సమాధానమివ్వలేదు.



**- అధికారులు స్పందించాలని విజ్ఞప్తి**

ఇప్పటికైనా అధికారులు స్పందించి, బరియల్ గ్రౌండ్ ప్రాంతాన్ని పరిశీలించి, ఆక్రమణలపై చర్యలు చేపట్టాలని, ప్రభుత్వ స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా చూడాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఆరుగురు సైబర్ నేరగాళ్లు కు అరదండలు..

- సైబర్ క్రైం పోలీసుల వల లో చిక్కిన కెట్టుగాళ్ళు..
- అడుగడుగునా సైబర్ నేరగాళ్ల మాయ
- అమాయకుల పై వల
- తాటతిస్తున్న పోలీసులు
- ప్రజలు నిత్యం అప్రమత్తంగా ఉండాలని సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చి సూచన

(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)

సైబర్ నేరాలకు పాల్పడుతున్న నేరస్థులను అరెస్టు చేయడం జరిగిందని సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చి తెలిపారు. అనకాపల్లి,గుంటూరు,కాకినాడ వెస్ట్ గోదావరి ,బాపట్ల జిల్లాలకు చెందిన ఆరుగురు నేరస్తులు ఒక గ్రూప్ గా ఏర్పడి టెలిగ్రామ్ ఛానల్ ద్వారా కరెంట్ అకౌంట్లను వివిధ వ్యక్తుల ద్వారా సమీకరించి డిజిటల్ అరెస్ట్ సైబర్ నేరాలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ నేరస్థులకు భారీ మొత్తం లో బ్యాంక్ కరెంట్ అక్కౌంట్స్ ఓపెన్ చేసి, సరఫరా చేస్తున్న 6 మంది ముద్దాయిలని సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారని వెల్లడించారు. సైబర్ క్రైమ్ నియంత్రణ చర్యలలో భాగంగా, సైబర్ నేరాలకి పాల్పడే వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టి సాంకేతిక పరిజ్ఞానంతో సైబర్ నేరగాళ్ల కదలికల ఆధారంగా ఈ ఆరుగురు ముద్దాయిలను వివిధ ప్రాంతాల్లో అదుపులోకి తీసుకొని విచారించగా విస్తుబోయే నిజాలు బయటపడ్డాయన్నారు. విశాఖ నగరంలోని ఎంవిపి కాలనీలోని సెక్టార్-I, సాయి కామాఖ్య రెసిడెన్సీ ఎంఐజి-58, ఫ్లాట్ నెం. 202లో నివసిస్తున్న ఎరువురు రజని కుమారి కి మే 15 న మోహన్ కుమార్ అనే వ్యక్తి నుండి ఆమెకు ఫోన్ కాల్ వచ్చిందన్నారు. అతను హవాలా లావాదేవీకి సంబంధించిన ఆధారాలు ఉన్నాయని దానిపై కేసు నమోదు అయిందని భయపెట్టాడని చెప్పారు. ఆమెను అరెస్టు చేస్తామని బెదిరించి, ఈ విషయాన్ని పరిష్కరించడానికి డబ్బు డిమాండ్ చేశాడన్నారు. తదనంతరం మే 17న మరో వ్యక్తి దీపకి వెంకట్రామన్ ఆమెను సంప్రదించి, డబ్బు చెల్లించకపోతే ముంబై స్టేషన్‌కు వచ్చి డివిజన్ సెల్‌లో ఉంచుతానని హెచ్చరించాడన్నారు. ఈ బెదిరింపులకు భయపడి, మే 21న తన కనక మహాలక్ష్మి బ్యాంక్ ఖాతా ద్వారా రజత్ కశ్యల్‌కు రూ.8,50,000 చెల్లింపు చేయడం జరిగిందన్నారు. చెల్లింపు చేసినప్పటికీ, బెదిరింపులకు పాల్పడుతూ కూడా డబ్బు డిమాండ్ చేయగా మోసం చేశారని తెలిసి సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు ఫిర్యాదు చేశారని తెలిపారు. విశాఖపట్నం సిటీ పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ వారు డిజిటల్ అరెస్ట్ స్కామ్ కేసుగా నమోదు చేసి దర్యాప్తు ప్రారంబించగా విస్తుబోయేనిజాలు బయటపడ్డాయన్నారు. ముదపక నరసింగరావు, జంపాల సందీప్,వీరేటి సత్యనారాయణ, దమర్ల బాల ఫణి కుమార్ ,జవ్వాడి రామానుజేయులు,నార్ని సతీష్ చంద్ర లను అరెస్ట్ అయిన వ్యక్తుల నుండి అధిక సంఖ్యలో వివిధ బ్యాంకుల చెందిన డెబిట్ కార్డులు, బ్యాంకు పాస్బుక్కులు, కరెంట్ అకౌంట్ ఓపెన్ చేయడానికి తయారుచేసిన వివిధ రకాల రబ్బర్ స్టాంప్స్, యుపిఎస్ స్కానర్స్, స్వైపింగ్ మిషన్లను ,సిమ్ కార్డులు, వివిధ ఫర్మ్ లు పేరిట ఎకౌంటు ఓపెన్ చేయడానికి సమకూర్చుకున్న డాక్యుమెంట్స్,మొబైల్ ఫోన్స్ దర్యాప్తు నిమిత్తం సీజ్ చేయడం జరిగిందన్నారు.



# బాల్యవివాహాలు అరికట్టడానికి 100 రోజుల కార్యాచరణ

- అధికారులతో ప్రతిజ్ఞ చేయించిన కలెక్టర్
- పిసిఎంఎ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి
- బాల్య వివాహాలపై 1098 కి ఫిర్యాదు చేయండి

– కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్

విశాఖ సిటీ, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్: బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ పిలుపిచ్చారు. కలెక్టర్ కార్యాలయంలో బాల్యవివాహాలకు నిర్మూలనపై జిల్లా కలెక్టర్ అధికారులతో సోమవారం ప్రతిజ్ఞ చేయించారు. బాల్య వివాహ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ కోరారు. దేశ వ్యాపితంగా 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం నిర్దేశించినట్లు తెలిపారు. నవంబర్ 27 నుండి మార్చి 8 వరకు మూడు విడతలుగా ఈ ప్రచారం ,కార్యచరణ జరుగుతుందన్నారు. నవంబర్ 27 నుండి అన్ని పాఠశాలలు కళాశాలలు, యూనివర్సిటీలలో ప్రతిజ్ఞ చేసి క్యాంపైన్ నిర్వహించాలన్నారు. విద్యార్థులతో ర్యాలీలు, డిబేట్లు ,పోటీలు నిర్వహించాలని, స్కూల్ అసెంబ్లీలలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సందేశాలు ఇవ్వాలన్నారు. పోలీస్ అధికారులు పీసీఎంఏ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, పెళ్లిళ్లు జరిగే సమయంలో బాల్యవివాహాలా కాదా అధికారులు పరిశీలించాలని ఆదేశించారు. బాల్యవివాహాలపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, పంచాయతీరాజ్ సిబ్బంది ప్రజలలో, స్వయం సహాయక సంఘాలలో అవగాహన కల్పించాలన్నారు. మైనర్లకు పెళ్లిళ్లు జరగకుండా మత పెద్దలు సహకరించాలని, గుడులు, మసీదులు, చర్చిలలో,ప్రతిజ్ఞ, పోస్టర్లు అంటించాలన్నారు. చైల్డ్ లైన్ అధికారులు ఎన్జీవోలు బాలివివాహాలు జరుగుతుంటే నిలుపుదల చేసి వారికి షెల్టర్ కల్పించాలని, ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతుంటే 1098 నెంబర్ కు ఫిర్యాదు చేయాలన్నారు. బాల్య వివాహరహిత జిల్లాగా చేయడానికి అందరూ అధికారులు ఎన్జీవోలు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఇంచార్జ్ డిఆర్ఓ సత్తిబాబు, జీవీఎంసీ అడిషనల్ కమిషనర్ వర్మ, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి రామలక్ష్మి ,ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.




# భీమిలి ఎర్రమట్టి దిబ్బలు వద్ద కారు బీభత్సం

- లైసెన్స్ లేకుండా నిర్లక్ష్యంగా కారు నడిపిన విద్యార్థులు
- ప్రమాదంలో మహిళకు తీవ్ర గాయాలు

పద్మనాభం, డిసెంబర్ 08, మేజర్‌న్యూస్: భీమిలి సాగరతీరం ఎర్రమట్టి దిబ్బలు వద్ద ఓ కారు భీభత్సం సృష్టించింది. ఓ ప్రయివేటు విశ్వవిద్యాలయం కు చెందిన విద్యార్థులు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నిర్లక్ష్యం గా కారు నడపటం వల్లే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు. విశాఖ ఋషికొండ నుండి భీమిలి వస్తున్న క్రమంలోఈ ప్రమాదం చోటు చేసుకుంది. విద్యార్థులు తాము నడుపుతున్న కారును డివైడర్ ను ఢీ కొట్టి దానిని తప్పించే క్రమంలో ముందు వెళుతున్న మరో కారును బలంగా ఢీ కొట్టింది. దీంతో కారు బోల్తా పడటమే కాకుండా రోడ్ పక్కన ఆగిఉన్న మరో ఆటోను ఢీ కొట్టింది. ఈ ఘటనలో అంజలి కుమారి(40) అనే మహిళ తీవ్రంగా గాయపడ్డారు. ఈమెను నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదానికి కారణం అయిన విద్యార్థుల కు ఎటువంటి డ్రైవింగ్ లైసెన్స్ లేనట్టు పోలీసులు గుర్తించారు. భీమిలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# వాల్టేర్ విభాగంలో మహ పరినిర్వాణ దివాన్



విశాఖఎడ్యుకేషన్, డిసెంబర్ 8 మేజర్‌న్యూస్: ఈస్ట్ కోస్ట్ రైల్వే డిఆర్ఎం కార్యాలయంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మహాపరినిర్వాణ దివాస్ ను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈస్ట్ కోస్ట్ రైల్వే డివిజనల్ జనరల్ మేనేజర్ లలిత్ బోహ్రా పాల్గొని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గొప్ప దేశ భక్తి కల్గిన మహానీయుడుగా తెలిపారు. భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ భారత రాజ్యాంగ రూపశిల్పి గా పేరొందారన్నారు. ఈ సందర్భంగా భారతరత్న బి.ఆర్ అంబేద్కర్ కు పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఎడిఆర్ఎం ఆపరేషన్స్ కె. రామరావు, జుసుప్ కబీర్ అన్సారీ సీనియర్ డివిజనల్ పర్సనల్ ఆఫీసర్, తదితర అధికార్లు పాల్గొన్నారు.

# సాయిరాం కాలనీ లో ఎన్.ఎస్.ఎస్ శిబిరం




మధురవాడ, డిసెంబర్ 08, మేజర్‌న్యూస్: కొమ్మాది జంక్షన్ సాయిరాం కాలనీ లో యాక్ట్స్ కాలేజ్ నిర్వహించిన ఎన్. ఎస్.ఎస్ శిబిరం 5వ వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ప్రతి విద్యార్థి సేవా గుణాన్ని అలవర్చుకోవాలని ,క్రమశిక్షణ తో మెలగాలని అందుకు జాతీయ సేవా పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. సాయిరాం కాలనీలో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసినందుకు యాక్ట్స్ కాలేజ్ యాజమాన్యంకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్. ఎస్.ఎస్ విద్యార్థులు ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో యాక్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఎం.పద్మారావు, వైస్ ప్రిన్సిపాల్ పి.అప్పలరాజు,ఎయిమ్స్ కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ రాజా తాళ్లూరి, ఎన్. ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఉప్పాడ వెంకట రమణ, నమ్మి రమణ, సాయిరాం కాలనీ గ్రామపెద్దలు గోవింద్,నారాయణరావు ,ఎన్. ఎస్.ఎస్.వాలంటీర్లు పాల్గొన్నారు.

# చందక పంచాయతీ నుంచి కోటి సంతకాల సేకరణ పూర్తి



ఆనందపురం, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్: మండలంలో ని వైఎస్ఆర్ సిపి పార్టీ కార్యాలయంలో భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు చిన్న శ్రీను పిలుపు మేరకు మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జగనన్న విద్యార్థులకు అన్యాయం చేస్తున్న కూటమి ప్రభుత్వం కు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణకు పిలుపుతో 200 సంతకాలు చేసిన ఫైళ్లు భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు(చిన్న శ్రీను) సోల్జర్అధినేత సిరమ్మ చేతులు మీదగా చందక పంచాయతీ సర్పంచ్ బంక శ్రీను అందజేశారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## నేడు కొత్తకోట లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**రావికమతం, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** మండలంలో కొత్తకోట ప్రాథమిక సహకార సంఘంలో మంగళవారం ధాన్యం కొనుగోలు చోడవరం ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు ప్రారంభించనున్నారని మండల వ్యవసాయ శాఖ అధికారి రమేష్ బాబు సోమవారం తెలిపారు. రైతులు ఈ కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకురావాలని ఆయన కోరారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర తెలుస్తారని తెలిపారు. రబీలో సాగు



కు అవసరమైన మినుముమినుములు, పెసలు, వేరుశనగ విత్తనాలు రైతు సేవా కేంద్రాల్లో పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని చెప్పారు మంగళవారం నుంచి ప్రభుత్వం నిర్ణయించిన సొమ్ము రైతు సేవ కేంద్రం సిబ్బందికి చెల్లించి విత్తనాలు తీసుకెళ్లాలని కోరారు.

## డ్వాక్రా మహిళలకు అభయ హస్తం పెన్షన్ అందించాలని ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా

**– మహిళలు చెల్లించిన డబ్బులు తిరిగి ఇవ్వని ప్రభుత్వం**




**నర్సీపట్నం, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** డ్వాక్రా మహిళలకు అభయ హస్తం పెన్షన్ పై నీలి నీడలో కమ్ముకున్నాయని అనకాపల్లి జిల్లా డ్వాక్రా పొదుపు సంఘాల సమైక్య కార్యదర్శి కామిరెడ్డి లక్ష్మి పేర్కొన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో అభయ హస్తం ద్వారా కట్టిన డబ్బులను తిరిగి చెల్లించాలని నర్సీపట్నం ఆర్డిఓ కార్యాలయం ఎదుట అనకాపల్లి జిల్లా డ్వాక్రా పొదుపు సంఘాల సమైక్య కార్యదర్శి కామిరెడ్డి లక్ష్మి ఆధ్వర్యంలో అభయ హస్తం బాధ్యత మహిళలు భారీ సంఖ్యలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన అభయ హస్తం పథకాన్ని కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందన్నారు. ఈ పథకం కింద మహిళలు చెల్లించిన డబ్బులు ఇస్తామని చెప్పి ఉసూరుమనిపించిందన్నారు. ఈ పథకాన్ని నిలిపివేసిన గత ప్రభుత్వం మహిళలకు చెల్లించాల్సిన డబ్బులను కూడా చెల్లించకపోవడంతో మహిళలు అసంతృప్తికి గురవుతున్నారు. 60 సంవత్సరాలు వయసు నిండిన మహిళలకు పింఛన్ సౌకర్యం కల్పించేందుకు అప్పటి ముఖ్యమంత్రి దివంగనేత వైఎస్ఆర్ రాజశేఖర్రెడ్డి అభయ హస్తం పథకాన్ని ప్రవేశపెట్టారని ఈ పథకం ద్వారా నర్సీపట్నం మండలం గబ్బడ గ్రామానికి చెందిన మహిళలు సుమారు 600 మంది అభయ హస్తం పథకానికి డబ్బులు చెల్లించడం జరిగిందన్నారు. ఇందులో 400 మంది మహిళలు అర్హులైనప్పటికీ కేవలం 60 మందికి మాత్రమే ఈ అభయ హస్త పథకం ద్వారా నెలకి 500 రూపాయలు చొప్పున చెల్లిస్తున్నారని తెలిపారు. మిగతా సభ్యులకు కూడా అభయ హస్తం పథకం వర్తింపు చేసి అభయ హస్తం పథకాన్ని కొనసాగించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు వెంకటరమణ, రైతు సంఘం జాతీయ సమితి సభ్యులు పి.గంగాభవాని, అనకాపల్లి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు కొండలరావు, నాతవరం మండలం సిపిఐ మండల కార్యదర్శి చిన్నయ్యనాయుడు, అభయ హస్తం బాధిత మహిళలు పాల్గొన్నారు.

# నిర్దేశించిన లక్ష్యాలు పూర్తిచేయాలి



**– పంచాయతీరాజ్ అధికారులకు దిశా నిర్దేశం చేసిన : కలెక్టర్ విజయకృష్ణన్**

**అనకాపల్లి ప్రతినిధి, డిశంబరు 8, మేజర్‌న్యూస్:** శాఖల వారీగా నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేయాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా, డుమా, డి ఆర్ డి ఎ, విద్యుత్, గ్రామ వార్డు సచివాలయాలు శాఖల అధికారులు, సిబ్బంది తో శాఖల వారీగా నిర్దేశించిన లక్ష్యాలు, పూర్తి చేసిన పనులపై జిల్లా కలెక్టరు సమీక్షా సమావేశం నిర్వహించారు. సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడతలో 24 మేజిక్ డ్రైన్స్ నిర్మాణం పూర్తిచేయడం జరిగిందని, రెండవ విడతలో 24 పనులు మొదలు పెట్టి పూర్తిచేయాలని, ఇకముందు చేపట్టే డ్రైన్స్ నిర్మాణాలన్నీ మ్యాజిక్ డ్రైన్స్ పద్ధతిలో చేపట్టాలని తెలిపారు. పశువులశాలలు, ఫార్మ్ పాండ్స్, ఎరువుల గుంతలు, వ్యక్తిగత సోప్ పిట్స్ లక్ష్యం మేరకు నిర్మాణాలు వెంటనే పూర్తిచేయాలని తెలిపారు. ప్రతి కుటుంబానికి వందరోజులు పనిదినాలు కల్పన, సరాసరి వేతనం గిట్టుబాటు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నియోజకవర్గానికి ఒక పశువుల వసతిగృహం నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. గ్రామ వార్డు సచివాలయాల ద్వారా అందిస్తున్న సేవలను ప్రజలకు సక్రమంగా అందించాలని, సచివాలయ సిబ్బంది హాజరు నూరుశాతం నమోదు కావాలని తెలిపారు. ప్రజలకు అందించిన సేవలకు సంబంధించిన డబ్బులను వెంటనే ప్రభుత్వానికి జమచేయాలన్నారు. సిటిజన్ ఇ కెవైసీ, 05-17 సంవత్సరాల వయస్సు పిల్లలకు ఆధార్ అప్డేట్, ఆధార్ సీడింగు ప్రక్రియలను వెంటనే పూర్తిచేయాలని తెలిపారు. ప్రభుత్వ సేవలు, పథకాలను సంబంధించి ప్రజలనుండి సంతృప్తికం స్పందన వచ్చే విధంగా పనిచేయాలని తెలిపారు. పట్టణాలు, గ్రామాలలో పారిశుధ్యం సక్రమంగా పాటించాలని, ఎస్ డబ్ల్యు పి సి షెడ్లు వినియోగంలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, గ్రామాలలో చెత్తను షెడ్లవద్దకు తరలించి వర్మికంపోస్టు తయారుచేసి విక్రయాలు చేయాలన్నారు. ప్రతి సచివాలయం వద్ద వర్షం నీరు భూమిలోనికి ఇంకే విధంగా ఇంకుడు గుంతలు నిర్మాణం చేయాలని తెలిపారు. ప్రతి నెల నిర్వహించే పించన్లు పంపిణీ సక్రమంగా పూర్తిచేయాలని, లబ్దదారులకు ఎటువంటి యిబ్బంది రాకుండా పెన్షన్లు పంపిణీ చేయాలని అదికారులను ఆదేశించారు. మంచినీటి సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, పథకాలకు ఎప్పటికప్పుడు మరమత్తులు నిర్వహించి నీటిసరఫరాలో అంతరాయం రాకుండా చూడాలన్నారు. విద్యుత్ శాఖకు సంబంధించి పి.ఎం . సూర్యఘర్ పథకం ప్రతి విద్యుత్ వినియోగదారుడు లబ్దిపొందేవిధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలలో విస్తృత ప్రచారం కల్పించి ప్రతి ఒక్కరు పి.ఎం.సూర్యఘర్ పథకాన్ని వినియోగించుకొనేలా అవగాహన కల్పించాలని, మండల అధికారులు, విద్యుత్ అధికారులు సమన్వయంతో పనిచేసి ఈ పథకాన్ని విజయవంతం చేయాలన్నారు.

# న్యాయమైన కోర్కెలు నెరవేర్చాలని సహకార ఉద్యోగులు డిసిసిబి ముందు ధర్నా



**నర్సీపట్నం, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగు యూనియన్లు ఐక్యవేదిక పిలుపుమేరకు మరియు సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఉన్న సహకార సంఘ ఉద్యోగులు నర్సీపట్నం డిసిసిబి కార్యాలయము ముందు న్యాయమైన కోర్కెలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. న్యాయమైన కోర్సులు డిఎల్ ఎస్ ఎఫ్ ద్వారా జీతభత్యాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఐదు సంవత్సరాల వేతన సవరణ చేయాలని పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని ఉద్యోగులకు గ్రాడ్యుటి సీలింగు తొలగించాలని సహకార సంఘాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులు మాదిరిగా రిటైర్మెంట్ వయసును అమలుపరచాలని ఉద్యోగులకు ఐదు లక్షలకు తక్కువ కాకుండా ఆరోగ్య భీమా కల్పించాలని అనేక సంఘాలలో ఉద్యోగులు జీతాలను డ్యూటీ నందు ఉంచడం జరిగిందని కార్మికుడు పనిచేస్తే జీతం చెల్లిస్తారు అందువలన ఉద్యోగుల తిరిగి చెల్లించాలని పద్ధతిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు గత ఆరు సంవత్సరాలుగా గ్రామీణ రైతులకు పంట రుణాల అందలేదని డిసిసిబిలు పిఎసిఎస్ లు ఇచ్చే రుణాలు డైరెక్ట్ గా ఇస్తున్నారని దీనివల్ల రైతులకు సరైన సమయంలో అప్పు దొరక లేదని తెలిపారు. రైతుల చెల్లించే చేరుదనంపై డివిడెంట్ లేదా కనీసం 6% వడ్డీ చెల్లించాలని డిమాండ్ చేశారు. సహకార ఉద్యోగుల న్యాయమైన కోర్కెలు రాష్ట్ర యూనియన్ల ఐక్యవేదిక తో చకార్యక్రమంలో పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసిఎస్ ఉద్యోగులు. సిహెచ్ మహేశ్వర రావు మూర్తి గణేష్ వెంకటేశ్వరరావు సత్యనారాయణ పట్నాయక్ మరియు ఇతర ఉద్యోగులు ధర్నాలో పాల్గొన్నారు.

# అసంపూర్తిగా బేతపూడి అంగన్వాడీ భవనం



**– నిధులు చెల్లించక నిలిచిపోయిన నిర్మాణం – చిన్నారులకు, లబ్ధిదారులకు తప్పని కష్టాలు – ప్రభుత్వం మార్పుతో నిరాదరణకు గురైన భవనం**

దేవరాపల్లి, డిసెంబర్ 8, మేజర్ న్యూస్: బాలల సంక్షేమం కోసం ఉద్దేశించిన అంగన్వాడీ కేంద్రాలు.. అధికారుల నిర్లక్ష్యం, ప్రభుత్వాల మధ్య నిధుల విడుదలలో జాప్యం కారణంగా చిన్నారులకు కష్టాల కేంద్రాలుగా మారుతున్నాయి. దేవరాపల్లి మండలం, రైవాడ పంచాయతీ పరిధిలోని బేతపూడి అంగన్వాడీ కేంద్రం దీనికి నిదర్శనంగా నిలుస్తోంది. ప్రస్తుతం బేతపూడి కేంద్రం స్థానిక పిల్లలకు దూరంగా, రైవాడ సమీపంలో అద్దె ఇంట్లో కొనసాగుతోంది. ఈ నిర్లక్ష్యం కారణంగా బేతపూడి, రైవాడ కాలనీ, జగనన్న కాలనీలకు చెందిన చిన్నపిల్లలు ప్రతిరోజూ నడక మార్గంలో కేంద్రానికి చేరుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నాయని తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బేతపూడి చిన్నారుల సౌకర్యం కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసి గ్రామంలో అంగన్వాడీ నూతన భవనాన్ని నిర్మించింది. అయితే, ఈ భవనం ప్రారంభానికి నోచుకోలేదు. గత టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న 2014-19 కాలంలో భవన నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. నిర్మాణ పనులు సుమారు 90% పైగా పూర్తయిన తర్వాత ప్రభుత్వం మారడంతో, కాంట్రాక్టర్‌కు బిల్లులు నిలిచిపోయాయి. బిల్లులు చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్ నేటికీ ఐసీడీఎస్ అధికారులకు భవనాన్ని అప్పగించలేదు. దీంతో భవనం అసంపూర్తిగా, తాళం వేసి ఉండటంతోపాటు నిర్వహణ లేక ప్రారంభానికి ముందే శిథిలావస్థకు చేరుకుంటోంది. ప్రభుత్వం కేటాయించిన భవనం అసంపూర్తిగా మూలనపడి ఉండటం, పిల్లలకు ఉపయోగపడకపోవడం శోచనీయం. ?ఒకవైపు నూతన భవనం అసంపూర్తిగా ఉండగా, మరోవైపు బేతపూడి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల భవనం ఒకటి ఖాళీగా, నిరుపయోగంగా ఉంది. విద్యార్థులు అంత దూరం నడుస్తూ ఇబ్బందులు పడుతున్న విషయం స్పష్టంగా కనిపిస్తున్నా, ఖాళీగా ఉన్న ఈ ప్రభుత్వ భవనాన్ని తాత్కాలికంగానైనా అంగన్వాడీ కేంద్రం అవసరాల కోసం వినియోగించుకోవడానికి ఐసీడీఎస్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అర్థం కావడం లేదు. అధికారుల ఈ మొండి వైఖరిపై తల్లిదండ్రులు తీవ్రంగా మండిపడుతున్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని, రాజకీయ గ్రహణంతో ఆగిపోయిన ఈ అసంపూర్తి భవనానికి తక్షణమే నిధులు మంజూరు చేసి, నిర్మాణాన్ని పూర్తి చేయించి, దానిని వినియోగంలోకి తీసుకురావాలని వారు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే, కనీసం ఖాళీగా ఉన్న ప్రాథమిక పాఠశాల భవనంలో కేంద్రాన్ని నిర్వహించి పిల్లల కష్టాలను తీర్చాలని వారు కోరుతున్నారు.



# పార్వతీపురం / మన్యం జిల్లా

## అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



**పాలకొండ, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** మండలంలోని చిన్నమంగళాపురం గ్రామంలో, ఎంపీపీ నిధుల నుండి మంజూరైన ఐదు లక్షల రూపాయలతో నిర్మించిన సిమెంట్ కాలువలు మరియు చేతి బోరును స్థానిక శాసనసభ్యుడు నిమ్మకజరీ కృష్ణ సోమవారం ప్రారంభించారు. సోమవారం గ్రామాన్ని సందర్శించిన ఎమ్మెల్యే అభివృద్ధి పనులను ప్రారంభించడంతోపాటు, గ్రామ సచివాలయాన్ని సందర్శించారు. అనంతరం గ్రామ ప్రజలతో కొద్దిసేపు చర్చించారు.ఈ సందర్భంగా, ఆ గ్రామానికి సంబంధించిన సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు.అనంతరం అదే గ్రామానికిచెందిన,పాలవలస సిమ్మయ్య అనే వ్యక్తి హైదరాబాద్ లో, వృత్తి పనుల నిమిత్తం వెళ్లి అక్కడే మరణించడంతో, విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆ కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగాఎమ్మెల్యే, సిమ్మయ్య కుటుంబసభ్యులకు తనప్రగాఢ సానుభూతిని తెలియజేసి,వారిని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన పార్టీ నాయకులు,కార్యకర్తలు,పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్ అర్జీల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర్ రెడ్డి**



**పార్వతీపురం, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** పిజిఆర్ఎస్ ద్వారా అందిన అర్జీలను నాణ్యతతో పరిష్కరించేలా జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. కలెక్టరేట్లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ వినతులను స్వీకరించి సమస్యలను సావధానంగా విని వివరాలు తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.హేమలత, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్.దిలీప్ చక్రవర్తి, డిఆర్డిఏ పీడీ ఎం.సుధారాణి పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీలను ఆడిట్ చేయడం జరుగుతుందని, కావున జిల్లా అధికారులు వీటికి అధిక ప్రాధాన్యతను ఇస్తూ పరిష్కరించాలని తెలిపారు. ఇందులో నాణ్యత బాగుండాలని, జిల్లా అధికారులు అర్జీలను స్వయంగా పర్యవేక్షించి వీలైనంత త్వరగా పరిష్కారం చేయాలన్నారు. అర్జీలను పరిష్కరించాల్సిన బాధ్యత క్షేత్రస్థాయి అధికారులపై ఉందన్నారు. నాణ్యతగా అర్జీలను పరిష్కరించకపోతే కఠిన చర్యలు తీసుకునేందుకు వెనకాడబోమన్నారు. అర్జీల పరిష్కారంలో నాణ్యత మరింత పెంచాలని, ఎటువంటి లోపాలు లేకుండా సరిదిద్దుకోవాలన్నారు. ప్రతి రోజు అర్జీలను చూసుకొని వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు.కాగా ఈ రోజు అందిన వాటిలో రెవెన్యూ దరఖాస్తుల వివరాలు ఇలా..గరుగుబిల్లి మండలం చినగుడబ గ్రామానికి చెందిన ఎం.శ్రీదేవి గ్రామ రెవెన్యూలో 1ఎ 5 సెంట్లు పల్లం భూమిని ఆన్లైన్ చేయాలని అర్జీ అందజేశారు.పార్వతీపురం మండలం డి.కె.పట్నంకి చెందిన ఎస్.కాంతమ్మ నా భూమిని నీలపు బలరాం నాయుడుకి సాగు చేయుటకు ఇచ్చి ఉన్నానని, మరలా నా భూమిని నాకు ఇవ్వడం లేదని, కావున నా భూమిని నాకు ఇప్పించాలని వినతి పత్రం సమర్పించారు.సాధారణ వినతులు ఇలా..తోటపల్లి బ్యారేజ్ నిర్వాసితులకు ప్రభుత్వం వారు స్థలం, ఇంటి పట్టా ఇచ్చియున్నారని, ఆ స్థలాన్ని వేరే వారు ఆక్రమించుకున్నారని వారిపై తగు చర్యలు తీసుకోవాలని వై. రామకృష్ణ, ఎ.గుంపస్వామిలాల్, ఎ.వేణు అర్జీ అందజేశారు. సీతానగరం మండలం నిడగల్లు గ్రామానికి చెందిన ఆర్. భాస్కరరావు అన్నదాత సుఖీభవ నిధులు పడలేదని, కావున మంజూరు చేయాలని కోరారు.పార్వతీపురం మండలం నర్సిపురంకి చెందిన డి.విజయలక్ష్మి గృహ నిర్మాణం పథకం ద్వారా ఇల్లు మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులందరూ పాల్గొన్నారు.

## ప్రకృతి సేద్యపు వ్యవసాయంతో దేశీ వరి రకాల సాగు




**పాచిపెంట, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** రసాయన ఎరువులు మరియు క్రిమిసంహారిక మందులు వాడకుండా ప్రకృతి చేత వ్యవసాయంతో దేశీ వరి రకాల సాగును చేయవచ్చునని మండల వ్యవసాయ శాఖ అధికారి కొల్లి తిరుపతిరావు తెలిపారు. మండలంలో పాంచాలి గ్రామానికి చెందిన వ్యవసాయ శాఖ సిబ్బంది సిఆర్పి కర్రీ శ్రీనివాసరావు రెండు ఎకరాలను కౌలుక తీసుకొని సాగు చేస్తున్నారు అని అన్నారు. భూమి రసాయన ఎరువులకు అలవాటు పడడం వలన పూర్తిగా రసాయన ఎరువులు వేయకపోతే పంట పండదు అన్న అపోహతో ఉన్న రైతులకు ఈ ప్రయోగం ఒక చక్కటి పరిష్కార మార్గం అని వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు అన్నారు. సిద్ధ సన్నాలు, ఢిల్లీ బాస్మతి, కుజు పటాలియా వంటి పురాతన రకాలను ఎలాంటి ఎరువులు వెయ్యకుండా పురుగు మందుల పిచికారి చేయాల్సిన అవసరమే లేకుండా పండించడం జరిగిందని తెలిపారు. రైతులు భూమి రసాయనాలకు అలవాటు పడింది అనే అపోహను వీడాలని సూచించారు. అనంతరం తాడూరు గ్రామంలో రైతు మడక జగన్మోహన్ రావు తన మామిడి వ్యవసాయ క్షేత్రంలో చేస్తున్న ప్రకృతి సేద్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు పురుగులు తెగుళ్ల నివారణకు పేడ మూత్రం, ఇంగువ ద్రావణం, పుల్లటి మజ్జిగ, తోట కాడ కషాయం, అగ్నిస్త్రం లను కలిపి పిచికారి చేయడం ద్వారా పురుగులు తెగుళ్ళ నివారణలో వాటి ప్రభావాన్ని పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మామిడి చెట్ల మధ్య ఉండే ఖాళీ స్థలంలో కూరగాయలు, వేరుశనగ వంటి పంటలను పండించడం ద్వారా అదనపు ఆదాయాన్ని పొందవచ్చినని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిలు తిరుపతి నాయుడు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## నేటి నుండి సంస్థాగత నిర్మాణంపై శిక్షణా కార్యక్రమం

**వెలుగు ఏపీఎం పెదిరెడ్ల అప్పలనాయుడు**

**వెలుగు సిబ్బంది,వివోఏలకు శిక్షణ కార్యక్రమం**



**గరుగుబిల్లి, డిసెంబర్ 8, మేజర్ న్యూస్:**ద్వాక్రా మహిళలను లక్షాధి కారులను చేయడమే లక్ష్యంగా వెలుగు సిబ్బందితో పాటు, వివోఏ లకు సంస్థాగత నిర్మాణంపై శిక్షణ కార్యక్రమంను నిర్వహించడం జరుగుతుందని మండల వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం పలు పథకాలు అమలు చేయడం జరుగుతోందని ఈ నేప థ్యంలో ద్వాక్రా మహిళలు మరింత ఆర్థికంగా అభివృద్ధి చెందితే తద్వా రా కుటుంబ పరంగానే కాకుండా, గ్రామము అభివృద్ధి చెందుతుందన్న ఉద్దేశంతో సంస్థాగత నిర్మాణంపై వెలుగు సిబ్బంది వివోఏలకు నాలు గు రోజులపాటు వెలుగు కార్యాల యంలో శిక్షణ కార్యక్రమమును నిర్వహిస్తున్నామన్నారు.రాబోయే ఐదు సంవత్సరాలలో వ్యక్తిగతంగా, కుటుంబపరంగా, గ్రామం పరంగా అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం సంస్థాగత నిర్మాణముపై తొలుత పలువురు వెలుగు అధికా రులకు శిక్షణ కార్యక్రమం ఇవ్వడం జరిగిందన్నారు.ఈమేరకు సంస్థా గత నిర్మాణంపై మంగళవారం నుంచి నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమం కు ఆయా గ్రామ పంచాయతీల పరిధిలోని వివోఏలు విధిగా హాజరు కావాలని మండల వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు వెల్లడించారు.

## రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు నిమ్మల జితేంద్ర



- **శ్రీతిరుమల సాయి హైస్కూల్ కరస్పాండెంట్ రౌతు సరళ కుమారి**
- **శ్రీతిరుమల సాయి హైస్కూల్ కు చెందిన నిమ్మల జితేంద్ర**
- **అండర్-14 స్కూల్ గేమ్స్ పోటీలకు ఎంపికైన జితేంద్ర**

**గరుగుబిల్లి, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** అండర్ -14 స్కూల్ గేమ్స్ విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు జియమ్మవలస మండలం పెదమే రంగి జంక్షన్ లోని శ్రీ తిరుమల సాయి విద్యానికేతన్ మరియూ హైస్కూలుకు చెందిన నిమ్మల జితేంద్ర ఎంపికయ్యారు.శ్రీతిరుమల సాయి విద్యానికేతన్ మరియు హైస్కూల్లో 8వ తరగతి చదువు తున్న నిమ్మల జితేంద్ర ఇటీవల విజయనగరం జిల్లాలో జరిగిన పోటీలలో చక్కని ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందని శ్రీతిరుమల సాయి హైస్కూల్ కరస్పాండెంట్ రౌతు సరళకుమారి తెలిపారు. ఇటీవల విజయనగరం జిల్లాలో జరిగిన నిమ్మల జితేంద్ర చక్కని ప్రతిభ కనబరచడంతో నెల్లూరు జిల్లాలోని రైన్ బో ఉన్నత పాఠశాల లో మంగళవారం నుంచి మూడు రోజులు పాటు జరగనున్న రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ అండర్-14 స్కూల్ గేమ్స్ విభాగంలో జరగనున్న పోటీల లో నిమ్మల జితేంద్ర పాల్గొంటున్నా రని తెలిపారు.ఈమేరకు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన నిమ్మల జితేంద్రను శ్రీతిరుమల సాయి విద్యానికేతన్ మరియు హై స్కూల్ కరస్పాండెంట్ ప్రభుత్వ సరళ కుమారి, రౌతు వెంకటరమణతో పాటు ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం

## న్యాయం చేయండి మహాప్రభో..

**అధికారులకు మొరపెట్టుకున్న దళిత మహిళ**




**పార్వతీపురం, డిసెంబర్ 8,మేజర్‌న్యూస్ :** టిడిపి నాయకుడు దాకేటి గౌరు నాయుడు, వైద్యుడు హరికృష్ణ సాగించిన అన్యాయానికి తన తల్లి పొందూరు విద్యావతి అన్యాయంగా మృతి చెందారని అయినా ఇప్పటి వరకు తమకు న్యాయం జరగలేదని సాలూరు నియోజకవర్గం మక్కువ మండల డి.సిర్లాం గ్రామానికి చెందిన జోష్ణ అనే మహిళ జిల్లా కలెక్టర్ కు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో ఆశ కార్యకర్తగా పనిచేసిన తన తల్లి పట్ల అక్కసుతో స్థానిక టిడిపి నాయకుడు దాకేటి గౌరీ నాయుడు అధికారులకు తప్పుడు ఫిర్యాదు చేయగా వైద్యాధికారి హరికృష్ణ కనీసం దర్యాప్తు చేయకుండా అన్యాయంగా తన తల్లిని విధులు నుండి తొలగించారని వాపోయారు. దీనిపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయగా వారు మళ్లీ విధుల్లో చేర్చుకోమని ఆదేశాలు జారీ చేసినప్పటికీ వైద్యాధికారి హరికృష్ణ నిర్లక్ష్యం చేసి మరోసారి అన్యాయం చేశారని మండిపడ్డారు. చేయని తప్పుకు మనస్థాపం చెందిన తన తల్లి హార్ట్ టాక్ మరణించిందని కన్నీటి పర్యవంతమయ్యారు. అయినా అధికారులు కనికరం లేకుండా ఇప్పటికీ అన్యాయం చేస్తున్నారని తెలిపారు. దీనిపై సాటి మహిళ, మంత్రి గుమ్మడి సంధ్యారాణికి ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదని వాపోయారు. నా తల్లి మరణానికి వైద్యఅధికారులే కారణమని దీనిపై దర్యాప్తు జరిపి తన కుటుంబానికి న్యాయం చేయాలని కలెక్టర్కు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు ఆమె విజ్ఞప్తి చేశారు.

# ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రాంతాల్లో ఆర్థిక సాధికారతకు దారితీస్తున్న బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం

**అరకు, డిసెంబర్ 8,** 2025: భారతదేశంలోని అతిపెద్ద ప్రైవేట్ నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ (NBFC) అయిన బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ (బజాజ్ ఫిన్‌సర్వ్‌లో భాగం), ఈ రోజు అరకు వ్యాలీ మండలంలోని చినలబుడు పంచాయతీ, గొందివలస గ్రామంలో 'అర్థసూత్ర సంభాద్' అనే ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇదే జిల్లాలోని పడేరు మండలంలోని మినిములూరు గ్రామంలో డిసెంబర్ 6న ఇదే తరహా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఈ కార్యక్రమం గ్రామాలు మరియు బ్యాంకింగ్ సేవలు తక్కువగా లభించే ప్రాంతాల్లో ఆర్థిక చేరువను విశాలపరచడం లక్ష్యంగా చేపట్టబడింది. ఆర్బీఐ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించేందుకు చేపట్టిన కార్యక్రమంలో భాగంగా 'అర్థసూత్ర సంభాద్' నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమం ఆర్థిక క్రమశిక్షణ, ఆన్‌లైన్ మోసాల నివారణ మరియు డబ్బు నిర్వహణలో మంచిపద్ధతులపై అవగాహన సృష్టించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమానికి అరకూ మండల ఉపతహసీల్దార్ శ్రీ పంచాది గోవింద్, చినలబుడు పంచాయతీ సర్పంచ్ శ్రీ బి. ఉపేందర్, నాంది ఫౌండేషన్ ప్రతినిధి శ్రీ రాయవరపు వెంకటరావు తదితరులు హాజరయ్యారు. ఈ రోజు అరకు వ్యాలీ మండలం గొందివలస గ్రామంలో బజాజ్ ఫైనాన్స్




లిమిటెడ్ నిర్వహించిన ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం 'అర్థసూత్ర సంభాద్' అనే కార్యక్రమానికి అరకు మండల ఉపతహసీల్దార్ శ్రీ పంచాది గోవింద్, చినలబుడు పంచాయతీ సర్పంచ్ శ్రీ బి. ఉపేందర్, నాంది ఫౌండేషన్ ప్రతినిధి శ్రీ రాయవరపు వెంకటరావు తదితరులు హాజరయ్యారు. సుమారు 75 మంది గొందివలస గ్రామస్థులు పాల్గొన్నారు, వీరిలో ఎక్కువ మంది సున్నిత గిరిజన వర్గాలకు చెందినవారు.

# యువతకు సబ్సిడీపై రుణాలు మంజూరు చేయాలి

### - రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ గురజాపు రాము



**రణస్థలం, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** రజక యువతి యువకులకు సబ్సిడీపై ప్రభుత్వం రుణాలు మంజూరు చేసి ఉపాధి అవకాశాలు కల్పించాలని రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ గురజాపు రాము కోరారు. ఆదివారం జిల్లా కేంద్రం కలెక్టరేట్ కార్యాలయంలో బీసీ కార్పొరేషన్ చైర్మన్లు డైరెక్టర్లకు ఆయా కుల సంఘాల నాయకులతో ఆ శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్ సత్యనారాయణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రజక కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గురజాపు రాము మాట్లాడుతూ రజకులు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా బాగా వెనకబడి ఉన్నారని కావున రజకులకు ఎమ్మెల్యే ఎమ్మెల్సీ అవకాశాలు కల్పించాలని అలాగే జిల్లా అభివృద్ధి రజక కమిటీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వ కార్యాలయాల్లో దోబీ పనులు కై దేవాలయాల్లో ఉద్యోగాలు కాంట్రాక్టర్లు రజకులకే కేటాయించాలని 50 సంవత్సరాలు నిండిన రజక వృత్తిదారులకు వృద్ధాప్య పింఛను మంజూరు చేయాలని దేవాలయాల్లో ఆలయ కమిటీల్లో రజకులకు కమిటీ సభ్యులుగా కల్పించాలని జిల్లా కేంద్రంలో రజక సామాజిక భావనాన్ని ఏర్పాటు చేయాలని అలాగే రజక వృత్తిదారులకు మోపెడ్ వాహనాలను అందించాలని ఆదరణ త్రీపై ప్రభుత్వం అందిస్తున్న వృత్తి పనిముట్లు కొరకై నగదు రూపంలో ఆర్థిక సాయం అందించాలని రజక యువతి యువకులకు మోడ్రన్ యంత్రాలపై ధోబి శిక్షణ కల్పించాలని అలాగే రజకులు ఎంతో వెనుకబడి ఉన్నటువంటి సామాజిక వర్గం కావున రజకులకు ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరుతూ తదితర సమస్యలపై ముఖ్య కార్యదర్శికి వినత పత్రాన్ని డైరెక్టర్ రాము అందజేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు సోపేటి రామారావు ధర్మవరపు శంకర్ దామర్ సింగ్ మహాలక్షము నౌపడ రామారావు తామాడ ప్రసాదు తదితరులు ఉన్నారు.

# వీఆర్వో చేతివాటం: ప్రతి పనికి రేటు నన్నెవరూ ఏం చేయలేరు

**నందిగాం, డిసెంబర్ 08, మేజర్‌న్యూస్:** అక్రమాలు అవినీతి చేసేందుకు ఏ పనైనా ఆయనకు ఇట్టే వసూలు చేయడం వెన్నతో పెట్టిన విద్య ఈయన వసూళ్లకు స్థానికులు బెంబేలెత్తిపోతున్నారు. మండలానికి చెందిన ఓ విఆర్ ఓ తనను ఎవరూ ఏం చేయలేరని ప్రతిదానికి రేటు కట్టి ముక్కు పిండి వసూలు చేస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో జగనన్న కాలనీ మంజూరు విషయంలో ఈ వీఆర్వో చేతివాటం ప్రదర్శించారు ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ఇల్లు



లేని లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు సమయంలో పొజిషన్ సర్టిఫికెట్ కావలసి రావడంతో ఈ వీఆర్వో పంట పండుతుంది. చిన్న వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న తమ వద్ద కూడా ఇంటిపై లోను పెట్టుకోవడం కోసం పొజిషన్ సర్టిపెట్టుకొని వెళితే కొంత నగదును ఇచ్చామని బాధితులు చెప్పుకొచ్చారు. ఇప్పటికీ పొజిషన్ సర్టిఫికెట్ రాకపోవడంతో బాధితులు లబోదిబోమంటున్నారు. ఈ మధ్యకాలంలో కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో జరిగిన ఘటనలో మృతి చెందిన ఓ బాధిత కుటుంబం నుంచి కొంత నగదును ఇస్తే గాని సంతకం చేయనని చెప్పడంతో ఆ బాధిత కుటుంబం నగదును ఇచ్చి సర్టిఫికెట్ను పొందారు. ఇదిలా ఉండగా విశాలాంధ్రలో ఈ అవినీతికి పాల్పడ్డ వ్యక్తి పై వార్త పడిన వెంటనే బాధితు కుటుంబాన్ని ఆశ్రయించి ఎమ్మార్వో దగ్గరకు మీరు వచ్చేటప్పుడు లంచం మా వీఆర్వో తీసుకున్నారా అని మీకు అడిగితే ఎటువంటి డబ్బులు కూడా మేము ఇవ్వలేదని చెప్పండి అని బాధితులకి వి ఆర్ ఓ వేడుకున్నాడు. దీనిపై తహసిల్దారిని వివరణ కోరగా విచారణ జరిపించి తగు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. దీనిపై జిల్లా అధికారులు స్పందించాలని బాధితులు వేడుకుంటున్నారు.

## లోకొండ గ్రామానికి తప్పిన రేషన్ కష్టాలు, గ్రామంలోనే రేషన్ సరుకులు పంపిణీ చేస్తున్న రేషన్ డీలర్స్



హిరమండలం డిసెంబర్ 8 మేజర్ న్యూస్: ఇటీవల సెప్టెంబర్ 30వ తేదీన సూర్య దినపత్రిక తో పాటు పలు పత్రికల్లో వచ్చిన వార్తలకు అధికారుల నుండి విశేష స్పందన లభించి లోకొండ గ్రామానికి రేషన్ డీలర్స్ రేషన్ సరుకులను అందజేస్తున్నందుకు గిరిజన గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ సంబంధిత అధికారులకు రేషన్ డీలర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు

# అర్జీదారుల సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వహించరాదు

### - పి జిఆర్.ఎస్.కు 288 అర్జీలు : జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్



**అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 08, మేజర్‌న్యూస్:** తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో పి జి ఆర్ ఎస్ కు వచ్చే అర్జీదారుల సమస్యలను సంబంధిత అధికారులు వ్యక్తిగతంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి అర్జీదారులు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలని వివిధ శాఖల జిల్లా అధికారులను కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.అర్.ఎస్. కార్యక్రమంలో కలెక్టర్, డి అర్వో వై. సత్యన్నారాయణ రావు లు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి తీసుకున్న అర్జీల గురించి వెంటనే సంబంధిత అదికారులను వివరాలు అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి సత్వరమె చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు అధికారులకు సూచించారు. అనంతరం పరిస్కారం కాని అర్జీల పై సమీక్ష నిర్వహిస్తూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను నిర్ణిత సమయంలో పరిష్కరించాలని ఆమె తెలిపారు. ప్రజలు అందజేసిన ధరఖాస్తుల పరిష్కారానికి అర్జీదారులతో నేరుగా మాట్లాడాలన్నారు. పరిష్కరించిన వినతులను ధరఖాస్తుదారునికి తెలియజేయాలని, పరిష్కారం కాని అర్జీల గూర్చి వారికి అందుకుగల కారణాలు వివరంగా తెలియజేయడం ద్వారా అర్జీలు రీ ఓపెన్ కాకుండా నివారించవచ్చని తెలిపారు. పి జి ఆర్ ఎస్ అర్జీలు జిల్లా అధికారి లాగిన్ లో ఉంటే జిల్లా అధికారి మండల అధికారి లాగిన్ లో ఉంటే మండల అధికారి నేరుగా క్షేత్ర స్థాయి పర్యటనకు వెళ్లి, ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించాలని అధికారులను సూచించారు. ప్రతి శాఖ అధికారి వారి శాఖకు సంబంధించిన అర్జీల పరిష్కార పరిస్థితిని ప్రతిరోజు పర్యవేక్షణ చేసి నిర్ణిత సమయంలో చర్యలు తీసుకోవాలన్నారు, సమర్పించిన అర్జీల సమాచారం కోసం అర్జీదారులు తమ అర్జీల సమాచారం కోసం 1 1 0 0 కాల్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ అర్జీదారులకు సూచించారు. ఈ రోజు కలెక్టరేట్ లో నిర్వహించిన పి.జి.అర్.ఎస్ లో 288 అర్జీలు స్వీకరించడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ జి.రామారావు, డ్వామా, మెప్మా, గృహనిర్మాణ పథక సంచాలకులు పూర్ణిమ దేవి, కె సరోజినీ, శ్రీనివాస్, డి ఈ ఓ జి.అప్పారావు నాయుడు, జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి హైమవతి, జిల్లా ఎక్సయిజ్, రవాణా శాఖ అధికారులు వి సుదీర్, జి మనోహర్, జిల్లా సర్వే మరియు భూ రికార్డుల సహాయ సంచాలకులు గోపాల్ రాజా తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరాలు




**పాడేరు, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ఆరవ రోజులో భాగంగా ఎన్ఎస్ఎస్ దత్తత గ్రామాలలో సోమవారం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అందరూ సచివాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ ఎస్ గంగరాజు మాట్లాడుతూ.... యువత మానవతా విలువలకు కట్టుబడి ఉండాలని, వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ, మీ కెరియర్ ను ఒక ప్రణాళిక ద్వారా ఉన్నత చదువులపై దృష్టి పెట్టాలని సూచించారు. ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సూపర్ సిక్స్ పథకాలను గూర్చి సీనియర్ సిటిజన్స్ కు మరియు, నిరక్షరాస్యత యువతకు అవగాహన కల్పించారు. కేజీబీవీ జూనియర్ కళాశాలలో బాల్యవివాహాలు, బాల బాలికల యొక్క హక్కులు బాధ్యతలు గూర్చి ప్రముఖ లాయర్ టి ప్రసాద్ నాయుడు విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ మోడల్ ఆఫీసర్ జి గౌరీ శంకర్రావు మాట్లాడుతూ ఈరోజు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించి, బాలబాలికులకు బాల్యవివాహాలపై అవగాహన కల్పించి, బాల్య వివాహాలను అరికట్టాలని అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ చంద్రకళ వైస్ ప్రిన్సిపల్ కే ప్రమీల, ఎం రాధా కుమారి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఎంపీ సీఎం రమేష్ తల్లి రత్నమ్మకు ఘన నివాళి



**దేవరాపల్లి, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** కడప జిల్లా పొట్లదుర్తి గ్రామంలో రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్ మాతృమూర్తి దివంగత చింతకుంట రత్నమ్మ ద్వాదశ దిన కర్మ (పెద్దకర్మ) కార్యక్రమం సోమవారం జరిగింది. శాసనసభ్యులు, కార్పొరేషన్ చైర్మన్లు, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు, పలు స్థాయి నాయకులు కార్యక్రమానికి హాజరై రత్నమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. అనంతరం ఎంపీ ని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలియజేస్తూ మనోధైర్యం అందించారు. ఈ దుఃఖ సమయంలో వచ్చి పరామర్శించిన ప్రతి ఒక్కరికీ ఎంపీ సి.ఎం. రమేష్ వారి కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, జిల్లా టీడీపీ అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబు, యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, కార్పొరేషన్ చైర్మన్లు, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, చల్లా తాతయ్యలు, దీవి శంకర్, వారాడ సత్తిబాబు, ఆదిరెడ్డి వెంకటరావు, కొమ్ము శివ తదితరులు పాల్గొన్నారు.

## స్మశానవాటికకు స్థలం మంజూరు చేయండి



పాయకరావుపేట డిసెంబర్ 8 మేజర్ న్యూస్: స్మశానవాటికకు స్థలం లేక ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగించాల్సిందిగా పాయకరావుపేట మండలం నామవరం గ్రామం నకు చెందిన ముస్లిం సోదరులు సోమవారం తహసీల్దార్ కు వినతిపత్రం ద్వారా విజ్ఞప్తి చేసారు. నామవరం గ్రామంలో 45 ముస్లిం కుటుంబాలుగా 150 మంది సభ్యులు ఉన్నట్లు తెలిపారు. పూర్వీకుల నుంచి నామవరం గ్రామం లోనే నివసిస్తున్నామన్నారు.కాని మాకు సరైన కబర్ స్థలం (స్మశాన వాటిక) లేక చాలా ఇబ్బందుల ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. చనిపోయిన వారిని తీసుకుని వెళ్ళేందుకు సరైన మార్గం లేదన్నారు.దహన పరచడానికి స్థలం లేక తీసిన దానిలోనే మరల దహన పరిచే ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయన్నారు.వర్షం పడితే అసలు వెళ్ళడానికి మార్గము లేదని. చాలా ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. తాము ఎదుర్కొంటున్న పరిస్థితులు గుర్తించి మాకు సరైన కబర్ స్థలం (స్మశాన వాటిక) ఇప్పించవలసిందిగా మా ముస్లిం సభ్యులు అలాగే కమిటీ సభ్యులు కోరుచున్నట్లు తెలిపారు.గత కొన్ని సంవత్సరాలుగా చాలా ఇబ్బందులు పడుతున్నామని మా కష్టాలు మా అవేదన అర్ధం చేసుకుని మాకు అందుబాటులో గల స్థలం ఇప్పించవలసినదిగా కోరుచున్నట్లు ముస్లిం సభ్యులు తాసిల్దార్ కు ఇచ్చిన వినతిపత్రం లో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మసీద్ ఏ మదీనా కమిటీ సభ్యులు షేక్ వెంకా సాహెబ్( ప్రెసిడెంట్), షేక్ నాగూర్( సెక్రటరీ), షేక్ షాజహాన్ భాయ్( ట్రెజరర్),షేక్ సత్తార్,షేక్ ఇస్మాయిల్,షేక్ సుభాన్,షేక్ మీరా,షేక్ ఉమర్ అలీషా తదితరులు పాల్గొన్నారు.

# రైతులు, మహిళల భద్రతే లక్ష్యం

**- తంపరమూల చేలకు వీధిదీపాలు ఏర్పాటు చేసిన కర్రి సాయికృష్ణ**



**మునగపాక, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక పరిధిలో రైతులు, మహిళలు రాత్రివేళ చేలకు వెళ్లి తిరిగే సమయంలో ఎదుర్కొంటున్న భద్రతా, చీకటి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ ఇచ్చిన హామీ మేరకు, సొంత నిధులతో 12 మూల సంఘాల పరిధిలో వీధిదీపాల ఏర్పాటు కార్యక్రమాన్ని కొనసాగిస్తూ, ఇప్పటికే ములబందగోడి, పేటకట్టు, ముసిలితల్లి మూల సంఘాల చేల్లో విద్యుత్ దీపాల ఏర్పాటు పూర్తి చేశారు. ఈ ప్రాంతాల్లో వెలుగు విరజిమ్మడంతో రైతులు, మహిళలు సంతోషం వ్యక్తం చేస్తూ సాయికృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు.తంపరమూల సంఘం,పల్లపు కాలువ సంఘాల పరిధిలో కూడా చేల్లో వీధిదీపాల ఏర్పాటు పనులు చేపట్టారు. ఉదయం ప్రారంభమైన పనులను సాయికృష్ణ స్వయంగా పర్యవేక్షిస్తూ, అతి పెద్ద పరిధి కావడంతో రెండు రోజులు సమయం పట్టినా, ప్రతి స్థంభంపై లైట్లు అమర్చేలా చర్యలు తీసుకున్నారు. అనంతరం రైతుల సమక్షంలో స్విచ్ ఆన్ చేసి విద్యుత్ వెలుగులను ప్రారంభించారు, అనంతరం తంపరమూల సంఘం కమిటీ సభ్యులు, రైతులు సాయికృష్ణను సాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పెంటకోట విజయ్, బ్యాంకు అధ్యక్షులు విల్లూరి నరసింగరావు, తంపరమూల సంఘం అధ్యక్షులు శరగడం జగన్, మాజీ సర్పంచ్ టెక్కలి రమణ బాబు, కాండ్రేగుల భాగ్యరాజ్, క్రాంతితో పాటు తంపరమూల సంఘం కమిటీ సభ్యులు,రైతులు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతు భరోసా పిఎం కిసాన్ రావట్లేదు అంటూ స్పందనలో కలెక్టర్ కు ఫిర్యాదు



**పాయకరావుపేట, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం నుంచి అందాల్సిన రైతు భరోసా పిఎం కిసాన్ రావట్లేదు అంటూ పాయకరావుపేట పట్టణానికి చెందిన విసరపు దుర్గా భవాని శంకర్ స్పందనలో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.అరట్లకోట గ్రామంలో 2.50 సెంట్లు పంట భూమి తనకి ఉందని,అయితే ప్రభుత్వం నుంచి అందాల్సిన రైతు భరోసా, పిఎం కిసాన్ అందకపోవడంతో అనేకమార్లు అధికారుల చుట్టూ తిరిగినా ఎవరో పట్టించుకోవడంలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆన్లైన్లో తమ పేరు చూపిస్తున్నప్పటికీ వ్యవసాయ శాఖ ఎ. ఓ. కి తెలియజేసిన ఇదిగో అదిగో అంటూ స్పందించడం లేదని తెలిపారు. అన్ని అర్హతలు ఉన్న తనకి రైతు భరోసా పిఎం కిసాన్ అందే విధంగా సహాయం చేసి పంట భూమి పైన జీవనం సాగిస్తున్న తమ కుటుంబాన్ని ఆదుకోవాల్సిందిగా ఫిర్యాదు పత్రంలో కోరారు.

# డిసిసిబి ఎదుట పిఏసిఎస్ ఉద్యోగుల ఆందోళన



**దేవరాపల్లి, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** సహకార సంఘ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం కోసం మండలంలోని సహకార సంఘ ఉద్యోగులు ఆందోళన చేపట్టారు. స్థానిక డిసిసిబి బ్రాంచ్ వద్ద పి ఏ సి ఎస్ సీఈఓ లతో పాటు సిబ్బంది సోమవారం ధర్నా నిర్వహించారు. జీవో నెంబర్ 36 వెంటనే అమలు చేయాలని, న్యాయమైన కోర్కెలు తీరేవరకు పోరాటం కొనసాగిస్తామని సహకార సంఘ ఉద్యోగులు తెలిపారు. 2019 తర్వాత జాయిన్ అయిన ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, పదవి విరమణ వయసు 62 సంవత్సరాలకు పెంచాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు దశలవారీగా ఉద్యమం ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో పలు డిమాండ్లతో నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని దేవరాపల్లి, ఎం. అలమండ, కలిగొట్ల పిఏసిఎస్ సీఈవోలు, సిబ్బంది పాల్గొన్నారు.

## రెవెన్యూ డివిజన్ మార్పుపై మునగపాక లో రిలే నిరాహార దీక్షలు




**మునగపాక, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక గ్రామంలో రిలే నిరాహార దీక్షలో ఒంపోలు తిమ్మరాజుపేట గ్రామ ప్రజలు సోమవారం రిలే నిరాహార దీక్షలో కూర్చున్నారు,మాజీ మంత్రి,అనకాపల్లి జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్, అనకాపల్లి పార్లమెంట్ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్,ఎలమంచిలి నియోజకవర్గం సమన్వయకర్త కరణం ధర్మశ్రీ లు అతిథిగా పాల్గొని మాట్లాడుతూఈ కార్యక్రమానికి పార్టీలకతీతంగా పిలుపునివ్వడం జరిగిందిని,అనకాపల్లి జిల్లాలో ఎలమంచిలి నియోజకవర్గంలో ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం కుట్రలు చేస్తూ ఎలమంచిలి నియోజకవర్గాన్ని అనకాపల్లి రెవెన్యూ డివిజన్లో తొలగిస్తూ ఎలమంచిలి నియోజకవర్గంలో ఉన్న పరిధిలో నాలుగు మండలాలను కొత్తగా ఏర్పాటు చేసిన నక్కపల్లి రెవెన్యూ డివిజన్లో కలపడం ప్రజలందరికీ బాధాకర విషయం అని అన్నారు ఈ ఉద్యమాన్ని ప్రజలందరికీ చైతన్యం పరుస్తూ రిలే నిరాహార దీక్ష మునగపాక మండలం మునగపాక గ్రామంలో పెట్టడం జరిగింది, ముందుగా మహాత్మా గాంధీ, వైయస్ రాజశేఖర్ రెడ్డి, విగ్రహానికి పూలమాల వేసి ఆ తర్వాత రిలే నిరాహార దీక్షలో కూర్చున్నారు, మండలవైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చినాయుడు, జడ్పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ, నాలుగు మండలాల జడ్పిటిసిలు, సర్పంచులు, దిమ్మల అప్పారావు, బొడ్డేడ శ్రీనివాసరావు, బిసెట్టి గంగ అప్పలనాయుడు, సుందరపు తాతాజీ, ఆడారి త్రిమూర్తులు, దొడ్డి వరహ, ఎంపీటీసీలు, మొల్లేటి నారాయణరావు, మల్ల కాశి సురేష్, కాండ్రేగుల కిరణ్, బొడ్డేడ బుజ్జి, పథకం శెట్టి రామ జోగినాయుడు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# పాఠశాల పనితీరు మరియు మధ్యాహ్నం భోజనం పరిశీలించిన ఎం.ఇ.ఓ. కె.చంద్రమౌళి

**ఎల్ ఎన్ పేట, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** లక్ష్మీ నర్సు పేట గ్రామానికి చెందిన మోడల్ ప్రాథమిక పాఠశాల నందు మండల విద్యాశాఖ అధికారి కె.చంద్రమౌళి మధ్యాహ్నం భోజనం మరియు పాఠశాల పనితీరు ను పరిశీలించి సంతృప్తి ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.రమాదేవి,దివ్యాంగ ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకుడు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, సామాజిక వేత్త లయన్.డా.ఎం.కె.మిశ్రో,సి.ఆర్.పి. ఎస్.అచ్యుతరావు, ఉపాధ్యాయులు ఎన్.రామరావు,పి.లక్ష్మణరావుబీ టి.ఉపేంద్ర లు పాల్గొన్నారు.



## క్రీడలతోనే మానసిక ఉల్లాసం గసభ సర్పంచ్ సునీత..




**డుంబ్రిగుడ, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** క్రీడలతోనే మానసిక ఉల్లాసమని గసభ సర్పంచ్ పాంగి. సునీత అన్నారు. మండలంలోని గసభ పంచాయితీ మొర్రిగూడ గ్రామంలో శ్రీ గంగమ్మ తల్లి గ్రామ దేవత పండగను పురస్కరించుకొని సోమవారం వాలీబాల్ టోర్నమెంట్ ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి యువత చదువుతోపాటు క్రీడల్లో కూడా నైపుణ్యం పెంపొందించుకోవాలన్నారు. నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో గసభ పంచాయతీ పరిధిలోని గల క్రీడాకారులు పాల్గొని వారి ప్రతిభను చక్కగా ప్రదర్శించి గెలుపొందిన జట్లకు మంగళవారం బహుమతులు ఇవ్వడం జరుగుతుందని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో గసభ పంచాయితీ మాజీ సర్పంచ్ పాంగి సురేష్ కుమార్, వార్డు మెంబర్స్ సత్యనారాయణ, రాజ్ కుమార్, ఆనంద్ రావు, పీసా అధ్యక్ష, కార్యదర్శులు భాస్కరరావు, రామేజీరావు, మొర్రిగూడ పాఠశాల చైర్మన్ రంజిత్ కుమార్, గ్రామ పెద్దలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## కాళహస్తిలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



**నరసన్నపేట, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి కుటుంబ సమేతంగా శ్రీకాళహస్తీశ్వర స్వామివారిని సోమవారం దర్శించుకున్నారు. దక్షిణ కైలాసంగా ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తిలో స్వయంభువుగా వెలసిన జ్ఞానప్రసూనాంబ సహిత శ్రీకాళహస్తీశ్వర స్వామివారిని కుటుంబ సమేతంగా ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం వేద పండితులతో ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలను అందుకున్నారు.

## చోడపల్లి శ్రీ చోడమాంబిక అమ్మవారి ఆలయంలో రెండు కేజీలు వెండి చోరీ




**అచ్చుతాపురం, డీసంబర్ 8, మేజర్‌న్యూస్:** మండలంలో చోడపల్లి గ్రామంలో పేరుగాంచిన శ్రీ చోడమాంబిక అమ్మవారి ఆలయంలో రెండు కేజీలు విలువైన వెండి కత్తి మరియు అమ్మవారు సంబంధించి 10 పట్టుచీరలు గుర్తుతెలియని వ్యక్తులు ఆదివారం రాత్రి గేటు తాళాలు ఇరగకొట్టుకొని అమ్మవారు గుడిలో ప్రవేశించి చోరీ చేసిన సంఘటన చోడపల్లి గ్రామంలో చోటుచేసుకుంది దీనిపై ఆలయ కమిటీ సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు ఈ ఫిర్యాదుతో పోలీస్ సిబ్బంది మరియు క్లూస్ టీం వచ్చి దొంగతనం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు.

## బాధిత రైతులకు నష్టపరిహారం చెల్లిస్తాం!



**అరకులోయ, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** వరి కుప్పల దగ్ధం సంఘటనతో నష్టపోయిన గిరిజన రైతులకు పరిహారం చెల్లిస్తామని ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్, నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ఎస్. దొన్నుదొర తెలిపారు. మండలంలోని మాడగడ పంచాయతీకి చెందిన కురడగుడ గ్రామంలో ఈనెల7వ తేదీ ఆదివారం సాయంత్రం ప్రమాదవశాత్తు గిరిజన రైతుల ధాన్యం కుప్పలు కాలిపోయి బూడిదయ్యాయి. దీంతో ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్,నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ఎస్. దొన్నుదొర కురడగుడ గ్రామాన్ని సోమవారం సందర్శించి దగ్ధమైన వరి కుప్పలను పరిశీలించారు. ఆ తర్వాత ఆయన బాధిత గిరిజన రైతులు కొర్రా. చందర రావు, కొర్రా. లచ్చన్న, వంతల. సీతన్నలను పరామర్శించారు. ఏడాది కాలం పాటు కాయకష్టం చేసి వరి పండించిన గిరిజన రైతులు వరి కుప్పలు కాలిపోయి బూడిద కావడంతో దిక్కుతోచని స్థితిలో పడిపోయి ఆందోళన చెందుతున్న దృష్ట్యా ఆ బాధితులను ఆదుకుంటామని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా స్థానిక వ్యవసాయ శాఖ అధికారులతో ఆయన ఫోన్ లో మాట్లాడుతూ వరికుప్పలు దగ్ధమైన సంఘటనతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నష్టపరిహారం మంజూరు చేయాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ను కోరుతామన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు అగ్నికి ఆహుతి కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు ఎస్. దొన్నుదొర విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ టిడిపి అధ్యక్షుడు శెట్టి. బాబురావు,మాజీ ఎంపీటీసీ కిల్లో. కుమార్, క్లస్టర్ ఇంచార్జి కొర్రా. నాగరాజు, మాడగడ గ్రామ కమిటీ అధ్యక్షులు కొర్రా. సుబ్బారావు, మాజీ సూపర్ ఎంపీటీసీ వంతల. వెంకట్రావు, టిఎన్ఎస్ఎఫ్ అరకులోయ నియోజకవర్గ అధ్యక్షుడు పెట్టెలి. బాలుదొర తదితరులు పాల్గొన్నారు.

## ఏసుక్రీస్తు బోధనలు అందరికీ అనుసరణీయం



**ఆమదాలవలస, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** ఏసుక్రీస్తు బోధనలు అందరికీ అనుసరణీయమని పియుసి చైర్మన్, ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలసలో నిర్వహించు ఐక్య క్రిస్మస్ వేడుకల్లో సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని మతాల సారాంశం ఒకటేనని, ఇతరులకు సహాయం కావడంలో ప్రతి ఒక్కరూ ముందుండాలని అన్నారు. యేసు సూచించిన మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని తెలిపారు. శాంతి, ప్రేమ, సౌభ్రాతృత్వం వంటి క్రిస్మస్ సందేశాలను అందరికీ చేరవేసేలా పనిచేయాలని పేర్కొన్నారు. సమాజ అభివృద్ధిలో క్రైస్తవ సంఘం పాత్ర విశేషమని, అందరి మద్దతుతో ప్రాంత అభివృద్ధి కొనసాగిస్తామని తెలిపారు. అనంతరం పేదలకు దుస్తులను పంపిణీ చేశారు. క్రిస్మస్ వేడుకల కేక్ ను కట్ చేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, పట్టణ టిడిపి అధ్యక్షులు సంపద రావు మురళి, బోర గోవిందరావు, మొదలవలస రమేష్, పలువురు పాస్టర్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కొణతాల ప్రజా దర్బార్ విజయవంతం



**అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** స్థానిక గుండాల జంక్షన్ ఎస్ ఆర్ శంకరన్ ఆఫీస్ లో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి ప్రజా దర్బార్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ప్రభుత్వ అధికారులతో చేపట్టారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి పట్టణానికి చెందిన 5 జీవీఎంసీ వార్డుల (80,81,82,83,84) ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే కొణతాలకు విన్నవించగానే సామరస్యంగా స్పందించి అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే కొణతాల మాట్లాడుతూ అధికారులతో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాల విషయంలో ప్రజలకు అధికారులు ఏ విధంగా సహాయపడగలరు అని ఉద్దేశంతో అర్జీలు స్వీకరించడం జరిగిందని, ఇందులో ప్రజల సుమారుగా 138 మంది ప్రత్యక్షంగా మరియు మరికొన్ని ప్రభుత్వ విధానాల మీద కొన్ని అర్జీలు వచ్చాయని అన్నారు. ఇందులో ఎక్కువ భాగం గత ప్రభుత్వంలో ఎదుర్కొన్నటువంటి సమస్యలు ఉన్నాయని, ఇల్లస్థలాలు మంజూరు చేస్తామని ఎక్కువ మొత్తంలో డబ్బును కట్టించుకొని పరిష్కారం లేకుండా ఆపేశారని ఇల్లు మంజూరు చేసి కూడా క్యాన్సిల్ చేసి వేరే వాళ్ళకి ఇవ్వడం జరిగిందని, ఎక్కువగా టిట్కో హౌసింగ్ లోనే ఇటువంటివి సమస్యలు ఉన్నాయని, హుధూత్ హౌసింగ్ లో కూడా బిల్డింగ్ పూర్తయినప్పటికీ ఇప్పటివరకు అంద చేయలేదని అన్నారు. కొత్త పెన్షన్ల, వితంతు పెన్షన్ల, ఇండ్ల స్థలాల గురించి అంద చేయలేదనిఎక్కువగా అర్జీలు రావడం జరిగింది అన్నారు. వీటి గురించి పరిశీలించి ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని, కొత్త పెన్షన్లు మంజూరు చేయడం ఇళ్ల స్థలాలు మంజూరు చేయడం అవసరం ఉందని ప్రభుత్వం ప్రకటించిన వెంటనే వీళ్ళందరికీ ఆన్లైన్ ద్వారా పెన్షన్లు, ఇల్లులు స్థలాలు మంజూరు చేస్తామని, వీటి గురించి ముఖ్యమంత్రి కి ఉప ముఖ్యమంత్రి కి తెలియజేస్తామని మరియు గ్రామీణ ప్రాంతాలకు 2 సెంట్లు, పట్టణ ప్రాంతానికి 3 సెంట్లు ఇవ్వాలని ప్రతిపాదనతో ఉన్నారని అన్నారు. అనకాపల్లి పట్టణంలో ప్రధాన సమస్యగా విజయరామరాజుపేట ఏఎంసి కాలనీలో జి ం2 గా నిర్మాణం జరిగిందని, వాళ్లకి ఇంటి పన్ను గాని ఇంటి రిజిస్ట్రేషన్ లేవని, అలాగే మరో ప్రధాన సమస్యగా గాంధీనగర్ అంజయ్య కాలనీ 50 సంవత్సరాల కిందట మంజూరైన కోలనీగా వాటికి కూడా రిజిస్ట్రేషన్, ఇంటి పన్నులు లేవని అని అర్జీలు పెట్టుకోవడం జరిగిందని, దీన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించే విధంగా అడుగుతామని అన్నారు. అలాగే వివిధ ప్రాంతాల్లో డ్రైనేజీలు, రోడ్ల కోసం అర్జీలు పెట్టడం జరిగిందని, ఇప్పటివరకు 40 కోట్ల రూపాయలతో అనకాపల్లి పరిధిలో అభివృద్ధి జరిగిందని, అలాగే రావుగోపాలరావు కలాక్షేత్రం 3.5 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నామని, రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియం కూడా 2 కోట్ల రూపాయలతో పనులు జరుగుతున్నాయని మూడు మాసాల్లో పూర్తిగా అందుబాటులోకి వస్తున్నాయని అన్నారు. అనకాపల్లికి మంచి పార్క్ అవసరమని, పార్కులన్నీ అభివృద్ధి చేసే విధంగా 1 కోటి రూపాయలు నిధులు మంజూరు అయ్యాయి అని, అలాగే కొత్తూరులో 4.5 కోట్ల రూపాయలతో అతిపెద్ద పార్కు నిర్మిస్తున్నామని, అనకాపల్లి మెయిన్ జంక్షన్లు వద్ద అభివృద్ధి చేసే విధంగా చర్యలు సాగుతున్నాయని, ఇలాగే ఇటువంటి కార్యక్రమంలో ప్రతి నెలకు ఒకసారి నేను పాల్గొంటానని, మండలాల వారీగా ఒక్కొక్క రోజు కేటాయించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జోనల్ కమిషనర్ చక్రవర్తి మరియు అన్ని విభాగాల గవర్నమెంట్ అధికారులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన నిర్వాహకులపై రాజకీయం తగదు



**మునగపాక, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** మండలంలోని వాడ్రాపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో మధ్యాహ్న భోజన పథకంపై కొందరు నాయకులు రాజకీయం చేయడం సరి కాదని కొందరు గ్రామ పెద్దలు పేర్కొన్నారు . కొంత మంది నాయకులు పనిగట్టుకొని మరీ మధ్యాహ్న భోజన పథకంపై తప్పుడు ఆరోపణలు చేయిస్తున్నారని ఆరోపించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం లో కొంతమంది కుట్రపన్ని అక్కడ విధులలో ఉన్న వారిని తొలగించి తమకు చెందిన వారికి ఆ ఉద్యోగాలను అమ్ముకోవడానికి చూస్తున్నారని ఇది రాజకీయాలు చేసే ప్రదేశం కాదు అని రాజకీయ నాయకులు ఇలాంటి చవకబారు పనులకు దూరంగా ఉండాలి అని కొంతమంది గ్రామ పెద్దలు పేర్కొన్నారు. దీనికి దీటుగా స్కూలులో పిల్లలు అందరూ భోజనాలు చాలా బాగున్నాయి అని చెప్పడం చాలా ఆనందంగా వుందని ఆ ఉద్యోగులు ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

# రిబెస్ట్ రిబ్బన్స్ 11వ వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకుంది




**అచ్యుతాపురం, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** 2025 రిబస్ట్ రిబ్బన్స్ ఈ రోజు తన 11వ వార్షికోత్సవాన్ని జరుపుకుంది. ఎగుమతి ఆర్డర్లపై ప్రపంచ మార్కెట్ ప్రభావం ఉన్నప్పటికీ, సంస్థ ఉద్యోగులు, సమాజం మరియు భవిష్యత్ అభివృద్ధి పట్ల తన అంకితభావాన్ని మరోసారి ప్రదర్శించింది. గత సంవత్సరం సంస్థ తన 10వ వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకుని, ఎగుమతులు, ఉపాధి అభివృద్ధి మరియు సామాజిక సేవలో చేసిన విజయాలను గుర్తించింది. ఈ సంవత్సరం అంతర్జాతీయ సుంకాల ప్రభావం వల్ల వాణిజ్య రంగంలో సవాళ్లు ఉన్నప్పటికీ, రిబెస్ట్ రిబ్బన్స్ ఉద్యోగుల గౌరవం మరియు గుర్తింపునకు ప్రాధాన్యమిస్తున్నది. "మార్కెట్ ఎత్తుపల్లాలు సాధారణమే కానీ మా ఉద్యోగులపై ఉన్న నిబద్ధత మాత్రం స్థిరంగా ఉంటుంది. 11వ వార్షికోత్సవం మనకు ధైర్యం, ఐక్యత మరియు నమ్మకం ఎంత ముఖ్యమో గుర్తు చేస్తుంది. రిబెస్ట్ రిబ్బన్స్ మేనేజ్మెంట్ అంతర్జాతీయ వాణిజ్య మార్పుల కారణంగా ప్రస్తుతం ఎగుమతుల్లో తగ్గుదల కనిపిస్తున్నప్పటికీ, రిబెస్ట్ రిబ్బన్స్: కొత్త మార్కెట్లను అన్వేషిస్తోంది, దేశీయ అవకాశాలను పెంచుతోంది, మరియు ఉత్పత్తి సామర్థ్యాన్ని మెరుగుపరుస్తోంది. సమాజానికి మద్దతు కొనసాగుతోంది. 10 మరియు 5 సంవత్సరాలు సర్వీస్ అలవెన్సు ఉద్యోగ సంక్షేమ కార్యక్రమాలు, నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు ఎటువంటి అంతరాయం లేకుండా కొనసాగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వానికి పరిశ్రమాభివృద్ధికి అందిస్తున్న మద్దతుకు సంస్థ కృతజ్ఞతలు తెలిపింది. రిబెస్ట్ రిబ్బన్స్, మార్కెట్ పరిస్థితులు త్వరలో మెరుగుపడతాయని నమ్ముతూ, ఈరోజు చేస్తున్న ధైర్యం రేపటి పెద్ద విజయాలకు దారితీస్తుంది అని విశ్వసిస్తోంది.

# వెంకటాపురంలో ఘనంగా కృష్ణదేవరాయ సంక్షేమ భరోసా కేంద్రాల ఆత్మీయ కలయిక



**అచ్చుతాపురం, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా ఎలమంచిలి నియోజకవర్గం వెంకటాపురం జంక్షన్ వద్ద శ్రీకృష్ణదేవరాయ సంక్షేమ భరోసా కేంద్రం వద్ద శ్రీకృష్ణదేవరాయ సంక్షేమ భరోసా కేంద్రాలు వ్యవస్థాపకులు కర్రి వెంకట రమణ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది ఈ ఆత్మీయ కలయికకి వివిధ ప్రాంతాల నుండి భరోసా సంఘం కన్వీనర్లు, సంఘం సభ్యులు హాజరయ్యారు ఈ సందర్భంగా భరోసా కేంద్రాల వ్యవస్థాపకులు కర్రి వెంకటరమణ మాట్లాడుతూ ప్రతి గ్రామానికి శ్రీ కృష్ణదేవరాయ సంక్షేమ భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి వాటి ద్వారా గ్రామాలలో ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి ఉన్న సభ్యులను సమీకరించి, బోధించి వారి సంక్షేమానికి కృషి చేయడం జరుగుతుందని సమాజానికి ప్రతి ఒక్కరూ ఎంతో కొంత మంచి చేయాలని ,మంచి సమాజం నిర్మాణానికి కృషి చేయాలని కోరారు కావున ప్రతి ఒక్కరు ఈ భరోసా సంఘాలలో సభ్యత్వం తీసుకుని ఐక్యతతో ఉంటే సంక్షేమ ఫలాలు పొందుటకు అవకాశం ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమానికి భరోసా కేంద్రాల చైర్మన్ బలిరెడ్డి అప్పారావు ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల రాధారంగ మిత్ర మండలి అధ్యక్షులు బుల్లెట్ ధర్మారావు , విన్నకోట సుబ్బారావు ప్రకాష్ జేఏసీ నాయకులు గొర్లె కృష్ణ ,ద్వారపురెడ్డి నాగేశ్వరరావు గోవింద్ ,గెంజి రామకృష్ణ గణేష్ వీరబాబు ,హరీష్ , మహిళా సంఘాల నాయకురాళ్ళు గళ్ళా అమ్మాజీ దాసరి జయలక్ష్మి సతివాడ జ్యోతి గొంతిన సత్యవతి స్వప్న లంక లత వివిధ గ్రామాల భరోసా సంఘం సభ్యులు హాజరయ్యారులి

# సహకార సంఘ సిబ్బంది ఆందోళన




**రావికమతం, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** స్థానిక జిల్లా సహకార కేంద్ర బ్యాంకు పరిధిలో ఉన్న ఆరు సహకార సంఘాల సిబ్బంది సోమవారం బ్యాంకు ఎదుట నిరసన తెలిపారు. ప్రతి ఐదు సంవత్సరాలకి ఒకసారి వేతనాలు సవరించాలని, చట్ట ప్రకారం గ్రాడ్యూటీ పెంచాలని, వయోపరిమితి 62 ఏళ్లకు పెంచాలని, ఆరోగ్య బీమా 5 లక్షల రూపాయలు కల్పించాలని, 2019-2024 మధ్య వేతన సవరణ చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఈ డిమాండ్ తో కూడిన వినతిపత్రాన్ని బ్రాంచ్ మేనేజర్ నారాయణమూర్తికి అందజేశారు. తమ డిమాండ్లపై సానుకూలంగా స్పందించని పక్షంలో ఉద్యమ బాట పడతామని హెచ్చరించారు. మేడివాడ, కొత్తకోట, చినపాచిల, తురకలపూడి పొట్టిదోర పాలెం సహకార సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**అచ్చుతాపురం, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలం పూడిమడక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. 2002-03 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన 15మంది విద్యార్థులు రాంబిల్లి మండలం లోవపాలెం గ్రామంలో ఒకరినొకరు కలుసుకుని ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. విద్యార్థులు అప్పటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆప్యాయంగా నాడు చదువుకున్న రోజులను గుర్తుకు తెచ్చుకొని ఒకరినొకరు తమ యొక్క ఆనందాన్ని పంచుకున్నారు. ఒక్కొక్కరి జీవన స్థితిగతులు మరొకరు తెలుసుకొని వారి వారి స్థాయిలను బట్టి వారి యొక్క ఆప్యాయతలను పంచుకున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు కుశల ప్రశ్నలు, జోకులతో చిన్నతనాన్ని నెమరు వేసుకుని సంతోషంగా గెట్ టుగెదర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూడిమడక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# రాధా రంగా మిత్రమండలి అనకాపల్లి జిల్లా అధ్యక్షురాలిగా వాణిశ్రీ నియామకం



**అచ్చుతాపురం, డీసంబర్ 8, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా ఎలమంచిలి నియోజకవర్గం వెంకటాపురం జంక్షన్ వద్ద జరిగిన రాధారంగ మిత్ర మండలి ఆత్మీయలి సమావేశంలో రాధా రంగా మిత్రమండలి ఆంధ్ర తెలంగాణ అధ్యక్షులు బుల్లెట్ ధర్మారావు గారు అనకాపల్లి జిల్లా కు రాధా రంగా మిత్రమండలి మహిళా కమిటీలు నియమించారు ఈ మహిళా కమిటీలలో జిల్లా అధ్యక్షురాలుగా వాణిశ్రీని గాజువాక అధ్యక్షురాలుగా అమ్మాజీ ని ఉపాధ్యక్షురాలుగా సతివాడ జ్యోతి ని,స్వప్న ని ,లత ని, సత్య , మంగ తల్లి గారిని లక్ష్మి ని నియమించి వారికి నియామక పత్రాలు అందజేసిరి ఈరోజు నుండి వంగవీటి మోహన్ రంగా గారి ఆశయ సాధన కోసం బడుగు బలహీన వర్గాల వారి సంక్షేమానికి కృషి చేయాలని తెలిపారు ఈ సందర్భంగా మహిళలు భారీ సంఖ్యలో హాజరైతిరి జిల్లా అధ్యక్షురాలుగా నియమించబడ్డ వాణిశ్రీ మాట్లాడుతూ ఇప్పటినుండి మహిళల సంక్షేమమే ధ్యేయంగా వారి అభ్యున్నతికి వారి సంక్షేమానికి కృషి చేస్తానని నాపై నమ్మకంతో ఈ బాధ్యతల అప్పజెప్పిన రాధా రంగా మిత్రమండలి అధ్యక్షులు బుల్లెట్ ధర్మారావు గారికి ధన్యవాదాలు తెలిపారు ధర్మ రావు గారు మాట్లాడుతూ కృష్ణా జిల్లాకు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహన్ రంగా పేరు పెట్టాలని కోరారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ కృష్ణదేవరాయ సంక్షేమ భరోసా కేంద్రాల చైర్మన్ బలిరెడ్డి అప్పారావుని వ్యవస్థాపకులు కర్రి వెంకటరమణని ఆహ్వానించారు రాధా రంగా మిత్రమండలి అధ్యక్షులు బుల్లెట్ ధర్మారావు ని కార్యదర్శి విన్నకోట సుబ్బారావు ని మహిళా మండలి నాయకురాలు గల్లా అమ్మాజీ ని దాసరి జయలక్ష్మి ని సతివాడ జ్యోతి ని ఘనంగా సన్మానించారు

# 10న ఉమ్మడి విశాఖ అండర్ 17 క్రికెట్ బాలబాలికల జట్ల ఎంపిక

## - ఉమ్మడి విశాఖ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి నాగేశ్వరరావు

**అనకాపల్లి, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీన ఉమ్మడి విశాఖపట్నం జిల్లా అండర్ 17 క్రికెట్ బాలబాలికల జట్ల ఎంపికలు నిర్వహించనున్నామని ఉమ్మడి విశాఖపట్నం జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి టి నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. అండర్ 17 క్రికెట్ బాలుర సెలక్షన్స్ స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో అలాగే బాలికల సెలక్షన్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొప్పాకలో నిర్వహించబడునని అన్నారు. ఈ క్రికెట్ ఎంపికలు డిసెంబర్ 10వ తేదీ ఉదయం 9 గంటలకు ఆయా క్రీడా మైదానాలలో నిర్వహించబడునని కావున క్రీడాకారులందరూ గమనించవలసిందిగా నాగేశ్వరావు కోరారు.

## క్రీడలతో విద్యార్థులకు మంచి భవిష్యత్తు



**– 69వ అంతర పాఠశాల గ్రిగ్స్ క్రీడాపోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే**

**ఆమదాలవలస, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** క్రీడలతో విద్యార్థులకు మంచి భవిష్యత్తు లభిస్తుందని రాష్ట్ర పీయూసీ చైర్మన్, ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. ఆముదాలవలస పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో 69వ అంతర పాఠశాలల బాల, బాలికల గ్రిగ్స్ క్రీడా పోటీలను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి, ఆరోగ్యవంతమైన జీవనశైలి, సమగ్రమైన వ్యక్తిత్వ వికాసానికి క్రీడలు ఎంతో తోడ్పడతాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. పోటీల్లో వివిధ పాఠశాలలకు చెందిన వందలాది మంది బాల, బాలికలు పాల్గొంటుండగా, నిర్వాహకులు క్రీడల విజయవంతమైన నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, నారాయణపురం ఆనకట్ట చైర్మన్ సనపల డిల్లేశ్వరరావు, మొదలవలస రమేష్, బోర గోవిందరావు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మెట్టూరు బిట్ 2పాఠశాల కు బూర్లె విరాళం



**కొత్తూరు,** డిశంబర్ 08(మేజర్ న్యూస్) కొత్తూరు మండలం మెట్టూరు బిట్ 2 మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి వైసీపీ నేత బూర్లె శ్రీనివాసరావు తన తండ్రి కీర్తి శేషులు బూర్లె రాంమూర్తి జ్ఞాపకానికి పదివేల రూపాయలు విరాళం గా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గేదెల వెంకటరమణ కు అందజేశారు. గతంలో పాఠశాల పరిశీలించి అభివృద్ధి కోసం విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు చేస్తున్న కృషికి శ్రీనివాస్ అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యయు లు విద్యార్థులు తల్లిదండ్రులు హాజరయ్యారు.

# ఆమె నేత్రాలు సజీవం

**శ్రీకాకుళం, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** కుశలపురం గ్రామం (ఎచ్చెర్ల) కి చెందిన అన్నెపు. సరస్వతి 80సంవత్సరాలు మృతి చెందారు. వారి నేత్రాలను దానం చేయాలని కుటుంబ సభ్యులు నిర్ణయించుకున్నారు. (వి. పద్మావతి, బి. నాగలక్ష్మి, వి. లిఖిత) వారి కుటుంబ సభ్యులు రెడ్ క్రాస్ చైర్మన్ జగన్మోహనరావు గారికి తెలియజేసారు. మగటపల్లి కళ్యాణ్ నేత్ర సేకరణ కేంద్రం ఐ టెక్నీషియన్ పూతి .సుజాత, ఉమా శంకర్ ల



ద్వారా ఆమె కార్నియాలు సేకరించి విశాఖపట్నంలోని ఎల్.వి.ప్రసాద్ నేత్ర సేకరణ కేంద్రానికి అందజేశారు. వారి మృతికి సంతాపం తెలియజేస్తూ దాత కుటుంబ సభ్యులను రెడ్ క్రాస్ చైర్మన్ జగన్మోహనరావు,సెక్రటరీ బి.మల్లేశ్వరరావు గారు, ట్రెజరర్ కె.దుర్గా శ్రీనివాస్ గారు మరియు ఇతర సభ్యులు అభినందించారు. ప్రస్తుత కాలంలో నేత్రదానం పై అవగాహన,చైతన్యం ప్రజల్లో బాగా పెరుగుతుందని, ఈ విధంగా నేత్రదానం ద్వారా మరొకరికి ఈ ప్రపంచాన్ని చూసే అవకాశం కలుగుతుందని, అంధత్వ రహిత సమాజ స్థాపనకు యువత,ప్రజలు కృషి చేయాలని అన్నారు.నేత్ర దానం చేయాలనుకునే వాళ్ళు 78426 99321 నంబరుకు కాల్ చేయాలని కోరారు.

## ఈనెల 12న జరగబోవు ధర్నాను విజయవంతం చేయండి



**పలాస, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** ఈనెల 12న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరగబోవు ధర్నాను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్ గణపతి కోరారు.ఈ మేరకు కాశీబుగ్గ ఐసిడిఎస్ కార్యాలయంలో సోమవారం పిఓ పార్వతి కు ధర్నా నోటీసును అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనాలు ఇవ్వాలని, అన్ని మినీ సెంటర్ లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, కోరారు.నాణ్యమైన సెల్ ఫోన్లు ఇవ్వాలని, యాప్ లు అన్ని ఒకే యాప్ గా చేయాలని డిమాండ్ చేశారు.అంగన్వాడి కార్యకర్తల సమస్యలను తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ అధ్యక్షులు బి సునీత,నాయకులు డి సునీత,ఆర్ అప్పల నరసమ్మ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు ఇక ఉదయం పోషకాహారం

**: ఎమ్మెల్యే గొండు శంకర్**



**శ్రీకాకుళం, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థుల ఉదయపు ఆకలిని తీర్చేందుకు అక్షయ పాత్ర ఫౌండేషన్ చేపట్టిన 'ఉదయం పోషకాహార కార్యక్రమం' అభినందనీయమని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ కొనియాడారు. సోమవారం కిష్టప్ప పేట జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ఈ కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, చాలామంది పిల్లలు ఉదయం అల్పాహారం తినకుండా పాఠశాలకు వస్తున్నారని, వారి కోసం అక్షయ పాత్ర పౌష్టికాహారాన్ని అందించడం శుభపరిణామమని అన్నారు. అనంతరం స్వయంగా విద్యార్థులకు పోషకాహారాన్ని (చిరుధాన్యాలతో చేసిన చిక్కీలు, వేరుశెనగలు, ప్రోటీన్ బార్) పంపిణీ చేశారు. శ్రీకాకుళం, గార మండలాల్లోని దాదాపు 14,000 మంది విద్యార్థులకు దీనివల్ల మేలు జరుగుతుంది. వారంలో 3 రోజులు (మంగళ, గురు, శనివారాల్లో) స్కూల్ అసెంబ్లీ తర్వాత ఈ ఆహారాన్ని అందిస్తారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాస రావు, ఎం.ఈ.ఓలు నక్క రామకృష్ణ, మురళి కృష్ణ, హెచ్.ఎం సాయి సంధ్య, సర్పంచ్ సత్యవతి, అక్షయపాత్ర రీజినల్ మేనేజర్ రామ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రతిష్టను మంటగలిపిన కేంద్రమంత్రి

**– వైసిపి సమన్వయకర్త చింతాడ రవికుమార్**



**ఆమదాలవలస, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** జిల్లా ప్రజలు ఎంతో నమ్మకంతో కింజరాపు కుటుంబానికి అధికారం కట్టబెడితే దేశ ప్రతిష్టను మంటగలిపే విధంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు వ్యవహరించిన తీరుతో విమానయాన పాతాళానికి పడిపోయిందని ఆమదాలవలస వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ అన్నారు. ఆమదాలవలలో సోమవారం తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లా ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా మంత్రి తీరు ఉందని, దీంతో జిల్లా ప్రతిష్టతో పాటు ప్రపంచ దేశాల ముందు భారత ఖ్యాతి కూడా దిగజారిందని విమర్శించారు. డిజిసిఐ నిబంధనలతో ఎఫ్డిటిఎల్ రూల్స్ ను నవంబరు ఒకటి నుంచి పైలెట్ల రెస్ట్ విధానం అమలు జరుగుతుందని తెలిసి కూడా ఇండిగో యాజమాన్యంతో సమీక్షించకపోవడం చూస్తుంటే ఆ శాఖ పట్ల కనీస అవగాహన లేదని తెలుస్తుందన్నారు. విమానామంత్రి రీల్స్ పై ఉన్న శ్రద్ధ శాఖపై లేదని విమర్శించారు. ఇండిగో సంక్షోభంతో ప్రధానమంత్రి హై లెవెల్ మీటింగుకి సంబంధిత శాఖ మంత్రిని పిలవకుండా సమీక్షించడం వారిని తెలుగుదేశం పార్టీని అగౌరపరిచినట్లు కాదా అని ప్రశ్నించారు. ప్రజల మనోభావాలను దెబ్బతీయడమే కాకుండా, జిల్లా ప్రజలు కింజరాపు కుటుంబంపై పెట్టుకున్న ఆశలను నీరుగా చేరని ఆక్షేపించారు. ఇన్నేళ్లు పాటు పదవులు కల్పించినప్పటికీ జిల్లాకు ఒక్క ప్రాజెక్టు కూడా తెచ్చుకోలేని ఘనత ఆ కుటుంబానికి దక్కుతుందని అన్నారు. ఈ సమావేశంలో ఆమదాలవలస, బూర్జ, సరుబుజ్జిలి మండల నాయకులు ఉన్నారు.

## ద్విచక్ర వాహనముతో కాలువలో పడి యువకుడు మృతి...





నరసన్నపేట డిసెంబర్ 8 మేజర్ న్యూస్: నరసన్నపేట మండలం చోడవరం గ్రామం సమీపంలోని వంశధార కాలువలో కోటబొమ్మాలి మండలం తాటిపర్తి గ్రామానికి చెందిన మండల సాయికుమార్ (20) ప్రమాదవశాత్తు తన ద్విచక్ర వాహనముతో కాలువలో పడి ఆదివారం రాత్రి మృతి చెందాడు. గొర్రెల మేకలు అమ్మకము కొనుగోలు చేయడం ఈయన ప్రధాన వృత్తి అని, వ్యాపార కార్యకలాపాల నిమిత్తము చోడవరం గ్రామానికి వచ్చినట్టు సమాచారం. నరసన్నపేట పోలీసులకు అందిన ఫిర్యాదు మేరకు నరసన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. శ్రీనివాసరావు సోమవారం ఉదయం ఆ ప్రాంతాన్ని పరిశీలించి సమాచారాన్ని సేకరించారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించి ప్రమాద కారణాలను తెలుసుకున్నారు. సీఐ ఆధ్వర్యంలో పోలాకి ఎస్సై రంజిత్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతికి గల పూర్తి కారణాలు తెలియవలసి ఉంది.

# అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ తల్లి రత్నమ్మకు సంతాపం



**మునగపాక, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ తల్లి చింతకుంట రత్నమ్మ సంతాప సభ సోమవారం మండల టిడిపి అధ్యక్షుడు పెంటకోట విజయ్ అధ్యక్షతన నిర్వహించారు, ఈ సమావేశంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, అనకాపల్లి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు పాల్గొని మాట్లాడుతూ కూటమీ ప్రభుత్వం గెలుపునకు, ఎంపీ సీఎం రమేష్ గెలుపునకు చింతకుంట రత్నమ్మ విశేష కృషి చేశారని అన్నారు, అనకాపల్లి జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మల్ల వరహా నర్సాంగరావు, గ్రామ శాఖ అధ్యక్షుడు దాడి శివ, పిఎసిఎస్ చైర్మన్ విల్లూరి నూకనరసింగరావు, సూరిశెట్టి శివాజీ, మొల్లేటి గణేష్,మొల్లేటి నారాయణరావు, పల్లె రాజు, తదితరులు పాల్గొన్నారు.

# జనసేన సూర్యచంద్ర సొంత నిధులతో 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణ



**నర్సీపట్నం, డిసెంబరు 8, మేజర్‌న్యూస్:** మాకవరపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు సోమవారం జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం జరిగింది. సందర్భంగా సూర్యచంద్ర విద్యార్థులకు విలువైన దిశానిర్దేశం చేస్తూ మాట్లాడారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో విద్య అత్యంత కీలకమని, జీవితంలో పెద్ద లక్ష్యాలు పెట్టుకుని క్రమశిక్షణతో చదువుకుంటే ఎవరైనా ఉన్నత స్థాయికి చేరొచ్చని ఆయన ప్రేరణాత్మకంగా సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థి మెరుగైన స్థాయికి ఎదగాలని జనసేన పార్టీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలిపారు. విద్యార్థులకు సరైన మార్గదర్శకత్వం, అవసరమైన పాఠ్య పుస్తకాలు, విద్యా వనరులు అందితే వారు నిస్సందేహంగా పెద్ద స్థాయిలో రాణిస్తారన్నారు. మీలో ఉన్న ప్రతిభను నమ్మాలని, ప్రతిరోజూ ఒక చిన్న లక్ష్యాన్ని చేరుకోవడమే పెద్ద విజయాలకు మార్గమని విద్యార్థులకు ఉత్సాహాన్నిచ్చారు. జనసేన చేపడుతున్న విద్యా సేవా కార్యక్రమాల భాగంగా ఈ స్టడీ మెటీరియల్ పంపిణీ నిర్వహించామని ఆయన వెల్లడించారు. అనంతరం బేస్ బాల్ లో నేషనల్ కు సెలక్ట్ అయిన విద్యార్థులు జి.రాజేష్, తులసిరాజ్, సిహెచ్.భువనేశ్వరితో పాటు జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శులు అల్లాడ సురేష్, పంచాడ హరినాథ్, మాకవరపాలెం మండల ఉపాధ్యక్షులు నమ్మి కొండలరావు, నర్సీపట్నం పార్టీ సీనియర్ నాయకులు మీసాల సత్యనారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారానికి పిజిఆర్ఎస్ లో వినతి పత్రం



**రావికమతం, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** రావికమతం గ్రామపంచాయతీ డంపింగ్ యార్డ్ స్థలం సమస్య పరిష్కరించాలని సూపర్ సర్పంచ్ మోది నాయుడు ఆధ్వర్యంలో పలువురు సోమవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు పంచాయతీకి డంపింగ్ యార్డ్ కు స్థలం లేక గడచిన ఐదు రోజులుగా పారిశుధ్య పనులు నిలిపివేశమని వినతి పత్రం లో పేర్కొన్నారు. గతంలో డంపింగ్ యార్డు కు కేటాయించిన స్థలం వివాదంలో చిక్కుకున్నందున మరొక స్థలం కేటాయించాలని కోరారు. దీనికోసం గతంలో పి కనకారావు తాసిల్దార్ గా ఉన్న సమయంలో గుడివాడ పంచాయితీకి చెందిన స్థలాన్ని కేటాయించారని దీనికికూడ అప్పట్లో అభ్యంతరాలు ఎదురు అయ్యాయన్నారు. మండల కేంద్రం అయినందున ప్రతిరోజు నాలుగు నుంచి ఐదు ట్రాక్టర్ల పొగవుతున్న చెత్త తరలించేందుకు ప్రభుత్వ స్థలం లేక పారిశుధ్య పనులు నిలిపివేయడంతో ప్రజలు పంచాయతీ పాలకవర్గంపై అగ్రహం వ్యక్తం చేస్తున్నారని వినతిపత్రంలో వివరించారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే మండల కేంద్రంలో అంటూ రాగాలు ప్రభులే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ దృష్ట్యా ఎటువంటి వివాదాలు లేని అభ్యంతరాలు లేని ప్రభుత్వ స్థలాన్ని డంపింగ్ యార్డుకు కేటాయించాలని జిల్లా కలెక్టర్డంపింగ్ యార్డుకు కేటాయించాలని జిల్లా కలెక్టర్ ను కోరారు

# సహకార సంఘం ఉద్యోగులు కు జీవో36 అమలు చేయాలి అంటూధర్నా



**వి మాడుగుల, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** జేఏసీ పిలుపు మేరకు సహకార సంఘం ఉద్యోగులు మాడుగుల బ్రాంచ్ డిసిసిబి బ్రాంచ్ వద్ద ఉద్యోగుల ధర్నా నిర్వహించారు జీవో నెంబర్ 36 వెంటనే అమలు చేయాలని ప్రొసీడింగ్ ఇచ్చి డి ఎల్ ఎస్ ఎఫ్ ఏర్పాటు తో జీతాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు ఉద్యోగులకు ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి వేతన సవరణ చేయాలని కోరారు గ్రాట్యుటీ చట్టాన్ని అమలు పరిచి చట్ట ప్రకారం చెల్లింపులు చేయాలని కోరారు అనంతరం బ్రాంచ్ మేనేజర్ కు వినతి పత్రం అంద జేశారు ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా పిఏసిఎస్ యూనియన్ అధ్యక్షులు బొడ్డేటి లక్ష్మణరావు ఈసీ మెంబర్స్ బో రా ఈశ్వరరావు ఎస్ శాంతి అప్పలరాజు ఎన్‌వి రమణ బంటు రామునాయుడు తూరుపెల్లి రామారావు కాళ్ళ ఈశ్వరరావు చిట్టి రాజు తో పాటు పిఏసిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పిఆర్టియు ఆధ్వర్యంలో జరిగిన మోడల్ టెస్ట్ పరీక్షల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం



**నర్సీపట్నం, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** పి ఆర్ టి యు ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన నవోదయ మోడల్ టెస్ట్ లో ప్రథమ ద్వితీయ ద్వితీయ స్థానాలు పొందిన విద్యార్థుకు బహుమతులు ప్రధానోత్సవం జరిగినది. ప్రథమ బహుమతి పొందిన ముగ్గురు జి హనీష్ కుమార్, సాత్విక్ శ్రీ రిషిత, మరియు ద్వితీయ బహుమతి పొందిన యాషిక మరియు తృతీయ బహుమతి పొందిన ఇద్దరికీ, శాన్వి సాత్విక అఖిల్ కుమార్ లకు ముఖ్య అధితులు మరియు కార్యక్రమం నిర్వాహకులు అయ్యిన జిల్లా అధ్యక్షులు డి గోపినాథ్ గారు మరియు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎ వరహాలనాయుడు, జి వి రమేష్‌లు, రాష్ట్ర కౌన్సిలర్ వి నూకరాజు, అసోసియేటివ్ ప్రెసిడెంట్ కెవి రమణ, జిల్లా బాధ్యులు డి అప్పలనాయుడు గార్లు చేతుల మీదుగా బహుమతి ప్రదానం స్థానికి జడ్పీహెచ్ఎస్ మెయిన్ నందు జరిగినది. ఈ సందర్భంగా గోపినాథ్ మాట్లాడుతూ ఈ వయస్సులోనే విద్యార్థులు కాంపిటీటివ్ పరీక్షలకు సిద్ధమై పోటీ పడటం చాలా ఆనందదాయకం అని బహుమతులు అందుకొన్నవారందరికీ అభినందనలు తెలియజేస్తూ మిగిలిన వారు కూడా ఇంకా బాగా కష్టపడి మంచి మార్కులు సాధించి నర్సీపట్నం ప్రాంత విద్యార్థులకు ఎక్కువమందికి నవోదయ సీట్లు రావాలని మనసారా కోరుకుంటున్నామని గోపినాథ్ తెలిపారు.

# 100 రోజుల బాల్య వివాహల నిర్మూలన కార్యక్రమాల గోడపత్రికను ఆవిష్కరించిన

## : జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్



**అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 08, మేజర్‌న్యూస్:** బాల్ వివాహ్ ముక్త భారత్" 100 రోజుల బాల్య వివాహ నిర్మూలనా కార్యక్రమం గోడ పత్రిక ను సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో "బాల్ వివాహ్ ముక్త భారత్" 100 రోజుల బాల్య వివాహ నిర్మూలనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని . దీనిలో భాగంగా ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు మొదటి విడత గాను, హిందూ, ముస్లిం, క్రిస్టియన్ మత పెద్దలకు రెండో విడతగాను, గ్రామ స్థాయిలో నాయకులు మరియు సంబంధిత శాఖ సిబ్బందితో మూడవ విడతలోను నవంబర్ 27 నుండి జనవరి 8 2026 వరకు 100 రోజులు కార్యక్రమాన్ని జిల్లా స్థాయిలో సంబంధిత శాఖల అందరి సహకారంతో బాల్య వివాహ రహిత అనకాపల్లి జిల్లా గా చేయుటకు కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని. ప్రతి పాఠశాల నందు బాల్యవివాహారహిత భారతదేశం ప్రతిజ్ఞను చేయించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డి అర్వో. వై. సత్యన్నారాయణ రావు, జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ సాధికార అధికారి ఎన్.సూర్య లక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ హైమావతి, జిల్లా బాలల సంరక్షణ అధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపమాక వెంకన్న ఆలయంలో లక్ష తులసి,కుంకుమార్చన పూజలు

**నక్కపల్లి, డిసెంబరు 8, మేజర్‌న్యూస్:** ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతముపై స్వయం వ్యక్తం గా వేంచేసి ఉన్న శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం నారద మహాముని ప్రతిష్ఠతమైన ఆలయ క్షేత్రపాలకుడు వేణుగోపాల స్వామి వారికి పంచామృత అభిషేకము లక్ష తులసి పూజ గోదాదేవి అమ్మవారికి లక్ష కుంకుమార్చన పూజలు నిర్వహించారు ఆలయ ప్రధాన అర్చకుడు గొట్టుముక్కల వరప్రసాదాచార్యులు అర్చకులు సంకర్షణపల్లి రాజగోపాల కృష్ణమాచార్యులు, పీసపాటి వేంకట శేషాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల శ్రీనివాసులు, భాగవతం గోపాలాచార్యులు ఆధ్వర్యంలో ముందుగా వేణుగోపాల స్వామివారి ఆలయంలో విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనము, పంచ కలశ ఆరాధన, స్వామివారికి పంచామృత అభిషేకము చేసారు. గ్రామానికి చెందిన రిటైర్డ్ పోస్టల్ ఉద్యోగి నండూరి వేంకట గోపాలాచార్యులు దంపతులు ఆర్థిక సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 25 మంది రుత్వికులతో స్వామి వారి పూజా కార్యక్రమాలు సుమారు మూడు వందల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



## కలెక్టర్ దృష్టికి మెట్టూరు ఇంటి స్థలాల సమస్య



కొత్తూరు డిశంబర్ 08(మేజర్ న్యూస్) పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం మెట్టూరు ఇంటి స్థలాల సమస్య సోమవారం ప్రజా పిర్యాదుల విభాగం లో టిడిపి జిల్లా కార్యదర్శి గెడ్డవలస కమలాకరరావు, జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేస్తూ వివరించారు. మెట్టూరు పంచాయతీ సంబంధించి 20 మంది నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చారని అన్నారు.అయితే ఆ స్థలాలు మెట్టూరు బిట్ 3 ఇరపాడు లో చివరిలో గల స్మశానం వద్ద పట్టాలు ఇచ్చారని, ఆ స్థలాలు దగ్గరకు వెళ్లగా మేము నిర్వాసితులుగా వచ్చాం, మాపంచాయితీ లో ఇతరులకు ఇవ్వడం జరగదని సర్పంచ్ తో సహా గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తం చేశారని కలెక్టర్ కి ఇచ్చిన పిర్యాదులో పేర్కొన్నారు. పట్టాలు పొందిన లబ్దిదారులు ఎంతమందికి విన్నవించుకొన్నా నాయకులు, అధికారులు పట్టించుకోలేదని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఇంటి స్థలాలు లేని నిరుపేదలకు ధరకాస్తులు చేసుకోవాలని ప్రభుత్వం ప్రకటించగా, ఇల్లు కోసం సచివాలయానికి వెళ్లి దరకాస్తు చేయగా,మీకు జగనన్న కాలనీ లో ఇంటి స్థలం ఉన్నట్లు అన్ లైన్లో చూపిస్తుందని,అందువల్ల తమ సమస్య తక్షణం పరిష్కరించాలని గెడ్డవలస కమలాకరరావు కలెక్టర్ ను కోరారు. దరకాస్తు పరిశీలించిన తర్వాత న్యాయం చేస్తానని కలెక్టర్ చెప్పారని కమలాకరరావు తెలియ జేశారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జరిమానా



**నరసన్నపేట, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** నరసన్నపేట ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ డ్రంక్ అండ్ డ్రైవ్, బహిరంగ మద్యపాన కేసుల్లో పలువురికి జరీ మన విధించారు. కోటబొమ్మాలికి చెందిన మురమళ్ళ చిట్టి ప్రసాద్ కు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 2500/ జరీమాన విధించారు. బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించిన పిడూరి శ్రీనివాసరావు, చీపురు ప్రతాప్, ధర్మాన సింహాచలం, కేవిటి సోమేశ్వరరావు, గురువెల్లి డిలేశ్వరరావు, మంగ కృష్ణ, దుర్వి దాసయ్య అనువారు ఒక్కొక్కరికి 600/- చొప్పున జరిమానా విధించారని నరసన్నపేట సిఐ ఎం. శ్రీనివాసరావు తెలియజేశారు. మద్యం సేవించి వాహనం నడిపే వ్యక్తులపై చర్యలు ఉంటాయని జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు

## అరకులోయ క్రీడా పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు

- మెనూ పాటించకపోవడంపై శాప్ డైరెక్టర్ ఆగ్రహం

- క్రీడా పాఠశాల ప్రిన్సిపాల్ పై చర్యలకు సిఫారసు




**అరకులోయ, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** విద్యార్థుల తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు అరకులోయ క్రీడా పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసినట్టు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ బోర్డు (శాప్)డైరెక్టర్ కె.జగదీశ్వరి తెలిపారు.స్థానిక క్రీడా పాఠశాలలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ క్రీడా పాఠశాల ప్రిన్సిపాల్ మూర్తి వ్యవహార శైలిపై,పాఠశాలలో మెనూ నిబంధనలకు విరుద్ధంగా అమలు చేస్తున్నారన్న సంఘటనలపై విద్యార్థుల తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారన్నారు.విద్యార్థుల తల్లిదండ్రుల ఫిర్యాదులను పరిగణలోకి తీసుకొని తనిఖీలు నిర్వహించినట్టు ఆమె చెప్పారు.కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 5వ తేదీ శుక్రవారం నిర్వహించిన"మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్"లో అరకులోయ స్పోర్ట్స్ స్కూల్ నిర్వహణ లోపాలపై విద్యార్థుల తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారన్నారు.విద్యార్థుల తల్లిదండ్రులు చేసిన ఫిర్యాదు పై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆకస్మిక తనిఖీలు చేపట్టి ప్రిన్సిపాల్ పనితీరు,పాఠశాల లోపాలపై నిజ నిజాలు తెలుసుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్టు ఆమె తెలిపారు.ఈ నేపథ్యంలో అరకులోయకు విచ్చేసిన తాను తెలుగుదేశం పార్టీ అరకులోయ నియోజకవర్గ ఇన్చార్జి,ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి.దొన్నుదొరతో కలిసి స్పోర్ట్స్ స్కూల్లో తనిఖీలు చేపట్టామన్నారు.ముందుగా పాఠశాలలో మెనూ ఏ విధంగా అమలవుతుందన్న విషయంపై విద్యార్థులతో ప్రత్యేకంగా కలిసి మాట్లాడమని ఆమె చెప్పారు.పాఠశాలలోని ప్రతి తరగతి గదికి వెళ్లి ఒక్కొక్క విద్యార్థి అభిప్రాయాలను క్షుణంగా తెలుసుకున్నామన్నారు. అదేవిధంగా క్రీడా ప్రాంగణంలో విద్యార్థులకు ఇస్తున్న శిక్షణ పై కూడా ఆరా తీశామని,తాము జరిపిన ఆకస్మిక తనిఖీలో విద్యార్థుల తల్లిదండ్రుల ఫిర్యాదులో వాస్తవం ఉందని గుర్తించినట్టు ఆమె తెలిపారు. మెనూ సక్రమంగా అమలు చేయడం లేదన్న విషయం విద్యార్థులే స్వయంగా చెబుతూ బాధపడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీ విద్యార్థులను క్రీడాకారులుగా తయారు చేయాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసిన క్రీడా పాఠశాల పనితీరు సంతృప్తికరంగా లేదని ఆమె చెప్పారు. ప్రపంచానికి అత్యుత్తమ ఆటగాళ్లను అందించాలనే ఆశయంతో నెలకొల్పిన పాఠశాలలో నిర్వాహకులు ప్రభుత్వ ఆశయాలను నీరుగార్చే విధంగా పనిచేస్తున్నారప్రభుత్వత్వ లక్ష్యాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్న ప్రిన్సిపాల్ మూర్తి పై చర్యలకు సిఫార్సు చేసినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ బోర్డు డైరెక్టర్ కె.జగదీశ్వరి తెలిపారు.ఈ కార్యక్రమంలో అరకులోయ మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు శెట్టి. బాబురావు, స్పోర్ట్స్ అథారిటీ బోర్డు సిబ్బంది,పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కంటి సమస్యలతో ఏ ఒక్కరు బాధపడకూడదు

- ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ బాబురావు



**పలాస, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** కంటి సమస్యలతో ఏ ఒక్కరూ బాధపడకూడదు అని ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వద్ద బాబురావు కోరారు.పలాస మండలం గరుడఖండి లో సోమవారం విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు గారు,తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ ప్రధానకార్యదర్శి పీరుకట్ల విఠల్ రావు, బీసీ సెల్ అధ్యక్షుడు యవ్వారి మోహనరావు మాస్టర్,పలాస మున్సిపాలిటీ 31 వ వార్డు ఇంచార్జి కొరికాన శంకర్ రావు,స్థానిక సర్పంచ్ తో కలిసి ప్రారంభించారు.కంటి వైద్య నిపుణులు డాక్టర్ కూన అరుణ కుమారి మాట్లాడుతూ ఇక్కడ ప్రాథమిక పరీక్షలు జరిపి అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్ చేస్తారని ఈ అవకాశాన్ని కంటి రోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గరుడఖండి మాజీ సర్పంచ్ శాసుమాన రామారావు,తెలుగుదేశం పార్టీ నాయకులు శాసుమాన చంద్రమౌళి, శాసుమన సంతోష్, నాని, ఇచ్ఛాపురం సీతారాం,శాసుమాన హేమచౌదరి, ఏదల్ల నాయకరావు, సత్యవతి, బుర్లే. కృష్ణంరాజు, పాపారావు, కూర్మారావు, సామంతు సూర్యనారాయణ, సామంతు కేశవరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## స్మశాన వాటిక సమస్యలు పరిష్కరించండి

- బిజెపి మండల అధ్యక్షులు జర్జాన రాంజీ



**టెక్కలి, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** మండలంలోని తొలుసూరుపల్లి పంచాయితీ సైనిక్ నగర్ సమీపంలో ఉన్న స్మశాన వాటిక సమస్యలు పరిష్కరించాలంటూ ఆర్డీఓ కృష్ణమూర్తి కి సోమవారం బిజెపి మండల అధ్యక్షులు మరియు కోటబొమ్మాళి మార్కెట్ డైరెక్టర్ జర్జన రాంజీ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైనిక్ నగర్ సమీపంలో ఉన్న స్మశాన వాటికలో కొన్ని సంవత్సరాలు నుండి అభివృద్ధి కాక ఉండిపోయిందని తెలిపారు. అందులో సైనిక్ నగర్, ఎన్టీఆర్ నగర్, శ్రీనివాస నగర్ కాలనీలకు సంబంధించిన మృతి చెందిన వారికి అక్కడే అంత్రక్రియలు జరుగుతాయని తెలిపారు. అయితే స్మశాన వాటికలో పూర్తిగా ముళ్లపొదలు చెత్తాచెదారంతో నిండి పెరిగిపోయిందని, రాత్రి సమయాలలో అక్కడ వెచ్చలవిడిగా మద్యపానం అసాంఘిక కార్యక్రమాలు చేపడుతున్నట్లు అన్నారు. ఈ సమస్యపై తమరు స్పందించి చెత్తాచెదారాన్ని తొలగించి ప్రహరీ రక్షణ గోడ నిర్మించాలని, ఆ స్థలంలో ఒక బోరు వేయించాలని వివరించారు.ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ శాసన పూరి శీను, ఉపాధ్యక్షులు ఆకులు ప్రకాష్, ఒడిసి బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా పంపిణీ



**రణస్థలం, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** రణస్థలం మండలం రణస్థలం పంచాయతీ బండిపాలెం గ్రామంలొ గల రైతుభరోస కేంద్రం లో అర్హులైన రైతులకు యూరియా పంపిణీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు మరియు రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజి నాయుడు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు సరి అయిన సమయం లో వారి అవసరాలకు అనుగుణంగా ఎరువులు, రైతుభరోస వంటివి అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ మురళీమోహన్, వాళ్లే రమణ , హరి, వార్డు మెంబర్లు లంక రామారావు , లంక రమణ, కరిమజ్జి రమణయ్య, మీసాల చినసత్యం, అప్పల నాయుడు, జనార్ధన, పంపురెడ్డి అప్పలనాయుడు, చంటి, అగ్రికల్చరల్ అసిస్టెంట్, సచివాలయ సిబ్బంది రైతన్నలు స్థానిక పెద్దలు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాక్ అసెంబ్లీలో పాల్గొన్న గీతికకు ప్రముఖుల ప్రశంసలు

- అసెంబ్లీలో అద్భుతంగా ప్రసంగించిన గీతిక (మైటీ)



**నర్సీపట్నం, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం ప్రాంతానికి చెందిన గీతిక మాక్ అసెంబ్లీలో పాల్గొనడంతో నర్సీపట్నం ప్రాంతం కు మంచి పేరు ప్రత్యేకతలు తీసుకొచ్చిందని ప్రముఖులు ప్రశంసించారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 26న విజయవాడలో నిర్వహించిన మాక్ అసెంబ్లీలో పాల్గొన్న గీతికాకు విద్యాశాఖ మంత్రి ప్రశంసాపత్రం, పతకం అందజేశారు. వేములపూడి మోడల్ స్కూల్ లో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థినిగీతిక మాక్ అసెంబ్లీకి ఎంపికై చక్కగా మాట్లాడినందుకు ప్రముఖులు ప్రశంసలు కురిపించారు. విద్యాశాఖ అధికారి అప్పారావు నాయుడు. ప్రిన్సిపల్ సంధ్య . పత్రికా విలేకరులు. రాజకీయ నాయకులు. పట్టణంలో ప్రముఖులు అభినందించారు. భవిష్యత్తులో మరింత ప్రతిభను కనబరిచి ఉన్నత స్థాయికి ఎదగాలని పలువురు అభినందించారు. ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి జరుగుతున్న - నష్టంపై గీతిక ప్రసంగం పలువురును ఆకట్టుకుంది. ఈ సందర్భంగా తల్లిదండ్రులు కృపా. లక్ష్మి మాట్లాడుతూ తన కుమార్తె కు చక్కని అవకాశం కల్పించిన విద్యా శాఖ మంత్రి లోకేష్ గారికి విద్యాశాఖ అధికారులకు. స్కూలు ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు.



## యుటిఎఫ్ ఎస్ఎస్సీ మోడల్ టెస్ట్ పేపర్ల ఆవిష్కరణ



**అనకాపల్లి, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** యుటిఎఫ్ రాష్ట్ర ప్రచురణల విభాగం చేత తయారు చేయబడిన పదవ తరగతి మోడల్ టెస్ట్ పేపర్లను అనకాపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొంది చినబ్బాయ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరము 10వ తరగతి పరీక్షలకు ముందు విడుదల చేయబడుతున్న యుటిఎఫ్ ఎస్ఎస్సి మోడల్ పేపర్లు విద్యార్థులకు మార్కులు సాధించడంలో ఎంతగానో ఉపయోగపడుతున్నాయని, మార్గదర్శకంగా ఉంటున్నాయని అన్నారు. ప్రతి సంవత్సరం యుటిఎఫ్ మోడల్ పేపర్లు చదివి 80 శాతం మార్కులు విద్యార్థులు సాధిస్తున్నారని, కార్పొరేట్ పాఠశాల విద్యార్థులతో పోటీపడుతున్నారని తెలియజేశారు. మోడల్ పేపర్ల విడుదల అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి అప్పారావు నాయుడు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలు, విద్యారంగ సమస్యలతో పాటు , విద్యార్థుల భవిష్యత్తు కోసం మంచి మార్కుల సాధన కోసం యుటిఎఫ్ కృషి చేయడం అభినందనీయమని, హర్షణీయమని అన్నారు. ఉపాధ్యాయ సంఘాలు బడి బాగు కోసం, ప్రభుత్వ బడి అభివృద్ధి కోసం ఇలాంటి కార్యక్రమాలు చేయడం ప్రశంసనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు రొంగలి ఆక్కునాయుడు, జిల్లా కార్యదర్శి గుత్తుల సూర్యప్రకాష్, వైరాల రమేష్ రావు, యుటిఎఫ్ సీనియర్ నాయకులు ఉప్పాడ రాము, మామిడి బాబురావు, రేయ్యి రవికుమార్, బండారు శంకర్, కొమ్మోజు సత్యవేణి, కోరాడ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## అస్మిత రగ్బీ ఖే లో ఇండియా జిల్లాస్థాయి క్రీడాకారులు ఎంపిక





**అచ్చుతాపురం, డీసంబర్ 8, మేజర్‌న్యూస్:** 10వ తేదీ (బుధవారం) అచ్యుతాపురం (భోగాపురం క్రీడమైదానం) ఉదయం 9 గంటలకు క్రీడాకారిల ఎంపిక నిర్వహిస్తున్నట్లు జిల్లా సంఘం గౌరవ అధ్యక్షులు కూంద్రపు వెంకు నాయుడు, అధ్యక్షులు డా ఎస్.ఎన్.వి జగదీష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన అండర్ 15 , అండర్ - 18, సీనియర్ మహిళల జట్లు ఈనెల 14వ తేదీన గుంటూరులో రాష్ట్రస్థాయి ఎంపిక జరుగుతుందని ఈ పోటీల్లో గెలుపొందిన వారిని 27,28 తేదీల్లో చెన్నైలోని JN స్టేడియం లో జరిగే సౌత్ జోనల్ అస్మిత లీగ్ పోటీల్లో పాల్గొంటారని ఆంధ్రప్రదేశ్ సంఘం ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు అన్నారు అండర్ - 15 బాలికలు 2010 2011 లో జన్మించి ఉండాలన్నారు. అండర్- 18 లో 2007 2008 లో జన్మించి ఉండాలన్నారు. సీనియర్ మహిళల విభాగంలో 2000, నుంచి 2007 లో మధ్యలో జన్మించి ఉండాలన్నారు. ఒక్కో క్యాటగిరి జట్టు విజేతకు లక్ష రూపాయల బహుమతి ఉంటుందని ఆయన తెలిపారు. గెలిచిన జట్టు క్రీడాకారులకు లినేరుగా చెక్కులు అందజేస్తారన్నారు. ప్లేయర్ రిజిస్ట్రేషన్ కంపల్సరి ఉండాలి. ఇందుకోసం ప్రతి క్యాటగిరి కి ముగ్గురి చొప్పున జిల్లా ప్రతిభగల క్రీడాకారులను ఎంపిక కోసం గుంటూరు తీసుకువెళ్లనున్నారు. వివరాలకు, కూంద్రపు నాగ వెంకట్రావు కోచ్ అనకాపల్లి జిల్లా రగ్బీ అసోసియేషన్.ఫోన్ 8886141984.సంప్రదించండి

# వ్యాన్ ఢీకొని వ్యక్తి మృతి



**పరవాడ, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** లంకెలపాలెం ఐఓసీఎల్ పెట్రోల్ బంక్ వద్ద సోమవారం ఉదయం అగనంపూడి వైపు వెళ్లే రోడ్డుపై దుర్ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో బీహార్ రాష్ట్రం, ముజఫ్ఫర్‌పూర్ జిల్లా, ఖరౌనా జైరామ్ గ్రామానికి చెందిన పవన్ కుమార్ 27 సైకిల్‌పై లంకెలపాలెం నుండి అగనంపూడి పరిశ్రమల ప్రాంతానికి పనికి వెళుతుండగా, ఒక మినీ వాన్ వెనుక నుంచి వేగంగా, నిర్లక్ష్యంగా వచ్చి ఢీకొట్టింది. ప్రమాదంలో అతను తలకు తీవ్ర గాయాలు పొందడంతో అక్కడికక్కడే మరణించాడు. పవన్ కుమార్‌కు భార్య రంభా కుమారి, పిల్లలు శివానీ కుమారి, దేవాంశ్ కుమార్ ఉన్నారు. కుటుంబం ప్రస్తుతం బీహార్‌లోనే నివసిస్తోంది. పనిమీద పవన్ కుమార్ గత కొన్నేళ్లుగా లంకెలపాలెం ప్రాంతంలో ఉండి అగనంపూడి ఇండస్ట్రియల్ ఏరియాలో పనిచేస్తున్నాడు. అతని తమ్ముడు సురాజ్ కుమార్ ఫిర్యాదు పై కేసు నమోదుచేసి పంచనామా చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో నూతన క్రిమినల్ చట్టాలు & డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం



**పరవాడ, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** స్థానిక గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో సోమవారం ఎస్సైభీమరాజు ఆధ్వర్యంలో నూతన క్రిమినల్ చట్టాలు, డ్రగ్స్ దుష్ప్రభావాలు మరియు వ్యసనాల నివరణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం వినోద్ బాబు, ఇన్‌చార్జి ఏ సాంబశివరావు, అలాగే 110 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఎస్సై భీమరాజు విద్యార్థులకు కొత్త క్రిమినల్ చట్టాలలో వచ్చిన ముఖ్య మార్పులు, యువత తెలుసుకోవలసిన న్యాయపరమైన అంశాలు, డ్రగ్స్ వల్ల కలిగే శారీరక-మానసిక నష్టాలు, భవిష్యత్తుపై వాటి ప్రభావం గురించి వివరించారు. ఏవైనా అనుమానాస్పద విషయాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## ఐదేళ్ల లోపు చిన్నారులకు ఆధార్ నమోదు ప్రక్రియ వేగవంతం చెయ్యాలి

: జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్




**అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 08, మేజర్‌న్యూస్:** ఐదేళ్ల లోపు చిన్నారులకు ఆధార్ నమోదు ప్రక్రియ ను వేగవంతం చెయ్యాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆధార్ కార్డుల నమోదు, నవీకరణ ప్రక్రియపై జిల్లా స్థాయి ఆధార్ కమిటీ సమన్వయ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, అంగన్వాడి కేంద్రాలలో ఐదేళ్ల లోపు చిన్నారులకు ఆధార్ కార్డు నమోదు తక్షణమే చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి, జిల్లా సమగ్ర శిశు అభివృద్ధి పథక సంచాలకులకు సూచించారు. తల్లి బిడ్డకు జన్మనివ్వగానే వైద్యశాలలోనే ఆధార్ నమోదు చేయాలన్నారు. ఏదైనా కారణం చేత నమోదు కాలేకపోతే అంగన్వాడి కేంద్రం పరిధిలోనే ఆధార్ నమోదు తప్పనిసరిగా జరగాలన్నారు. ఐదు నుంచి ఏడు సంవత్సరాల లోపు బాలలకు బయోమెట్రిక్ నవీకరణ విధిగా నిర్వహించాలన్నారు. లేకుంటే ఆధార్ కార్డులు రద్దయే అవకాశం ఉందన్నారు. ఈ విషయంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే 15 నుంచి 17 సంవత్సరాల లోపు యువతి యువకుల ఆధార్ కార్డులలో బయోమెట్రిక్ నవీకరణ తప్పనిసరిగా చేపించాలన్నారు. లేకుంటే వారికి ఆధార్ కార్డులు రద్దు కానున్నాయన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 23,891 ఐదు నుంచి ఏడేళ్లలోపు బాలలు ఆధార్ కార్డులు నవీకరణ పెండింగ్ లో ఉందన్నారు. అలాగే 19,689 మంది 15 నుంచి 17 సంవత్సరాల లోపు యువతీ యువకుల ఆధార్ నవీకరణ పెండింగ్ లో ఉండడంపై ఆరా తీశారు. చిన్నారుల వయస్సు ఎదిగే కొద్దీ చేతి వేలిముద్రలు మారుతున్న నేపథ్యంలో ఆధార్ కార్డుల నవీకరణ ప్రక్రియను తప్పనిసరిగా చేసిందన్నారు. ప్రజలకు అవగాహన కల్పించి తక్షణమే ఈ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. విద్యార్థుల ఆధార్ నవీకరణ కొరకు జిల్లాలో అన్ని పాఠశాలలు, కళాశాలలో ఆధార్ నవీకరణ ప్రక్రియ వేగవంతం చెయ్యాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి సమస్య రాకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలో 124 ఆధార్ నమోదు కేంద్రాలు ఉండగా, ప్రస్తుతం 63 కేంద్రాలు పని చేయడంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సచివాలయాలలో బదిలీల ప్రక్రియ నేపథ్యంలో ఏర్పడిన సాంకేతిక సమస్యల ద్వారా 29 కేంద్రాలు పనిచేయడం లేదని ఆధార్ కార్డుల రీజినల్ మేనేజర్ వరప్రసాద్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ప్రతి మండలంలో ఆధార్ కార్డుల నమోదు కేంద్రం తప్పనిసరిగా ఉండాలన్నారు. త్వరలోనే మిగిలిన కేంద్రాలు ప్రారంభించాలని కలెక్టర్ చెప్పారు. లిలిఐదు నుంచి ఏడు సంవత్సరాలలోపు బాలల బయోమెట్రిక్ నవీకరణ, 15 నుంచి 17 సంవత్సరాల లోపు యువతీ యువకుల ఆధార్ నవీకరణ ప్రక్రియకు ఎలాంటి రుసుము లేదన్నారు ఆ రెండు వయస్సుల వారి నవీకరణ ప్రక్రియకు ఉచిత సేవలు అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ వై. సత్యన్నారాయణ రావు, జిల్లా గ్రామ వార్డు సచివాలయల సమన్వయ అధికారి మంజులవాణి, జిల్లా విద్యాశాఖ అధికారి జి అప్పారావు నాయుడు, జిల్లా సమగ్ర శిశు అభివృద్ధి పథక సంచాలకులు, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హైమావతి, సంక్షేమ శాఖ పిడి జిల్లా ఆధార్ కోఆర్డినేటర్ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# నిర్వాసితులు ఇల్లులకు మరింత సమయం కావాలి

**నక్కపల్లి, డీసంబర్ 8, మేజర్‌న్యూస్:** నిర్వాసితులు ఇల్లు ఖాళీ చేసి వెళ్లేందుకు మరికొంత గడువు ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త కొప్పిశెట్టి వెంకటేష్ అన్నార. నిర్వాసితుల కు పెద్ద బోదు గళ్ళంలో లే అవుట్ లో ఇళ్ల నిర్మాణానికి అమలాపురం, వేంపాడు, డీల్ పురం, చందనాడ, బుచ్చిరాజుపేట పంచాయతీ ల పరిధిలో ఉన్న నిర్వాసితులకు ఇల్లు ఖాళీ చేసి వెళ్లేందుకు మరికొంత గడువు ఇవ్వాలని స్థానిక తహశీల్దార్ నరసిం హమూర్తి కు తెలి పారు. ప్రస్తుతం మంచి రోజులు లేకపోవడంతో లబ్ధిదారుల కోరిక మేరకు గడువు ఇవ్వాలని,గడువు విషయమై మంత్రి అనితమ్మ తో మాట్లాడామని ఆమె కలెక్టర్కు మాట్లాడతారని వెల్లడించారు. ఈ కార్యక్రమమ్ లో మండల అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, తెలుగు యువత అధ్యక్షులు కమ్మెల శివరామకృష్ణంరాజు,గ్రామ నాయకులు ఎరిపల్లి అప్పలరాజు, కుర్ర బాబ్జి, హరికృష్ణ పాల్గొన్నారు.



# సమస్యలతో వచ్చిన బాధితులకు తక్షణమే పరిష్కరించండి

- సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 115 ఫిర్యాదులు
- సమస్యలను స్వయంగా విన్న సీపీ శంఖబత్రబాగ్చి
- స్టేషన్ అధికారుల కు సీపీ స్పష్టమైన ఆదేశాలు
- పిజిఆర్ఎస్ లో వచ్చిన ఫిర్యాదుల పై నిర్లక్ష్యం వద్దు
- ఫ్రెండ్లి పోలీసింగ్ ఉండాలి

**సీపీ డాక్టర్ శంఖభ్రత బాగ్చీ**






(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)

సమస్యల తో వచ్చిన ఫిర్యాదుదారుల ఫిర్యాదు తక్షణమే పరిష్కరించాలనిఅడిషనల్ డి.జి.పి, కమీషనర్ ఆఫ్ పోలీస్ అండ్ అడిషనల్ జిల్లా మేజిస్ట్రేట్ డాక్టర్.శంఖబ్రత భాగ్చి పోలీసు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు.సిపి డాక్టర్.శంఖబ్రత భాగ్చి ఆధ్వర్యంలో ప్రతీ సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నగర పోలీస్ కాన్ఫరెన్స్ ఈ సోమవారంహాల్లో నిర్వహించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 115 ఫిర్యాదులు రావడం జరిగింది.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వద్దని అధికారులకు స్పష్టమైన ఆదేశాలను జారీ చేశారు.సంబంధిత పోలీసు అధికారులు ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు.

### బాధితుల కు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి

ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర పోలీసు కమిషనర్ సమక్షంలో నగర సబ్-డివిజన్ ఏ.సి.పి లు, పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొని, ఫిర్యాదులు స్వీకరించారు.ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 115 మంది ఫిర్యాదుదారులు వచ్చి తమ తమ సమస్యలను రిపోర్టులు ద్వారా పోలీసు ఉన్నతాధికారులకు అందజేసారు. పోలీసు ఉన్నతాధికారులు ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాదిదారులతో స్వయముగా మాట్లాడి, వారి వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్యకు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదిదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించవలసినదిగా ఆదేశాలు ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి అలాగే సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

# హార్బర్ పోలీసులకు సెల్యూట్..

- గంటల వ్యవధిలో తప్పిపోయిన ఇద్దరు పిల్లలను ఛేదించిన పోలీసులు
- హార్బర్ సీఐ,కామెండ్ కంట్రోల్ సిబ్బంది కి చిన్నారుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు





(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)

విశాఖ పాతపట్నం మేరీ మాత ఉత్సవాలల్లో పోలీసులు క్షుణ్ణంగా బందోబస్తు నిర్వహించారు.అనుఅణువు నిఘా డేగ తో అన్వేషించారు.గుర్తి తెలియని ఇద్దరు చిన్న పిల్లలు అదృశ్యమైనట్లు బందోబస్తు విధులు నిర్వహిస్తున్న హార్బర్ పోలీసులు గుర్తించారు..ఈ విషయాన్ని హార్బర్ సీఐ సింహాద్రి నాయుడు కు సిబ్బంది తెలియజేయడం తో ఆ చిన్నారులతో సీఐ మాట్లాడి వారి పేరు తల్లిదండ్రుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడ నుండి కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి పబ్లిక్ అడ్రెస్సింగ్ సిస్టమ్ ద్వారా ఆ పిల్లలు చెప్పిన వివరాలు ఆధారంగా,వాళ్ళ తల్లితండ్రులను కనుగున్నారు.జాగ్రత్తగా వారు తల్లిదండ్రులు కు హార్బర్ సీఐ సమక్షంలో ఆ పిల్లలను అప్పగించారు.తమ పిల్లలను తప్పిపోయిరని అనుకుని కుంగిపోతున్న సమయంలో పోలీసులు మమ్మల్ని గుర్తించి,మా పిల్లలు అప్పజెప్పడం వారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేతమంటూ చిన్నారుల తల్లిదండ్రులు చెప్పుకుంటూ బాగ్వేదం కు గురైరు.హార్బర్ పోలీసుల పనితీరు పై సీపీ డా.శంఖబ్రత బాగ్చి, హార్బర్ సీఐ,కమాండ్ కంట్రోల్ రూమ్ సిబ్బందిని అభినందించారు.

# గీతం వేదికగా 9 నుంచి సౌత్ జోన్ టి.టి పోటీలు




**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ (ఎఐయు) ఆధ్వర్యంలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేధికగా డిసెంబర్ 9 నుంచి 11వ తేదీ వరకు దక్షిణ మండల (సౌత్ జోన్) అంతర్ విశ్వవిద్యాలయాల మహిళల టేబుల్‌టెన్నిస్(టి.టి) పోటీలను నిర్వహిస్తున్నట్లు గీతం కేంపస్ ల్కెఫ్ అసోసియేట్ డీన్ అరుణ్‌కార్తీక్ తెలియజేశారు. గీతం విశ్వవిద్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పోటీలకు సంబంధించిన వివరాలను వెల్లడెంచారు. గీతంలో జరిగే సౌత్ జోన్ టిటి పోటీలకు దక్షిణ భారత దేశంలోని 84 విశ్వవిద్యాలయాల నుంచి 400 మంది టిటి క్రీడాకారిణులు పోటీలలో పాల్గొంటారని వీరిలో 50 మంది జాతీయ స్థాయి క్రీడాకారులు ఉన్నారని తెలిపారు. పోటీలకు అత్యధికంగా కర్ణాటక నుంచి 28 జట్లు, తమిళనాడు నుంచి 22 జట్లు, ఆంధ్రప్రదేశ్ నుంచి 18 జట్లు, తెలంగాణా మరియు కేరళ నుంచి 7 జట్లు చొప్పున, పాండిచ్చేరి నుంచి 2 జట్లు పాల్గొంటున్నాయని తెలిపారు. సౌత్ జోన్ పోటీలలో విజేతలు త్వరలో తెలంగాణా లోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరిగే ఫైనల్ పోటీలలో ట్కెటిల్ కోసం తలపడతాయని పేర్కొన్నారు. గత ఏడాది విజేతలుగా నిలిచిన 4 జట్లును క్వార్టర్ ఫైనల్స్‌లో నేరుగా పాల్గొనే అవకాశం కల్పిస్తున్నామన్నారు. టేబుల్ టెన్నిస్ వరల్డ్ ర్యాంకింగ్ 84వ స్థానం క్రీడాకారిని యశశ్విని గోర్పాడే ఈ పోటీలలో ప్రధాన ఆకర్షణగా నిలవనున్నారని తెలిపారు. విశాఖ పట్నం టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ సాంకేతిక సహకారంతో ఎఐయు నిబంధనలకు అనుగుణంగా పోటీలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ప్రతిస్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ పోటీలకు సంబంధించి విస్తృత ఏర్పాట్లు చేశామన్నారు. విలేకరుల సమావేశంలో గీతం క్రీడా విభాగం డిప్యూటీ డ్కెరక్టర్ ఎన్. శ్రీనివాస్, గీతం క్రీడా విభాగం సీనియర్ మేనేజర్ కె.తపశ్వి, ఎస్.రితేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా శ్రేయస్సే మా రాజకీయ పయనం

## కోటి సంతకాల సేకరణ కార్యక్రమం లో అలుపెరగని బాటసారి సిరి సహస్ర



**పద్మనాభం, డిసెంబర్ 08, మేజర్‌న్యూస్:** నాన్న ఆశీర్వాదాలు ఉన్నంత కాలం ఆయన వేసిన రాజకీయ సేవా బాటలో నడిచి ఆయన ఆశయాలు కనుగుణంగా నడుచుకుంటానని సిరి సహస్ర తెలిపారు.ఏ కార్యక్రమం తలపెట్టినా నన్ను ప్రత్యేకంగా పిలిచి సోదరి లా నాకంటూ ఒక ప్రత్యేక స్థానం ఇచ్చిన 1వ వార్డు అద్యుక్షులు కి సిరి సహస్ర ధన్యవాదాలు తెలిపారు. 1వ వార్డు బాలాజీ నగర్ ఓ ప్రైవేట్ కళాశాల ప్రాంగణంలో ఈరోజు 1వ వార్డు అద్యుక్షులు జగ్గుపల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన "కోటి సంతకాల సేకరణ కార్యక్రమం" కి ముఖ్య అతిథిగా చిన్న శ్రీను సోల్జర్స్ అద్యుక్షురాలు మజ్జి సిరి సహస్ర హాజరయ్యారు.కార్యక్రమం కి విచ్చేసిన ఆమె ను జగ్గుపల్లి ప్రసాద్ తో పాటు ఆయన అనుచరులు ఘనంగా సన్మానిం చారు.అనంతరం సిరి సహస్ర విద్యార్థులు వద్ద కు వెళ్ళి "ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రైవేటు కరణ చేస్తే ముఖ్యంగా పేద మధ్యతరగతి విద్యార్థులు అయిన మీకే నష్టం వాటిల్లుతుందని,రాబోయే రోజుల్లో ఉన్నత స్థాయి విద్య అనేది గాలిలో పెట్టిన దీపం లా అయి మీ భవిష్యత్తు అంధకారం అవుతుంది అని విద్యార్థులు కు వివరించారు. ఈ కార్యక్రమం లో చిన్న శ్రీను సోల్జర్స్ అద్యుక్షురాలు సిరి సహస్ర తో పాటు 1వ వార్డు అద్యుక్షులు జగ్గుపల్లి ప్రసాద్, విశాఖ జిల్లా యస్సి సెల్ ప్రధాన కార్యదర్శి భాగం స్వాతి సుధాకర్, సతీష్,రామిరెడ్డి (టాగూర్), త్రినాథ్,లంక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం ను ప్రారంభం చేసిన వీసీ రాజశేఖర్




**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** దాడి వీరునాయుడు డిగ్రీ కాలేజ్ లో ఆంధ్రా యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలు సోమవారం ఉదయం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలను ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ జీపీ రాజశేఖర్ జ్యోతిప్రజ్వళన చేసి ప్రారంభించారు. దీనిలో భాగంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం సౌజన్యంతో అనకాపల్లి దాడి వీరునాయుడు కళాశాలలో డిసెంబర్ 8వ తేదీ నుండి 10వ తేదీ వరకు మూడు రోజులపాటు నిర్వహించే ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం ను వీసీ రాజశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వీసీ రాజశేఖర్ మాట్లాడుతూ ఏయూ శతాబ్ది ఉత్సవాలు ముందుగా ఎక్కడ ప్రారంభించాలనే ఆలోచన వచ్చినప్పుడు అనకాపల్లి డీవీఎన్ కళాశాలలో ప్రారంభించాలని అనుకున్నామని అయితే ఇప్పుడు ఈ కళాశాలలోనే ఈ ఉత్సవాలు ప్రారంభించడం సరైన నిర్ణయంగా అనిపిస్తుందన్నారు. అలాగే ఈ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా అనేక కార్యక్రమాలు రూపొందేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని, ఈ ఉత్సవాలు ఏడాదిపాటు నిర్వహించతలపెట్టినట్లు పేర్కొన్నారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో 8, 9, 10 తరగతులు విద్యార్థులకు ఉన్నత విద్యాభ్యనంపై అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇంకా విద్యార్థులకు అవసరమయ్యే అనేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే ఈ ఉత్సవాల్లో భాగంగా డీవీఎన్ కళాశాలలో, మూడురోజులపాటు నిర్వహించే ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాంను కళాశాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే ప్రతీ విద్యార్థి మనం ఏమీ సాధించలేమనిమూడురోజులపాటు జులపాటు నిర్వహించే ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాంను కళాశాల విందు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే ప్రతీ విద్యార్థి మనం ఏమీ సాధించలేమని నిరాశతో ఉండకుండా ఆత్మ విశ్వాసంతో మనం ఏదైన సాధించగలమనే గట్టి నమ్మకంతో ఉంటే మంచి ఫలితాలు సాధించవచ్చని, ముందుగా ఒక లక్ష్యంను నిర్ణయించుకొని దానికి తగ్గట్టుగా మంచి ప్రణాళికలు రూపొందించుకొని ముందుకు వెళితే మీరు అనుకున్నది తప్పనిసరిగా సాధించవచ్చన్నారు. మీ తల్లిదండ్రులు, బంధువులు చెప్పేవి కాకుండా మీ సొంత ఆలోచనలతో మీరు చదివిన దానికి సరిపోయే విధంగా అవకాశాలను మీరే వెతుక్కోవాలని వీసీ రాజశేఖర్ సూచించారు. డీవీఎన్ కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ ఆంధ్ర విశ్వవిద్యాలయం వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాంకు అనకాపల్లి జిల్లాలో గల యూనివర్సిటీ అనుబంధ కళాశాలలోని అనకాపల్లి దాడి వీరునాయుడు కళాశాలను ఎంపిక చేసినందుకు యూనివర్సిటీ యాజమాన్యం కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం మూడు రోజులపాటు అనకాపల్లి జిల్లా పరిధిలోని అనకాపల్లి, నర్సీపట్నం, ఎలమంచిలి. అచ్యుతాపురం మొదలగు యూనివర్సిటీ అనుబంధ రూరల్ కళాశాలల అధ్యాపకులకు ఆధునిక సాంకేతికతను అందిచే ఉద్దేశ్యంతో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు మిషన్ లెర్నింగ్ కోర్సులలో శిక్షణా కార్యక్రమాన్ని యూనివర్సిటీ మరియు ప్రముఖ ఐ.ఐ.టి ప్రొఫెసర్లచే నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇక్కడ శిక్షణ పొందిన అధ్యాపకులు వారి వారి కళాశాలలో విద్యార్థులకు మరింత మెరుగైన విద్యను అందించగలుగుతారన్నారు. అలాగే ప్రతిభాశాలి అయిన రాజశేఖర్ ను ఏయూ వీసీ గా సీఎం చంద్రబాబునాయుడు,ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం మూడు రోజులపాటు అనకాపల్లి జిల్లా పరిధిలోని అనకాపల్లి, నర్సీపట్నం, ఎలమంచిలి, అచ్యుతాపురం మొదలగు యూనివర్సిటీ అనుబంధ రూరల్ కళాశాలల అధ్యాపకులకు ఆధునిక సాంకేతికతను అందిచే ఉద్దేశ్యంతో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు మిషన్ లెర్నింగ్ కోర్సులలో శిక్షణా కార్యక్రమాన్ని యూనివర్సిటీ మరియు ప్రముఖ ఐ.ఐ.టి ప్రొఫెసర్లచే నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇక్కడ శిక్షణ పొందిన అధ్యాపకులు వారి వారి కళాశాలలో విద్యార్థులకు మరింత మెరుగైన విద్యను అందించగలుగుతారన్నారు. అలాగే ప్రతిభాశాలి అయిన రాజశేఖర్ ను ఏయూ వీసీ గా సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్కళ్యాణ్, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నియమించడంతో ఏయు అన్నివిధాలా మరింత ఖ్యాతి సంపాదిస్తుందన్నారు. ఏయూ శతాబ్ది ఉత్సవాలకు తమ విద్యా సంస్థల తరపున అన్నివిధాల సహాయ సహకారాలు అందిస్తామని రత్నాకర్ అన్నారు. అనంతరం వీసీ రాజశేఖర్, ఏయూ డీన్ అవుట్ రీచ్ డి. లలితా భాస్కరి లను రత్నాకర్ శాలువాలతో సత్కరించి మెమోంటోలు అందజేశారు. అనంతరం వీసీ రాజశేఖర్ చేతులమీదుగా డీవీఎన్ కళాశాల బ్రోచర్ను ఆవిష్కంచారు. ఈ కార్యక్రమంలో డీవీఎన్ కళాశాల ప్రిన్సిపల్ కోరిబిల్లి రమేష్, వైస్ ప్రిన్సిపల్ ఎస్.దయామాధురి, ఫ్యాకల్టీలు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# 100 హెక్టార్ లలో ఆయిల్ పామ్ సాగు

- 100 శాతం రాయితీతో రైతులకు మొక్కలు
- బిందు సేద్యం,డ్రిప్ ఇరిగేషన్ లకు రాయితీ
- ఆసక్తి కలిగిన రైతులు దరఖాస్తుకు అవకాశం



**విశాఖ సిటీ, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం జిల్లా పరిధిలో 3 మండలాల్లో 100 హెక్టార్ లలో ఆయిల్ ఫామ్ సాగు నిర్దేశించినట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేందిర ప్రసాద్ తెలిపారు. ఆయిల్ పామ్ మొక్కలను 100% రాయితీతో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్నట్లు తెలిపారు. ఆయిల్ పామ్ తోటలలో అంతర పంటల నిర్వహణకు సంవత్సరానికి రూ.5250 చొప్పున నాలుగు సంవత్సరాల పాటు హెక్టార్కు రూ.21,000 రాయితీ అందిస్తుందన్నారు. బిందు సేద్యం నీటి వసతి పరికరాలపై కూడా ప్రభుత్వం రాయితీ అందిస్తుందని తెలిపారు. నీటి వసతి కలిగి ఆసక్తి కలిగిన రైతులు దరఖాస్తులను తమ గ్రామాలలోని రైతు సేవ కేంద్రాల్లో అందజేయాలని కలెక్టర్ కోరారు.

## 25- 30 సంవత్సరాలపాటు నిరంతర ఆదాయం ఇచ్చే ఆయిల్ పామ్ - జిల్లా ఉద్యాన అధికారి శ్యామల

ఆయిల్ పామ్ స్థిరమైన ఆదాయం ఇచ్చే పంటని ఒకసారి నాటితే 25 - 30 సంవత్సరాలు వరుసగా ఉత్పత్తిని ఇస్తూ రైతుకు నిరంతర ఆదాయం సమకూరుస్తుందని జిల్లా ఉద్యాన అధికారి శ్యామల తెలిపారు. మొదటి కాపు 3 నుండి 4 టన్నులు వస్తుందని ఎనిమిదేళ్ల వయసు ఉన్న తోటల్లో 8- 10 టన్నుల దిగుబడి వస్తుందని, ప్రస్తుతం టన్ను ధర రూ.19,600 వరకు ఉందన్నారు.తోట వేసిన 3 నుండి 5 సంవత్సరాలు కాలంలో అంతర పంటలుగా కూరగాయలు, అరటి, పూల మొక్కలు వేసి ఆదాయం పొందవచ్చు అన్నారు. 6- 7 సంవత్సరాలు నిండిన తర్వాత కోకో లాంటి పంటలు వేసుకోవచ్చు అన్నారు తద్వార అదనపు ఆదాయం పొందవచ్చు అన్నారు. దళారుల ప్రమేయం లేకుండా శాంతి ఆయిల్ పామ్ ప్రైవేట్ లిమిటెడ్ వారు ప్రభుత్వం నిర్ణయించిన ధరకు మన జిల్లాలో కొనుగోలు చేస్తారని చెప్పారు. పామ్ ఆయిల్ ధర నిర్ణయించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ ధర నిర్ణయక కమిటీని ఏర్పాటు చేసిందని ఈ కమిటీలు ఆయిల్ ఫామ్ రైతులు, ప్రొఫెసర్లు, అధికారులు ఉంటారని తెలిపారు. ఈ కమిటీ 3 నెలలకు ఒక్కసారి ధర నిర్ణయిస్తుందని, దీనికి రైతులు మిల్లుల యాజమాన్యాలు కట్టుబడి ఉంటాయని తెలిపారు.ఆయిల్ పామ్ ప్రాముఖ్యత దృష్ట్యా ఉద్యాన శాఖ గ్రామాలలో అవగాహన సదస్సులు పెట్టి రైతులు ఆయిల్ ఫామ్ వేసుకునే విధంగా ప్రోత్సహిస్తుందన్నారు. జిల్లాలో భీమిలి, పద్మనాభం, ఆనందపురం మండలాలలో అమలు చేస్తున్నామని,ఇప్పటికే 15 హెక్టార్లలో మొక్కలు వేయడం జరిగిందన్నారు. ఏపీ ఆయిల్ ఫామ్ చట్టం 1933 ప్రకారం రైతుల ప్రయోజనాల పరిరక్షణ కోసం ఫ్యాక్టరీలకు జోన్ పరిధి నిర్దేశించిందని అన్నారు. వారు రైతులకు మొక్కలు సరఫరా చేయటం, సాంకేతిక సలహాలు అందించటం పంటను కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించి తూకంకు తగ్గట్టు నగదు రైతు ఖాతాలో జమ చేస్తారన్నారు. వ్యవసాయ రంగంలో స్థిరమైన ఆదాయం ఇచ్చే పంటలలో పామ్ ఆయిల్ ఒకటని, వాతావరణం, నేలలు నీటి వనరులు ఆయిల్ పెరుగుదలకు అనుకూలంగా ఉంటాయని, ఆయిల్ ఫామ్ కు ఉజ్వల భవిష్యత్తు ఉందని ఆసక్తిగల రైతులు ముందుకు రావాలని హార్టికల్చర్ అధికారి శ్యామల కోరారు.

# 'కౌశల్' సైన్స్ ప్రతిభాన్వేషణలో విద్యార్థి ప్రతిభ



**విశాఖపట్నం, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** 'కౌశల్' రాష్ట్ర స్థాయి ప్రతిభాన్వేషణ పోటీలకు బక్కన్నపాలెం జెడ్పీ హైస్కూల్ విద్యార్థి ఎంపికయ్యాడు. ఈ మేరకు పాఠశాల హెచ్ఎం జి.నాగు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయి పోస్టర్ విభాగంలో ఇక్కడ 9వ తరగతి చదువుతున్న ఎస్.సాయి శ్రీనివాస్ ఎంపికయ్యాడన్నారు. ఈ నెల 27న తిరుపతిలో జరగనున్న పోటీలకు ఆయన అర్హత సాధించాడన్నారు. ఏపీ సైన్స్ సిటీ, ఏపీ సీఎవోఎస్టీ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థుల్లో సైన్స్ ప్రతిభను వెలికి తీసే లక్ష్యంతో రాష్ట్ర స్థాయిలో ఆన్లైన్ పరీక్ష నిర్వహించనున్నట్టు పాఠశాల నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పోటీలకు అర్హత సాధించిన విద్యార్థి శ్రీనివాస్‌ను ఉపాధ్యాయ బృందంతో పాటు తెలుగు యువత నాయకులు పోతిన రఘు తదితరులు అభినందించారు.

# గీతంలో "స్మార్ట్ ఇండియా హ్యకథాన్"ప్రారంభం




**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** దేశంలోని యువతలో వినూత్న ఆలోచనలను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ఇన్నోవేషన్ సెల్ మరియు అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఎఐసిటిఇ) జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న "స్మార్ట్ ఇండియా హ్యాకథాన్" ఫైనల్ పోటీలు సోమవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ప్రారంభమయ్యాయి. ఐదు రోజుల పాటు గీతంలో జరిగే స్మార్ట్ఇండియా హ్యాకథాన్ పోటీలకు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి 25 విద్యార్థి బృందాలు, 171 యువతీ యువకులు హజరయ్యారు. పోటీలను గీతం ప్రో%-%వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు ప్రారంభిస్తూ యువతలో నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి ఎఐసిటిఇ గత ఏడు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న స్మార్ట్ఇండియా హ్యాకథాన్ దేశంలో పలు స్టార్టప్‌లకు ఊపిరి పోసిందన్నారు. ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహన్ని యువతరం సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్, విశాఖ నోడల్ సెంటర్ కన్వీనర్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న ఈ పోటీలలో పాల్గొనే విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వ మరియు ఇతర శాఖలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారం కనుగొనాల్సిందిగా సూచించడం వినూత్న ప్రయత్నం అన్నారు. విశాఖ పర్యవేక్షకుడిగా వ్యవహరిస్తున్న గీతం విడిసి కోచ్ బి.రాజ్‌కుమార్ మాట్లాడుతూ గీతం పోటీలలో పాల్గొనే జట్లు నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్‌డిఆర్ఎఫ్) మరియు ఇండోటిబెటన్ బోర్డర్ పోలీస్ (ఐటిబిపి) కి సంబంధించిన 5 అంశాలపై పరిష్కార మార్గాలు సూచించవలసి ఉంటుందన్నారు. న్యాయ నిర్ణేతల సమక్షంలో స్మార్ట్ఇండియా హ్యాకథాన్ జట్ల ఆలోచనలను పరిశీలించి ఈ నెల 12వ తేదీన విజేతలను ప్రకటిస్తామన్నారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్లు వివేక్, అభితేజ్ తదితరులు పాల్గొన్నారు.

**ఎఐసిటిఇ ఛైర్మన్ ప్రసంగం :** దేశ వ్యాప్తంగా 60 విద్యాలయాలలో జరుగుతున్న స్మార్ట్ఇండియా హ్యాకథాన్ పోటీలలో పాల్గొంటున్న యవతను ఉద్దేశించి ఎఐసిటిఇ ఛైర్మన్ టి.జి.సీతారామ్ వర్చ్యువల్‌గా ప్రసంగించారు. విద్యార్థులలో నైపుణ్యాలను పెంచడానికి ఎఐసిటిఇ క్వాంటమ్ టెక్నాలజి, సెమీకండక్టర్ టెక్నాలజి, అటామిక్ ఎనర్జి వంటి అంశాలపై మైనర్ కోర్సులను రూపొందించి అందుబాటులో ఉంచిందని వాటిని ఆన్‌లైన్‌లో అభ్యసించి భవిష్యత్తును మలచుకోవాలని సూచించారు. కేంద్రప్రభుత్వం అంతరిక్ష రంగంతో పాటు అణుఇందన ఉత్పాదక రంగం, రక్షణ రంగాలలో ప్రైవేటు భాగస్వామ్యాన్ని పెంచుతోందని తద్వారా స్టార్టప్‌లను ప్రోత్సహిచనున్నారని తెలిపారు. యువతరం స్థానికి పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలకు స్వదేశీ పరిజ్ఞానంతో పరిష్కారం చూపాలని తద్వారా దేశ ఆర్థిక పరిస్థితికి, వికసిత భారత్ లక్ష్యాల సాధనకు సహకరించాలన్నారు. స్మార్ట్ఇండియా హ్యాకథాన్ ద్వారా దేశ యువత పై నమ్మకంతో 80 ప్రభుత్వ విభాగాలు 271 సమస్యలపై పరిష్కారాలను కోరాయని ఆయన వెల్లడిరచారు. యువత హ్యాకథాన్ ద్వారా చూపే పరిష్కారాలను అమలు చేయడానికి ఆయా ప్రభుత్వ శాఖలు సిద్దంగా ఉన్నాయన్నారు. పోటీలలో పాల్గొన్న యువతీ యువకలను అభినందించారు.

# మట్టిని ప్రైవేట్ వ్యక్తులతో కాంట్రాక్టర్లు లక్షల్లో అమ్మకం



**అచ్చుతాపురం, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టంగా తీసుకుని రోడ్డు నిర్మాణ పనులు కాంట్రాక్టర్లు ఇస్తే వారు చేసే పని తక్కువ రోడ్డు పక్కన తీస్తున్న మట్టిని మాత్రం కాంట్రాక్టర్లు లక్షల్లో ప్రైవేట్ లే ఓట్లకు మట్టి తరలించి కాజేస్తున్నారని పలువురు మాట్లాడుతున్నారు ఇది ఎంతవరకు నిజమానే వెళ్లి చూడగా సోమవారం ఉదయం నుండి కొండకర్ల అవవద్దకు మరియు నూతనంగా నిర్మిస్తున్న నారాయణ స్కూలు చుట్టూ కప్పడానికి తరలిస్తున్నారు ఎంత బరితెగించి కాంట్రాక్టర్లు ప్రభుత్వ సొమ్మును దర్జాగా అమ్ముకుంటున్న సంబంధించిన అధికారులు మాత్రం చూసి చూడనట్లుగా వదిలేయడం విడ్డూరం ఇకనైనా సంబంధించిన అధికారులు కళ్ళు తెరిచి రోడ్లపై తవ్వుతున్న మట్టిని బయటకు తరలిపోకుండా చర్యలు తీసుకుంటారని ప్రజలు కోరుకుంటున్నారు కాంట్రాక్టర్లు మట్టి అమ్మకంపై ఉన్న శ్రద్ధను రోడ్డు విస్తరణ పనులు పై చూపిస్తే ఈ సరికి రోడ్డు నిర్మాణ పనులు చకచగా సాగే పని వాహన చోదకులు అంటున్నారు.